UNIVERSAL
LIBRARY

OU_204510

UNIVERSAL
LIBRARY

Osmania University Library

Call No. T81·6 Accession No. T3171

T46S

Author వీరేశలింగం పంతులు.

Title [illegible] 1941

This book should be returned on or before the date last marked below

శ్రీమత్పరదేవతాయైనమః

శ్రీ

సౌభాగ్య కామేశ్వరీస్తవము,

(తిరుపతి వేంకటీయము)

కాపీరైటు] [వెల రు 0—10—0 లు

ప్రథమముద్రణము 1000 కాపీలు

శ్రీనివాసప్రెస్,

శ్రీ శతావధాని చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి.

శ్రీమత్పరదేవతాయైనమః-

పీ ఠి క

నే నెప్పుడైననేమి కామేశ్వరీ, అనెడిమకుటముతో నిప్పటికి సుమారు 15 వందలపద్యాలవఱకు వ్రాసి యున్నాఁడను. అందు మొట్టమొదటిది కామేశ్వరీశతకము. ఇది ముప్పదివత్సరముల ప్రాయములో రచించితిని. ఈయంశ మాశతకమునందలి—

మ॥ మన మీపాటికి శాంతమున్ సలుపు మంబా? సర్వభోగమ్ములు
  గ్గనినాఁడన్ సగమాయె నాయువును సంస్కారుల్ "కలౌషష్టి"నా
  వినమే? పైనగమేని "బ్రహ్మమువినా విశ్వంబు సర్వం బస
  త్తనుచర్చన్ గమనింప నిమ్మధికమున్ బ్రార్థింపఁ గామేశ్వరీ.

అనెడి పద్యమువలనఁ దేలెడిని. నాకు జాతకమువ్రాసిన ద్విభాషి వెంకన్నగారు—

" షష్టివర్షాః పరమాయుః "

అనిమాత్రమే వ్రాసిరి. దానిం బురస్కరించుకొని ముప్పది యేండ్లప్రాయములో వ్రాసిన కామేశ్వరిలో నేను—

' సగమాయె నాయువును '

అని వ్రాయవలసి వచ్చినది—ఇటీవల శ్రీఅమరవాది వెంకటప్పయ్య సిద్ధాంతిగారు షష్టి (60) వత్సరములు కాదనియు నెనుబదికి మించుననియు ననేకగ్రంథోక్తసూత్రముల నుదాహరించి సిద్ధాంతీకరించిరి. ప్రస్తుతవయస్సు డెబ్బదియొకటవవత్సరము పూర్తి కావచ్చినది. కావున రెండవవారిదే యుక్తమనుకోవలయును. (దైవోపాసనవినాగానాయుర్విజ్ఞానము దుర్లభమని ఆగ్రంథకర్తలే వ్రాసియున్నారు.) నేను ముప్పదియేండ్ల వయస్సు దాఁటినది మొదలు వ్యాధినియ్యాలనమునకు

నౌషధసేవకన్న భగవత్సేవనే యెక్కువగా మన్నించి ప్రవర్తించు చున్నట్లు కొన్నిపాత్రములు తెల్పెడిని, వానిం జూపెదను—

(1) ఆరోగ్యకామేశ్వరి, (2) ఆరోగ్యభాస్కరము, (3) మృత్యుంజయస్తవము, (4) సౌభాగ్యకామేశ్వరి.

ఇవిమాత్రమే కాక శ్రీజయపురంమహారాజు విక్రమదేవవర్మ గారిని సందర్శించు సందర్భములోఁ జెప్పినపద్యములుకూడ— కామేశ్వరీ, అనుమకుటములోనివే(ఈపద్యములకువిక్రమచెళ్లపిళ్లచూ) మొత్తమివి యన్నియుఁగలిసి రెండువేలకుఁ దక్కువలో నుండవు. ఇందులో—

ఆ రో గ్య కా మే శ్వ రి.

రెండువందల పైచిల్లర పద్యములుమాత్రము ప్రత్యేకించి మాపెద్దచిరంజీవి యారోగ్యమునకు సబంధించినవి. ఆరోగ్యభాస్కర స్తవముకూఁడ జాలభాగము వానియారోగ్యమునకు సంబంధించినదే కాని తుట్టతుదను నావిషయముకూడ నుండును. ప్రకృతమైన సౌభాగ్య కామేశ్వరి యిప్పటికి మూఁడేళ్ళనాఁడు (68వ వత్సరమునం దన్నమాట) బొత్తిగా బలహీనత యేర్పడి ప్రారంభించినట్లు దీనిలోని మొట్టమొదటి పద్యములే చెప్పెడిని, ఇవియిన్ని పద్యములగు నని కాని యింతకాలము నేనుందునని కాని అనుకోలేదు. కొన్నిపద్యములు మఱియును, చేదస్తముగా నుండునని వదలితినిగాని యట్లుకానిచో నివి వేయివఱకును గలవు. ఇవి నాజీవితకాలములోనే ప్రకటింపఁబడు ననికూడ నేనను కొని యుండలేదు. ఏదో కవికిఁదోచినదెల్ల వ్రాసికొనుట కొందఱు కవుల కలవాటు, ఆరచన లోకము నెట్లు రంజించును? ఆకారణముచే దీనిని నేనై ప్రకటింపఁ దలంచుకోలేదు. ప్రకటించుటకుఁ గల్గిన కారణము తుట్టతుదిపద్యములు వక్కాణించుటంజేసి యిద్యోడ విస్తరింపను. ఆయీగ్రంథమును గృతిగాఁ గోరిన కృష్ణశాస్త్రిగారు మిక్కిలి ఆస్తికులు, పండితులు, సత్పురుషులు, ఒకవిషయమునుకాదు, పలువిషయములు

తెలిసినవారు. ఈయనకు స్త్రీపురుషసంతాన ముభయమును గలిగియు
నందుఁ బురుషసంతానము—

"పుత్రి మంతేచ కర్మణి"

అనునభియుక్తోక్తి ననుసరించునది కాకుండుటచే నాలోటు
దీర్చికొనుటకై యొకచిరంజీవిని దత్తుఁగాఁ గైకొనియును దానితోఁ
దృప్తిఁగైకొనక యీసంతానద్వారమునఁ దరియింపవలయునని మా
యింటికి విచ్చేసి నాశిష్యుఁడు ప్రతాపకృష్ణమూర్తిశాస్త్రిముఖమునఁ
నన్నుఁ గోరిరి." అప్పటికి నాయొద్ద నిదిమాత్రమే సిద్ధముగా నుంట
చేతను వేఱొకటి రచించు నోపికలేకుంటచేతను దీని నిచ్చి యాయనను
దృప్తి పఱిచితిని. ఇది మూఁడేళ్ళ కాలములో నప్పుడప్పుడు నన్నెదు
ర్కొన్న అనారోగ్యాదులను సూత్రప్రాయముగాఁ దెల్పు నాజీవిత
చరిత్ర మనుకొనవచ్చును. ఆయనకు నన్ను స్వగ్రామము చీరాలకుఁ
దీసికొనివెళ్ళి మిన్నగా సమ్మానింపవలయునని బోలెఁడుకుతూహలము
కలదు గాని అందులకు నాఆరోగ్యము తగి యుండలేదు. మాగ్రామ
మునకేవచ్చి సమ్మానింత మనుకోర్కెకూడ నిటీవలఁ గల్గినది గాని
ఆయనయారోగ్యముకూడ నందులకుఁ దగియుండనికతన నాయన
సాహసించినను నే నందులకు సమ్మతింప లేకపోతిని, భవతు అది
యెట్లో నెఱవేఱకమానదు, ఇద్దఱమును వృద్ధులము, రుగ్ణులము,
జాతకానుభవము కల చేదస్తులము. దానిమీఁదనే యాధారపడి యీ
కార్యమునకుఁ గడంగితిమి (ఎట్లో తప్పులతడకగా నేని దీనిముద్రణము
నెఱవేఱినది. దీనికి శుద్ధపత్రిక వేయవలసివచ్చినచోఁజాలవిస్తరించును.)
మనపూర్వులు తమయనువభమును బట్టియే

"తచ్ఛాంతి రౌషధై ర్దానై ర్జపహోమసురార్చనైః"

అని వ్యాధినివృత్త్యుపాయములలో దేవతారాధనముగూడఁ
జేర్చి యున్నారు. మయూరుఁడు మొదలైన కవులవ్యాధినుడిని
ప్రత్యక్షీకరించిరి. జపహోమాదులు కర్మఠులకును దానములు ధనికు

లకును దేవతారాధనము కవులకును సులభములుగ నుండును. ఔషధ సేవకూడ నుండవలయును గాని కేవలము దీనిమీఁదనే యాధారపడి కృతకృత్యత సంపాదింపఁ దగినంతటి ధర్మకాల మిది గాదు. అట్టికాలము కూడ నున్నట్లు,

శ్లో॥ శీతోష్ణసుఖదుఃఖేషు సమః॥

ఇత్యాద్యార్యవాక్యములవలన నవగత మయ్యెడిని, ముఖ్యముగా దీర్ఘ (యాప్య) వ్యాధులవలనఁ జిక్కుపడువారు సుఖజీవనము చేయవలయునన్నచో దేవతారాధనమువంటి దేదియును లేదని నేను నాయనుభవమువలనఁ జెప్పఁగలను, వెంటనే గుణము కలుగలేదని విసుగుచెందువారికి దేవతారాధనముమాత్రమే కాదు, ప్రప్రథమనివారణోపాయమైన ఔషధసేవకూడ నిరుపయోగమే, కావున నోపిక గల్గి దేవతారాధనమునందుఁ బ్రవర్తించినచోఁ దప్పక విజయము కల్గి తీరునని నానమ్మకము:—

"నా కవినాభావముగా శివస్మరణమే వ్యాపార మద్దానినే తేవులందుండి సుఖించుచుంటిన్"

అని దీనిలో నేను వ్రాసినది నాయనుభవముం బురస్కరించియే ఆయీయనుభవ మొక్కనాఁటిది కాదు. ఒక్కయేఁటిదియును గాదు, సుమారు నలువదియేడువత్సరములనుండి యలవడిన దని పాఠకులకు విన్నవించుచున్నాఁడను, ఇందలి పద్యములకుఁ బూర్వోత్తర సందర్భములు చదువరులు జాగ్రత్తగా గమనించుకోవలయును, ఒక విషయముంగూర్చి రచించినవి కాకుంటచే దీని కీయోగము తటస్థించినదని విన్నవించుచు దీనినింతతో ముగింతును.

'సర్వేజనా స్సుఖినోభవంతు'

గ్రంథకర్త.



శ్రీ అప్పాజోస్యుల కృష్ణశాస్త్రి దంపతులు.

శ్రీ మత్పరదేవతాయైనమః

శుభమస్తు—అవిఘ్నమస్తు.

శ్రీ సౌభాగ్యకామేశ్వరి-తిరుపతి వేంకటీయము.

శా॥ శ్రీరామారమణాది నిర్జరశిరస్సేవ్యంబు సంసార సౌ
ఖ్యారామాంకురదోహదంబు పరితాపాసార మత్యంతశో
భారమ్యంబు పరార్థదాయకము నీపాదంబు మోదంబు దై
వాఱం గొల్తు నమస్కరింతు మది సంభావింతుఁ గామేశ్వరీ॥ 1

*శా॥ ఆయుర్దాయముఁ గట్టిపెట్టితివి నా కారోగ్య మీవైతి వ
మ్మా! యేలాగున దీని భుక్తముగఁ జేయంగల్గుదున్ శక్తి లే
దాయెన్ వ్యాసునియంతవానికి భవన్నాఽస్తిత్వపర్యాప్తియం
దాయీ వెంకనలెక్క యేమి? బల మిమ్మా! సుంత కామేశ్వరీ॥ 2

మ॥ బలమన్నన్ భవదీయతేజమగు నీబ్రహ్మాండభాండమ్ము లా
బలముంజేసియె కాలచక్రమున నేభంగమ్ము లేకుండ వ
ర్తిలు, నే నిందొక దోమనే నగుదునే? దేవీ! ననున్ శక్తిమం
తులలో నొక్కనిఁ జేసి ప్రోచుటదియున్ దోసంబె? కామేశ్వరీ॥ 3

♦మ॥ తృణమొక్కం డటఁ బెట్టి దీనిఁ గదపుం డేవీ? భవద్బాహుగు
ర్వణముం జూచెదఁగాక నాఁగ దివిషద్వర్గంబు బెండై నినుం

---

* టిప్పణి: వ్యాసులవారు కొన్ని వైష్ణవపురాణములున్నూ కొన్ని శైవ పురాణములున్నూ రచించినపిమ్మట పరాశక్తి మాతంగీస్వరూపమునఁ బ్రత్యక్షమై తన ఆధిక్యాన్ని గూర్చి బోధించిన యితిహాసం పైపద్యంలో చూచుకోవాలి.

♦ టిప్పణి: గుర్వణము = పరాక్రమము. తేజపుంగణము=తేజముయొక్క లేశము. (తేజము + కణము. అని ఛేదించుకోఁదగు) ఆయీపద్యంలో వున్న విషయము దేవీభాగవతం ౧౨వ స్కంధమునందున్నూ కేనోపనిషత్తునందున్నూ కలదు. చూచుకోఁదగును—

ముదుకల్ దీనికి బ్రొమ్మొగ్గటన్నది మహామోహంబు, దుష్కీర్తిదో
హద మీమార్గము; దీన నేగుట యసహ్యాం బంబ? కామేశ్వరీ॥ 16

మ॥ అస్మృతం బాడ భయంపడన్ వలె, జగమ్మందుండ రుంగూర్చి యే
మనుచున్నారో? యెఱుంగఁగా వలయు "విద్యాస్పర్ధకున్ "గోర్టు"న్గోఁ
బనియే మంచనరొక్కొ? ప్రాజ్ఞు; "లిదివో; వార్ధక్యమందుంగవుల్
పోనరింపందగుకృత్యమం చనఁడె? యేమూర్ఖుండు గామేశ్వరీ॥ 17

మ॥ భగవన్నామజపంబు చేసికొన కిప్పాట్లేలపో? మాకు, నీ
వగ కాతాఘుమె మూలభూతము పరీభావమ్ము వాదమ్ములోఁ
దగులం 'గో' ర్టెగఁబ్రాకు టెక్కిడి కళావర్వంబా? పాండిత్యపుం,
దగవుల్ దీర్పఁగఁ "గోర్టు" లేర్పడెనె? దుస్తంత్రమ్ము కామేశ్వరీ. 18

మ॥ పదిమందిం దను నవ్వఁ గోర్టు కడకుం బంచాంగపుంగట్టతో
ముదివగ్గుల్ కవు లేగకున్న యశ మామోదింపదే? తమ్ము, నే
మిది తల్లీ? ఇది హేయ మంచనఁగ రాదే! యెందు కీబాధ? యె
న్నదిదాదాపున దీన మంచియశమే ప్రాపించుఁ గామేశ్వరీ॥ 19

శా॥ జాతిన్ ఖ్యాతికిఁ దెచ్చుపాంటు నెదియో సంఘుంబు చిత్తూరుజి
ల్లాతీర్పంచును జూపుచుండు నది యేలాగున్నదో? నేఁటివి
ద్యాతత్త్వజ్ఞత కోర్టులందు సుకవుల్ తర్కించు టలాటిదే
పాతివ్రత్యముగూడఁ గోర్టులె యికన్ బాలించుఁ గామేశ్వరీ॥ 20

మ॥ మునులం దెవ్వరొగాని మోక్షము గనం బోరాఁగదా? కీరితిం
గను టాలాటిదె సత్కవుల్; మఱి యటన్ గాపట్య మెందేని సా
ధన మాచోఁ బ్రకృతమ్మునందును నగున్ ధన్యేతరుల్ వ్యర్థపుం
బనులం గీర్తి గడింప నెంతు రిది యేపాపంబొ! కామేశ్వరీ॥ 21

మ॥ క్రతువుల్ చిత్తవిశుద్ధిఁ జేయు నితఁ డాకర్మంబు లేమాత్రముం
గృతముల్ కాకయె చిత్తశుద్ధిగఁ బ్రవర్తింపన్ భవత్పాదభ

త్తత యీానేరని శుద్ధి యేకర్తువు లేఁగానేర్చెడిన్? నీదుభ
క్తతయుండే మఖజాల మంతటికి నంతర్యాతి కామేశ్వరీ॥ 22

మ॥ అతిమూర్ఖుండ గురూపదేశములు లే వామ్నాయమంత్రమ్ములున్
స్తుతిసూక్తమ్ములు నాకు రావు మది నేదో వెఱ్ఱిగా నీదు సం
స్తుతి గావించుటమాత్ర మున్నయది యాశుంఠన్ గటాక్షించి యు
న్నతికిం దెచ్చితి విప్పు డామయములో నన్ ముంతె? కామేశ్వరీ॥ 23

శా॥ ప్రాణంబిమ్మన, వ్యాధి కోర్వఁగల దార్ఢ్యం బిమ్మ టంటిన్ననున్
ధ్యానంబుం బొనరింపఁగాఁ దగిన యూహాపోహ లిమ్మంటి నీ
కే నత్యంతము భక్తుఁడంగద? యెటో యీపీడ తగ్గించి వి
జ్ఞానంబుం గరుణింపు మంటి నిదియే నాకోర్కె కామేశ్వరీ॥ 24

శా॥ చావన్నన్ భయ మందునట్టివె సమస్తప్రాణులున్; నేను న
ట్లే వైరాగ్యము గల్గి యుండియును; నింకేమన్న? నీరోగపున్,
దావంబున్ భరియింప లేక మృతికే ధన్యత్వ మర్పింతు నం
బా? నీలున్న క్షమించి నాదుమొఱ సుంతాలింపు కామేశ్వరీ॥ 25

శా॥ ఎన్నో సారులు నిన్ను వేడి మఱిమెన్నేనిన్ వరాల్ గొంటి, నా
పన్నత్వంబు దరిద్రతాభరము సర్వంబున్ డిగందొ్రవి సం
పన్నత్వంబున కాకరంబ నయితిన్ భారంబుగాఁ దోఁచకే,
యున్నన్ నారుజ మాపుమమ్మ? పడలేకున్నాఁడఁ గామేశ్వరీ॥ 26

మ॥ పది గా దిర్వది గాద యీరుజ ననున్ బాధింపఁగాఁ జొచ్చి న
ల్వదిపై నాలుగు దాఁటె వత్సరము, లీపాపిష్ఠరోగాన కే
నెద నొక్కించుక చోటొసంగియెనుమా? యెట్లెట్లో వర్తింతు నేఁ
డిది నాకున్ భరియింపరాద, యిఁకనీవే దిక్కు కామేశ్వరీ॥ 27

మ॥ ఇదియే బందరునందు నిల్పె నను నెన్నేళ్లు; సంపన్నుఁగా
నిదియే సల్పె ననేకశిష్యులకుఁ దా నీరోగమే యొజ్జగాఁ

ముదుకల్ దీనికి ఁబ్రొముగ్గుటన్నది మహామోహంబు, దుష్కీర్తిదో
హాద మీమార్గము; దీన నేగుట యసహ్యం బంబ? కామేశ్వరీ॥ 16

మ॥ అన్నృతం బాడ భయంపడన్ వలె, జగమ్మందుండ నుంగూర్చి యే
మనుచున్నారో?మెఱుంగఁగా వలయు"విద్యాస్పర్ధకున్"గోష్టు"లోఁ
బనియే మంచనరోక్కొ? ప్రాజ్ఞ; "లిదివో; వార్ధక్యమందుంగవుల్
పొసరింపంద గుకృత్యమం చనఁడె? యేమూర్ఖుండు గామేశ్వరీ॥ 17

మ॥ భగవన్నామజపంబు చేసికొన కిష్టాష్టేలవో? మాకు, నీ
పగ కాతాఘమె మూలభూతము పరీభావమ్ము వాదమ్ములోఁ
దగులం 'గో' ష్ఠిగఁ బ్రాకు టెక్కడి కళాదర్పంబొ? పాండిత్యపుం,
దగవుల్ దీర్పఁగఁ "గోష్ట" లేర్పడెనె? దుస్తంత్రమ్ము కామేశ్వరీ. 18

మ॥ పదిమందిం దను నవ్వఁ గోష్ఠ కడకుం బంచాంగపుంగట్టతో
ముదివగ్గుల్ కవు లేగకున్న యశ మామోదింపదే? తమ్ము, నే
మిది తల్లీ? ఇది హేయ మంచనఁగ రాదే! యెందు కీబాధ? యె
న్నదిదాదాపున దీన మంచియశమే ప్రాపించుఁ గామేశ్వరీ॥ 19

శా॥ జాతిన్ ఖ్యాతికిఁ దెచ్చుపొంటె నెదియో సంఘంబు చిత్తూరుజి
ల్లాతీ ర్పంచును జూపుచుండు నది యేలాగున్నదో? నేఁటివి
ద్యావత్త్వజ్ఞత గోష్ఠులందు సుకవుల్ తర్కించు టలాటిదే
పాతివ్రత్యముగూడఁ గోష్టులె యిఁకన్ బాలించుఁ గామేశ్వరీ॥ 20

మ॥ మునులం దెవ్వరొగాని మోక్షము గనం బోరాఁగదా? కీర్తిం
గను టాలాటిదె సత్కవుల్; మఱి యటన్ గాపట్య మొందేని సా
ధన మాచోఁ బ్రకృతమ్మునందును నగున్ ధన్యేతరుల్ వ్యర్థపుం
బనులం గీర్తి గడింప నెంతు రిది యేపాపంబొ! కామేశ్వరీ॥ 21

మ॥ క్రతువుల్ చిత్తవిశుద్ధిఁ జేయు నితఁ డాకర్మంబు లేమాత్రముం
గృతముల్ కాకయె చిత్తశుద్ధిగఁ బ్రివర్తించున్ భవ శ్రావధ

త్తత యీ నేరని శుద్ధి యేక్రియువు లేఁగా నేర్చెడిన్? నీదు భ
క్తతయుండే మఖజాల మంతటికి నంతఖ్యాతి కామేశ్వరీ॥ 22

మ॥ అతిమూర్ఖుండ గురూపదేశములు లే వామ్నాయమంత్రమ్ములున్
స్తుతిసూక్తమ్ములు నాకు రావు మది నేదో వెఱ్ఱిగా నీదు సం
స్తుతి గావించుటమాత్ర మున్నయది యీశుంఠన్ గటాక్షించి యు
న్నతికిం దెచ్చితి విప్పు డామయములోనన్ ముంతె? కామేశ్వరీ॥ 23

శా॥ ప్రాణంబిమ్మన, వ్యాధి కోర్వఁగల దార్ఢ్యం బిమ్మ టంటిన్నినున్
ధ్యానంబుం బొనరింపఁగాఁ దగిన యూహాపోహ లిమ్మంటి నీ
కే నత్యంతము భక్తుఁడంగద? యెటో యీపీడ తగ్గించి వి
జ్ఞానంబుం గరుణింపు మంటి నిదియే నాకోర్కె కామేశ్వరీ॥ 24

శా॥ చావన్నన్ భయ మందునట్టివె సమస్తప్రాణులున్; నేను న
ట్లే వైరాగ్యము గల్గి యుండియును; నింకేమన్న? నీరోగపున్,
దావంబున్ భరియింప లేక మృతికే ధన్యత్వ మర్పింతు నం
బా! వీలున్న క్షమించి నాదు మొఱ సుంతాలింపు కామేశ్వరీ॥ 25

శా॥ ఎన్నో సారులు నిన్ను వేడి మఱియెన్నెనిన్ వరాల్ గొంటి, నా
పన్నత్వంబు దరిద్రతాభరము సర్వంబున్ డిగంద్రావి సం
పన్నత్వంబున కాకరంబ నయితిన్ భారంబుగాఁ దోఁచకే,
యున్నన్ నారుజ మాపుమమ్మ? పడలేకున్నాఁడఁ గామేశ్వరీ॥ 26

మ॥ పది గా దిర్వది గాద యీరుజ ననున్ బాధింపఁగాఁ జొచ్చి న
ల్వదిపై నాలుగు దాఁటె వత్సరము, లీపాపిష్ఠరోగాన కే
నెద నొక్కించుక చోటొసంగియెసుమా? యెట్లెట్లో వర్తింతు నేఁ
డిది నాకున్ భరియింపరాద, యిఁకనీవే దిక్కు కామేశ్వరీ॥ 27

మ॥ ఇదియే బందరునందు నిల్చె నను నెన్నేనేళ్లు; సంపన్నుఁగా
నిదియే సల్పె ననేకశిష్యులకుఁ దా నీరోగమే యొజ్జగాఁ

బొదలించెన్ భ్రువ మేను దీనిభయమున్ బోనెట్టఁగా లేక నె
మ్మదిగా నొక్కట నిల్చితి న్నిజమునునూన్మి; తల్లి కామేశ్వరీ॥ 28

మ॥ ప్రీతిరేయున్ దెలవాఱుజాము నను నిర్బంధించి బాధించి వ
క్రీతచూపించెడి దీరుజాభరమె మేన్ గంపించు నిద్దానిపే,
ర్మతికిందోఁచిన; నేమి చెప్పుదుఁ బవల్ మూడై కనన్ రాద యీ
గతి బందర్పురి నేగెఁ గాల మెటులో కళ్యాణి కామేశ్వరీ॥ 29

మ॥ ఇదియే నీపయి నీదుభర్తపయి నాకిచ్చెన్ గడున్ భక్తి నా
ర్తిదముల్ రోగములయ్యె దేవునెడ భక్తింగూర్చు నారోగ్యసం
పదకున్ భక్తికిఁ జాల దవ్వు, భరియింపన్ రాక యీరోగమున్
దుద ముట్టింపు మటంచు వేడెదను నిన్నుఁ దల్లి! కామేశ్వరీ॥ 30

*శా॥ నీసత్త్వన్ గణియింప కూరకయ పన్నెం దాఁ బురాణమ్ము లా
వ్యాసుం, డంతట నీకుఁ దోఁచినది సత్యంబుం బ్రబోధించు సం
తోసం; బాతని బొంద దింపితివి నిన్నుం దెగ్బి విజ్ఞానపున్
దాసున్ జేసితి వట్టినీవు నను మన్నన్ లేవె? కామేశ్వరీ॥ 31

శా॥ మాతంగీ! భవదీయమహామహిమ మామ్నాయమ్ములే చెప్ప లే
వోతల్లీ! వివరింప నేరుతునె? నే నూహించి? దూరోగపున్
గోతన్ ముంచక యుద్ధరింపు తటితో, గో డంద లేకుంటి స
ర్వాతీతంబు భవత్కటాక్ష మెదినేయన్ లేదు కామేశ్వరీ॥ 32

మ॥ పయికిన్ వ్యాధి కనంగరా దొరుల కేవం బించుకే నీను త
ద్దయు సారమ్ము హరించు దేహబల మద్దానం గృశించున్ భవ
ద్దయ కేదేనియు సాధ్యమే యిది యసాధ్యం బౌనె? హఠిష్ఠన్నఁ గా
కియుఁబోలెన్ బరుగెత్తు నే నెఱిఁగియే కేల్ మోడ్తుఁ గామేశ్వరీ॥33

---

* టిప్పణి: ఈపద్యంలో లోగడ 2వ పద్యపు టిప్పణి నను సంధానించు కోవలెను.

శా॥ మందు ల్లేవని కాదుసు మ్మనియు నేమాత్రమ్ము నీసత్కృపా
స్యందం బబ్బనిచో ఫలింపవు భవత్సాహాయ్యమే యున్నచో
మందే యక్కఱ లే దెఱుంగుదు భవన్మంత్రంబు సర్వాఘముల్
కుందించున్ గలిగించుఁ బుణ్యగరిమన్ గొండంత కామేశ్వరీ॥ 34

మ॥ తెలియం జాల యథార్థ మీవో శివుఁడో దేహమ్మునందున్ బలం
బలమం జేయుచునుండి రింత నిజమే యౌఁ గానిచో నాకు నీ
బల మెందుండి లభించెఁ జిక్కియు బలభ్రాజిష్ణు వౌచుంటి నీ
బలమే కావలె నింక నెట్టితి రుజాపాయమ్ము కామేశ్వరీ॥ 35

మ॥ పగలున్ రేయును నొక్కరీతి రుజతోఁ బంతమ్ము సాధించి హె
చ్చుగ యుద్ధం బొనరించుచుంటిఁ గరిరాజుంబోలె సత్త్వంబు త
గ్గుఁగదా? హెచ్చుగఁనేల? నీదయయె కొండొక్కతోడయ్యె ది
క్కగుపట్టెన్ బడనెట్టనేర్చితి రుజాపాయంబు కామేశ్వరీ॥ 36

శా॥ తప్పు ల్లెక్కకుఁ దెచ్చుచో నిలుతురే? దాసుల్; పొరి న్నన్నిటుల్
ముప్పుందిప్పలఁ బెట్టనేఁటికి వినమ్రు; న్నేఁటి కాంగ్రెస్సు వా
రప్పుల్ దీర్చుప్రణాళికం దెలిపినట్లైనం గృపం జూచుచోఁ
దప్పున్ వేగఁగఁ జాల మ్రొక్కెద భవద్దాసుండఁ గామేశ్వరీ॥ 37

*మ॥ కల రెందేనిఁ గుబుద్ధులౌ సుతులు లోకమ్మందుఁ; దల్లుల్ కుబు
ద్ధులుగానుండ రటంచు శంకరుఁడనెన్ దుర్బుద్ధినే యమ్మ చెం
పలు వాయింపు మనుగ్రహింపుము ననున్ బాధించు రోగంబు న
వ్వలికి న్నెట్టఁగఁ జాలి మానుటది భావ్యం బౌనె? కామేశ్వరీ॥ 37

మ॥ రవి కుష్ఠ మ్మడఁగించెఁ బద్యముల నారాధింపఁగా నొక్కస
త్కవికిన్; మూకత, బాపితీ వెఱఁగియే ధ్యానించెదన్ ద్వత్కృపా
భవభూతిన్ గవితఁ; ననుం గలఁచునీపాపిష్ఠరోగంబు నా
కవనంబుం గొని సంహరింపు మనుచుం గైమోడ్తుఁ గామేశ్వరీ॥ 38

---

* టిప్పణి: శ్లో॥ కుపుత్రో జాయేత క్వచిదపి కుమాతా నభవతి॥

మ॥ కడతేర్పం దలపెట్టి వచ్చినటులుం గన్పట్టె దీరోగ; మొ
క్కఁడు బాధించుటె దీనికోర్కె; మిగులం గో డందుచున్నాఁడ నీ
యడుగుల్ దక్క శరణ్య మేమియును లే దావంత యీదీను నీ
కడగంటన్ గనవేని మాయమగు రోగంబెల్లఁ గామేశ్వరీ॥ 39

శా॥ ప్రారబ్ధం బనుభూతిఁదక్కఁ జెడదప్పా? యన్న నాఁగాక ని
న్నారాధించెదఁ బద్యపుష్పముల నా కద్దాన సౌఖ్యంబు చే
కూరున్ జేకూఱకున్ననన్ సరియె సద్గోష్ఠి వినోదంబు సం
సారమ్మున్ గడుసారవంతముగ నిష్పాదించుఁ గామేశ్వరీ. 40

శా॥ ఏసారమ్మును లేని సంసృతియెడన్ హృద్యమ్ములౌఁ గాశికా
వాసమ్మున్ దివిజాపగాజలము విద్వద్గోష్ఠి సాంబాంఘ్రిపూ
జాసంసక్తియు నంచుఁ బెద్దలు వచింపన్ వింటిఁ గాఁబట్టి యి
ట్లే సాఁగించెద నీపయిం గవిత, పై నేమైనఁ గామేశ్వరీ 41

శా॥ ప్రాణం బెంతకు మేననుండునో? నినుం బద్యాలతో నంతకు
న్నే నారాధన సేయఁగావలయు నింతే కోర్కె నా కట్టివి
జ్ఞానంబుం గరుణింపుమమ్మ? అదియే చాలున్ భవద్రూపని
ధ్యానం బీయనిశ్రేయ మున్నె? యిహమం దన్యత్రకామేశ్వరీ॥

శా॥ సన్న్యాసమ్మును బుచ్చికొంద మనునిచ్ఛ న్నాకు నీరోగమే
అన్యాయమ్ముగ నడ్డె, ముక్తికి భవద్ధ్యానంబె కాణాచి నన్
ధన్యన్ జేయఁగదమ్మ నీస్మరణపైఁ దాత్పర్యము న్నించి; ఆ
ధన్యుల్ గాంచెడి శ్రేయ మిచ్చి? రుజకున్ దప్పించి;కామేశ్వరీ॥ 43

మ॥ జననీ! నీపయి నెమ్మది న్నిలుపుచో సన్న్యాసి కాకుండియుఁ
గను ముక్తిన్ మదినిల్పఁడో? యతియునై కాంచండుపో! ముక్తియిం
దనుమానంబనుమాత్రమున్నయదియే? యాఽం తేమతిస్వాయంట
ఛనదే? గీత, తదర్థ మీరుజయె నా కాఙ్క్షించెఁ గామేశ్వరీ॥ 44

మ. ఇది యెంచంగఁ గద మొందు లేనియెడ నే నీఘోరసంసారభూ
రిదురాశాలతలందుఁ జిక్కికొని దారిం దెస్సునున్ లేక యుం
డుదుఁగానీ నినుఁ గొల్చుసద్గతిని గన్గోనేర్తునే? మంచికే
యిది నాకున్ ఘటియించితంచు మదిలో నీక్షింతుఁ గామేశ్వరీ॥ 45

మ. భగవంతుం డెది యిచ్చునో తనకు సౌభాగ్యంబొ దౌర్భాగ్యమో
అగుఁగాకయ్యది దానికే హృదయ మాహ్లాదంబు కైకోవలెన్
దెగులంచున్ దెగడంగ నేమియగు "నాదేవుం డెఱుంగండె? తా
నగుఁబాటుంబనులం బొనర్పఁ"డని యెన్నన్ మేలు కామేశ్వరీ॥ 46

*మ. ప్రకృతం బించుక పీడ తగ్గినటు కన్పట్టున్ భవత్సత్కృపా
శకలంపుం జలవేయగున్, మును భరించన్ రాని దిప్పెట్టు లిం
చుక క్రూరత్వము తగ్గు లేకునికి; నీస్తోత్రమ్ము వ్యర్థమ్ము గా
దిఁకముందున్ సుఖ మిచ్చి తీరునని యే నెంతుఁ గామేశ్వరీ॥ 47

మ. మరలన్ వ్యాధి ఘనీభవించి ననునొంపంజొచ్చె నో తల్లి, నీ
కరుణాలేశ మొకింత నాపయిని జిల్కంగావలెన్, లేని-చో
మరణంబేనియు సత్వరమ్ముగ ఘటింపంగావలెన్ రెంటిలో
మఱి నీకెయ్యదినచ్చు నయ్యదియ కామ్యం బంబ కామేశ్వరీ॥ 48

మ॥ బ్రతుకన్ జేసితి వెంతొ గౌరవముగా బ్రహ్మాండమౌ కీర్తి క
ల్పితముం జేసి యనుగ్రహించితివి నీలీలావిశేషమ్ము ల
ద్భుతముల్ నేఁటికి నిట్టిదుష్టరుజచే దోరించుచున్నావు నా
కిఁక కర్తవ్యము దోఁప దెందులకు నీవే దిక్కు కామేశ్వరీ॥ 49

మ॥ పర మీనేర్చు నిహమ్మొసంగు సకలాపత్తుల్ తొలంగించు నీ
చరణారాధన, పూర్వజన్మకృతదుష్కర్మమ్ములంగూడ జ

---

*టిప్పణి: ఇంతవఱకు రచనసాఁగినంతలో వ్యాధి చాలా లొంగినట్టుగా కనపడింది గాని అగుణంకొలఁదిరోజులుమాత్రమే నిలిచి మళ్లా బాధించుటనుగూర్చి పైపద్యంలో చెప్పఁబడుచున్నది.

ర్జరితంపొబుల్ నరించు నీపదరజస్సంసక్తి నన్నున్ దురు
ర్ధరపీడం బడఁద్రోయు టెక్కడివిచిత్రం బంబ! కామేశ్వరీ. 50

మ॥ జ్వరమో! యేదియొ! వచ్చికొన్ని దినముల్ బాధించి యేకొంచెమో;
మరణంబున్ ఘటియించుటన్నదియె సామాన్యంబుగాఁ జూతు మే
దురితమ్ముం బొనరించినాఁడనొ? కడున్ దోరించుచున్నావు నీ
చరణారాధకుఁడం గృపం గొలుపు మీపత్తేని కామేశ్వరీ. 51

మ॥ బ్రతికెన్ బెక్కులు వత్సరమ్ము లనుటల్ భాగ్యంబె? యెవ్వానిజీ
విత మాశ్వాసనివృత్తి సౌఖ్యయుతమై విజ్ఞానసౌభాగ్యసం
యుతమా వానిది జీవితం, బితరమో? కాఁబోదు నా కట్టిజీ
వితమే నిన్నొసగంగ వేడెదను దేవీ! సారెఁ గామేశ్వరీ. 52

♦మ॥ అఱువైపై నొకయెన్మిదేం డ్లరుగఁ గానయ్యెన్, వయస్సిప్పు డీ
కఱకున్ రోగము దుర్భరం బగుచు నన్ గాఱించెడిన్ బూర్వమే
సరకే చేయఁగలేదు వార్ధకదశాసంప్రాప్తిచే లోఁగితిన్
గరుణాలేశము నించి వ్యాధికిఁదుదిన్ గల్పింపు కామేశ్వరీ. 53

మ॥ మృతి కీరోగమె యుండి తీరవలెనే? యేదేనియుం జాలుఁ గొ
ల్చితి నేమాత్రము నిన్నుఁ బూర్వజనిలో, శ్రేయుమ్ములన్ గంటి ని
ల్చితి నిష్ఠన్ మది నీదుపాదయుగళిన్ వేఱెద్దియుం గోర న
న్నతిగా నొంపకు హాజరయ్యెద 'బులా' వన్నంతఁ గామేశ్వరీ. 54

• టిప్పణి:యీపద్యంలో వున్న "అఱువై" అనే ప్రయోగం శ్రీనాధమహాకవి సార్వభౌమునికి సమ్మతమైనట్లు ఆయనగ్రంథములలో వున్న అసకృదావృత్తి ప్రయోగాలవల్ల స్పష్టపడుతుంది. కాని ఆతఁ డట్లు ప్రయోగించినప్పంటికీ మనం ప్రయోగించడానికి వల్లకాదనే శుద్ధచ్ఛాందసులు కొందఱు బయలుదేఱినారు. దీన్ని గుఱించి కాదుగాని వేఱొక ప్రయోగాన్నికూర్చి ఆంధ్రభాషాపరిషత్పత్రికలో విన్న మొన్న చదివి ఆశ్చర్యం వేసింది. నాకు యీవయస్సులో బాధిస్తూ వున్న ప్రస్తుత రోగంకంటేకూడా యీలాటివారి అనుచితపుసిద్ధాంతాలు బాధకాలుగా వుండడంచేత యీరోగప్రస్తావన గలపద్యపు టిప్పణిలో యెత్తుకున్నానని విజ్ఞప్తి.

మ॥ తగుమాత్రమ్ము తనూబల మ్మొసఁగి; నిన్ ధ్యానింపఁగాఁ జాలు శ
క్తిఁ గరిష్ఠమ్మగు బుద్ధి నిమ్ము జననీ! కేల్మోడ్చి ప్రార్థింతు నీ
తెగులున్ బాపుము నాదుజీవితము నిస్తేజమ్ము గానీకు మేఁ
బగలున్ రేయియు దీని కోర్వఁగలనా? పాలింపు కామేశ్వరీ॥ 55

♦మ॥ అదిగో! వచ్చుచునున్నవాఁడు శనిలో సంతర్దశానాథుఁడై
యదనై కేతువు; వాఁడు మారకుఁడు తా నౌనంచు జ్యోతిఃకలా
విదు లేకొందఱో వల్క, రింకను బయిన్ విఘ్నల్మఱింకొంద ఱో
ప్పదు రాయుష్షును; దీనికేమి సుఖముం బూరింపు కామేశ్వరీ॥ 56

మ॥ "శని వోవున్ బుధుఁ డేగుదెంచు"ననుచున్ శాస్త్రమ్ము శోధించి య
ప్పనసిద్ధాంతి వచించె, మానవున కీయంశమ్ము దుర్జ్ఞేయ మం
దునకు న్నీ విడుశాప మున్నయదిగా? తో, డీవిచారమ్ముతోఁ
బనియే మామయపీడమాత్రముడుపం బ్రార్థింతుఁ గామేశ్వరీ॥ 57

మ॥ గతకాలమ్మునఁ జేసినట్టి పనియుం గన్పట్ట దీపై ననా
గతకాలమ్మునఁ జేయఁబోవునదియుం గన్పట్ట దీపుట్టు వే
కృతికై యేర్పడె నన్న ప్రశ్నకు జవాబే లేదు సంసార మీ
గతిఁ ద్రిప్పున్ గనఁబోను జ్ఞానఘను లీకష్టంబు కామేశ్వరీ॥ 58

శా॥ "ఏదో! మిక్కను నాదుజాతకము భూమీశత్వ మార్జించె సం
పాదించెన్ యశ మెందఱో చెలులు నావాల్లభ్య మర్థించి రిం
కేదీ? నాకిల సాటి" యం చెగురుచే యెందున్ గనన్వచ్చుఁ గా
నీ దోషజ్ఞులు సర్వమున్ వృథ యటం చీక్షింత్రు కామేశ్వరీ॥ 59

*మ॥ భగవంతుండె ప్రజన్ సృజించె నతఁడే పాలించుచున్నాఁడు వాఁ
డగుపట్టండు లయించువాఁడు నతఁడే యంచుర్గదా? విజ్ఞ; లా

---

* టిప్పణి: "అతఁడ నేను నేన యాతఁడు" అని దేవీభాగవత తృతీయస్కంధమున నిరువురకును అభేదము చెప్పఁబడి వున్నది. కావున నీపద్యంలో అమ్మవారినిగూర్చి– నీవు భగవంతుఁడవు అని చెప్పుట తప్పు గాదని తెలివిది–

♦ కేతువు మారకుఁడు కాలేదని యెఱుఁగఁదగు

భగవంతుం డెవరన్న? నీవగుదు నీప్రాణేశుఁడుంగూడ నౌఁ
దెగ దీవాదము, నమ్మితి న్నిను మదార్తిం బాపు కామేశ్వరీ॥ 60

మ॥ ఒకఁ డేమో? శ్రుతి నిన్నుఁ జెప్పు మఱి యింకొక్కండు నీభర్తకున్
సకలేశత్వముఁ గట్టిపెట్టు, మఱి విశ్వస్రష్టతండ్రి న్నియా
మకుఁగాఁ జెప్పు నొకండు, తల్లులకుఁ బ్రేమం బగ్గల మ్మంచు నా
ర్తికి నే లోఁగి నినున్ భజింతు రుజ వారింపంగఁ గామేశ్వరీ॥ 61

మ॥ నినుఁ దల్లీ! యని పిల్వవచ్చు మఱి తండ్రీ! యంచునుంగూడఁ బే
ర్కొనవచ్చున్ గద! లింగభేదములు నీకున్ లేవు స్త్రీరూపక
ల్పనకున్ హేతు వగమ్యగోచరము విద్వచ్ఛ్రేష్ఠులే తక్క ని
న్నను నిక్కమ్ముగ నిర్ణయించి మదిఁ గన్గో లేరు కామేశ్వరీ॥ 62

శా॥ అమ్మా! చల్లనికొండకూఁతురవు నిన్ ధ్యానించునా కెట్టితా
పమ్మున్ సోఁకఁగ నీక ప్రోవు మని యభ్యర్థింతు వేదాంతసా
రమ్మౌ న్నెమ్మది కెక్కఁజేయు మనియుం బ్రార్థింతు నన్నేచురో
గమ్మున్ బూర్తిగ రూపుమాపు మనియుం గైమోడ్తుఁగామేశ్వరీ. 63

మ॥ కృతదోషమ్ములకెల్ల నిష్కృతులు వేఱేచూపు రమ్మన్న నా
కితికర్తవ్యము లేదు నీపదరజస్సేతక్క వేఱొక్కని
ష్కృతి నే నెక్కడనుండి తెత్తు? నెటులో యీపద్యముల్ నానమ
స్కృతులుం గైకొని నన్నుఁ బ్రోవవలె నార్తింబాపి కామేశ్వరీ॥64

మ॥ ఇతరాపేక్షకు లోను గానిగతి నన్నేలాగు కాపాడెదో?
గతి నీవే యని నమ్మికొంటిఁ గవితన్ గానకన్ సమర్పింతు స
న్నుతిఁ జేతున్ భజియింతు మ్రొక్కుదు యజింతున్ సర్వదా నీపద
ద్వితయమ్మున్మది నిల్పికొల్తు శరణార్థిం దల్లి! కామేశ్వరీ. 65

♦మ॥ వెఱ నాలించితి పీడమాన్పితివి మున్ మూఁడేండ్లకున్ వెనక నీ
శ్వరుఁ బ్రార్థించి యనుగ్రహింపఁ బడితిన్ సత్యమ్ము వాక్రుత్తు నీ

♦ టిప్పణి; యీపద్యంలో వున్న మృత్యుంజయుణ్ణిఁ గూర్చిన స్తోత్రం మృత్యుంజయ స్తవ" మనేపేరుతోఁ బ్రికటింపఁ బడివున్నది.

శ్వరుఁ డాలస్యము చేసె నీవు త్వరలో బాధ న్నివారించి తి
ద్దఱిలో నేఁ గనిపెట్టినట్టి దిదె భేదం బాంబ కామేశ్వరీ. 66

మ॥ పితృచిత్తానకు మాతృచిత్తమునకున్ భేదమ్ము మీ నాఁటిదం
పతులందే కనుపట్టునప్పు డిఁక నంబా! లోకసామాన్యదం
పతులం జేగతి లేక యుండుఁ బితృప్రేమం బెంత హెచ్చించి వ
ర్ణితముం జేసిన మాతృప్రేమమునకున్ దీటౌనె? కామేశ్వరీ. 67

మ॥ ధనమా! యిచ్చితి కీర్తి నిచ్చితివి సంతానమ్ము గైసేసి తెం
దును లోపం బగుపట్టకుండుగతి సంతోసమ్ము గల్పించి తీ
తను వెప్డో విడనాడునట్టిదియొ అందాఁకన్ సుఖంబిచ్చి మీఁ
దను నీసన్నిధిలో నొసంగు మెదియో దాస్యమ్ము కామేశ్వరీ. 68

శా॥ కాశీపట్టణ మేగి క్రుంకులిడి యాకాశీశు సేవించి వి
ద్యాశన్ గొండొకకాల ముండి నిను నిధ్యానించి పూజించి యీ
దేశంబున్ జనుదెంచితిన్ బ్రతిమ నీచే యొండు గైకొంచు స
ర్వాశాపూర్తియు నాకు నా ప్రతిమయే అర్పించెఁ గామేశ్వరీ. 69

మ॥ ఎపు డాయిత్తడిబొమ్మ వచ్చి కృప నాయింటం బ్రవేశించెనో!
అపుడే యెత్తికొనె న్ననున్ సిరియుఁ గీర్త్యాదార్యముల్ తోడుగా
నృపతుల్ నాయెడఁ జూపు పేరిమికి మేరే లేదు నీతోడు నేఁ
గృపణత్వమ్మె యెఱుంగ నాపిదపఁ దల్లీ! నమ్ము కామేశ్వరీ. 70

మ॥ జననీ! యిత్తడిబొమ్మ నాగృహమునన్ సాక్షాత్కృతిం జేసి వెం
టనె తాఁ బుత్తడి నించెఁ జిత్రమిది వంద్యంబయ్యె నాపేరు; భా
జన మే నైతి జగమ్ముసత్కృతికి; నీసర్వంబు నీసత్కృపా
జనితంబే యని నాకుఁ బూర్ణముగ విశ్వాసంబు కామేశ్వరీ. 71

♦శా॥ కాశీవాసిని నన్నపూర్ణను నినుం గళ్యాణిఁ బూజించి ఆ
వేశోదంచితమైన "అష్టకము" నర్పింపంగ, సౌభాగ్యపున్
రాశింగా నను మార్చి వేసితివి, పారంపర్యతస్థాయిగా
నాశీర్వాదము దాని కిమ్మనుచు ని న్నర్థింతుఁ గామేశ్వరీ॥ 72

*మ॥ మనవిన్ జేసెద నష్టకాన నొకటన్ "మత్సద్మని స్థీయతా;
మని దొర్లెన్ వచన మ్మొకం, డదియు నీయంగీకృతిం బొందఁగ
గ్లైను నిక్కం బటు గాకయున్న నెటు లీలేకిన్ ఘనుంగాఁ బొరిన్
ధనధాన్యాదులు చేరి కొల్చు ననుచుం దర్కింతుఁ గామేశ్వరీ॥ 73

♦మ॥ ధన మే మున్నది నాకు నీదయవినా దారిద్ర్యపుంజంబనై
జననం బందితి నీవెఱుంగవె! ననున్ సంపన్నులౌ వారిలో
న నెంచిన్ జమకట్టఁ జేసి వెస "నిన్కంటేక్సునోటీసు" ద
న్కను రప్పించితి వెంత ప్రేమ గలదో? నాపైనఁ గామేశ్వరీ. 74

• టిప్పణి: అష్టకము=అన్నపూర్ణాష్టకము. "మాతా త్వం జగతా మ్మతా" అనే శ్లోకంతో అరంభింపఁబడినది "కాశీనాథమనోహరే గురుకృపాపూర్ణే ఒన్నపూర్ణేంబికే" అనే మకుటం కలది యీ "అష్టకం" అన్నపూర్ణను స్వయంగా పూజించిన సమయమందే చెప్పఁబడినది యేదో కొంతసొమ్ము కట్టినయెడల స్వయంగా పూజించడానికి అక్కడియధికారులు సమ్మతింతురని యెఱుఁగనగు—

* టిప్పణి: మత్సద్మని=నాయింటియందు, స్థీయతామ్ నివసింపఁబడుఁగాక, త్వయేతి శేషః (నీచేత అని కర్తృపదానికి అధ్యాహారము) ఆయీపదం దైవచోదితంగా పడిన శ్లోక మిట నుదాహరిస్తాను—శ్లో॥ నో ముక్తిం నచ సంపదం నరుచిరాం విద్యాం నశర్మోన్నతం. యాచే; కింతు మయాఽస్తి లభ్య మధికం త్వత్తః పున ర్వాంఛితమ్, ఆలస్యేన కి ముచ్యతే శృణు సదా (మత్సద్మని స్థీయతాం) కాశీనాథమనోహరే గురు కృపాపూర్ణే ఒన్నపూర్ణేఽంబికే॥

• టిప్పణి: నోటీసు రావడమున్నూ ఆఫీసుకు గొన్నివత్సరాలు తిరగడమూ మాత్రం జరిగిందిగాని అంతకు సరిపడ్డ రాఁబడి లేకపోవుటచేత పన్నుమాత్రం తగులలేదని యెఱుఁగఁదగు దీనికి కారణం అధికారి యథార్థవేత్తృత్వమే.

మ॥ ప్రతిమాపూజలు స్వల్పబుద్ధులకె యేర్పాటయ్యె లోకాన న
వ్రతిముల్ పండితు లెంద ఱుందురు? ప్రజావర్గంబు సర్వంబు మం
దతమం బే యగు నందుకోనమెసుమా! తజ్ఞుల్ విచారించి యీ
ప్రతిమార్చన్ విధియించి రింత నిజ మంబా! దేవి! కామేశ్వరీ. 75

మ॥ ఎవఁడో నీదయ కాకరం బతఁడు తా నేమట్టి తాఁ బట్టుఁగా
ళవు బంగారము; వేఱొకండు కనకం బంటంగ వ్రాత్తో నినున్
శివదాత్రిన్ యజియింపనేరని నరుల్ శ్రీయం బెటుల్ గాంత్రు నా
యవధానం బఖిలమ్ము నీపదమునం దర్పింతుఁ గామేశ్వరీ. 76

మ. ఎదియో దాస్యము నిమ్మటంటి మఱి నాకేమిచ్చెదో? యేమహా
పదవి న్నిల్పెదొ? నీకృపాంకురము లేభాగ్యంబు లీలేవు? నా
కెదియే నిష్టమె మత్కవిత్వమున ని న్నేఁ గొల్చుసంబంధ ము
న్నదిగాఁ జూచి యొసంగి ప్రోవుమనుచుం బ్రార్థింతుఁ గామేశ్వరీ.77

శా. స్వాతంత్ర్యానకు భంగ మున్నయెడలన్ సామ్రాజ్యమేమైన నా
చేతం బందుల కొప్పికో దెఱుఁగు నీచిత్తంబు నా కందుచే
నోతల్లీ! దయ సేయు మే‘నవుకరీ’నోచూచి, రా పో, యటం
చాతంకమ్ములు లేక యుండవలె నం చర్థింతుఁ గామేశ్వరీ. 78

♦మ॥ హరిఁజేయున్ హరుఁగా నొనర్చు నజుఁ జేయన్నేర్చు భావత్కమా
కరుణోద్రేక మటంచు మూకకవిరాట్కంఠీరవుం డాడె నం
బరో! నాకట్టి దురాశ లేదుసుమి? శ్రీమత్త్వావకోద్యానబం
భరసంఘుంబుననో! పికావళినొ? జన్మం బిమ్ము కామేశ్వరీ. 79

♦ టిప్పణి: శ్లో. మహాభాష్యవ్యాఖ్యా పటుశయన మారోపయతివా, స్మరవ్యాపారేర్ష్యా పిశునవిటలం కారయతివా, ద్విరేఫాణా మధ్యాసయతి సతతం వాధివసతిం। ప్రణమ్రం కామాక్ష్యాః పదనళినమాహాత్మ్యగరిమా॥ అనే మూకపంచశతి శ్లోకార్థాన్ని యీపద్యంలో చూచుకోవలెను.

♦మ. సరసీజాకర సత్కవివ్రతతిలో జన్మంబు గల్పింతువా?
సరియే నా కిఁక నేమి కావలెఁ గవీశత్వంబె సిద్ధించెఁ గిం
కరకృత్యమ్మున నేదియో యొకటి వీఁక న్నాకుఁ గల్పించి నీ,
కరుణం జూపినఁ జాలు నెక్కువలు నేఁ గామింపఁ గామేశ్వరీ. 80

శా॥ ఐ. సీ.యస్సుకుఁ బంపఁగా వలదు బీ.యల్.ప్యాసు. గానోప నా
యాసంబుం బడి వోట్లు కైకొని యమాత్యత్వంబు పాలించు సం
తోసం బేమియు నాకు లేదు సకలైనోనాశకం బైననీ
దాసత్వానకె జన్మజన్మములు నేధ్యానింతుఁ గామేశ్వరీ. 81

మ॥ జననం బెట్టిదియేనియున్ సరియె "నీచం, బంచు "గో"ప్యంచు నే
ననుకో నిప్పటి మాప్రపంచమున నీచత్వంబె పూజార్హమై
పనికిన్ వచ్చుచునున్న దట్లగుటచేఁ బ్రార్థింతు నేలాటిదో
జని నీసన్నిధిలోఁ నొసంగుటయె వాంఛాపూర్తి కామేశ్వరీ॥ 83

మ॥ గత మేమో? గతియించె నెట్లొ, అదియుం గయ్యాలతోఁ గొంత శాం
తితతోఁ గొంత, వృథాగఁ గొంత కవితానందమ్ముతోఁ గొంత యే
యితికర్తవ్యము లేక కొంత; జననీ? యీపై భవచ్చింతనా,
మృతరక్తిన్ గలిగించి ప్రోవుమని కే లే మోడ్తుఁ గామేశ్వరీ॥ 84

శా॥ ఏరుం జెప్పకయే యెఱుంగుదువు నే నీసంస్మృతింగూర్చి "సి
స్సారం" బంచు; నెఱింగియుం బడితి నిచ్చల్ మున్గితిన్ దేలితిన్
బేరుం బెంపు నొకింత గంటి మఱి యీ పే రాత్మజుల్ నిల్పు నా
యీరీతిన్ గరుణింపుమమ్మ? మది కింతే కోర్కె కామేశ్వరీ॥ 85

మ. తురకల్ పాలన చేసినారు, మఱి హిందూరాజులుం బూర్వమే
లిరి, ఆంగ్లేయులుఁ గూడ నేలి రెపుడున్ లేవిష్టు "కాంగ్రెస్సు"మం
తిరు లాపాదన సేయుకష్టములు వీనిం బాప నీకన్న ధీ
వరవర్గమ్మున కొండు పాలకుఁడు కన్పట్టండు కామేశ్వరీ॥ 86

•టిప్పణి: కవి జలపక్షిఅని యర్థాంతరము

శా॥ నీచుల్ త్రాగుడు మానుటెన్నఁటికి నేనిన్ సంభవం బౌనె? అ
త్యాచారుల్ గద? వాండ్రు, వాండ్రకయి యాయాసంబు వ్యర్థంబు పూ
ర్వాచార్యుల్ మనకన్న మూర్ఖులయి యీయంశ ముపేక్షింప రం
బా! చాతుర్యము లిట్టులున్నవి ప్రభుత్వంబందుఁ గామేశ్వరీ. 87

మ॥ తలత్రిప్పున్నది నాకు మున్నె, అది యీధర్మేతరమ్ముల్ శ్రివో
వలయాసం బడి నాఁడునాఁటికిఁ గడున్ బాధింపఁగాఁ జొచ్చె నీ
కలికాలానకుఁ దగ్గసూత్రములనే గల్పించుచున్నారు ప్రా
జ్ఞులు మంత్రుల్; పరమున్న దంచెఱుఁగరో కోర్కె !వీరు కామేశ్వరీ. 88

శా॥ పూచెం గాఁకర కాచెఁగాయ, లుడికెంబో! పాడు సర్వమ్మునిం
తే చర్చింప మనుష్యజీవితము, దీనిం బెద్దగా నమ్మి యే
ప్రాచీనుల్ పరముం ద్యజింప, రిపుడో? భ్రష్టిక్రృతం బయ్యె న
య్యాచారం బిహమే సమస్తమున కాశ్యం బయ్యెఁ గామేశ్వరీ. 89

♦శా॥ అంతో యింతయొ వ్యాధిహేతువున ని న్నర్చించుచున్నాఁడ నా
మంతుస్తోమము దీనఁ దగ్గునని యే మన్నాసమ్మందు నే
సంతోషించెద, నిష్ఠ లోనగు సదాచారమ్ము లేమాత్ర మీ
యంతేవాసికి లేవు, ప్రోవుమని ని న్నర్థింతుఁ గామేశ్వరీ. 90

శా॥ స్నానం బుష్ణజలానఁ జేతు, మఱి సంజన్ వాస్తు నెట్టెట్టులో
నీనామంబో? గిరీశునామ మొ? సదా నే నెమ్మదిఁ బల్కుదున్
గానీ ధ్యానముమాత్ర మట్టిటు తొలంగం బాఱెడిన్ దీనికి
న్నానేర్పుల్ పనిసేయ పూరక యెటో నన్ బ్రోవు కామేశ్వరీ. 91

మ॥ గురురాహుద్వయ ముండి లగ్నమున నాకు న్నాగరాచారదు
ర్దురితమ్మున్ గలిగించె సుంత; యిపుడే దుఃఖించి యేమా? భవ
చ్చరణంబే శరణంబు, లోఁగడఁ గృతస్నానుండనై గంగలో
మరల న్నాగరవర్తన న్మెలఁగితి న్మన్నింపు కామేశ్వరీ. 92

♦ టిప్పణి॥ అంతేవాసి=శిష్యుఁడు చండాలుఁడని అర్థాంతరం.

శా॥ గంగాస్నానము సర్వపాపనికృతిం గల్గించు నాగంగ నీ
కుం గాదమ్మ? సపత్ని; పిమ్మటియఘాంకూరమ్ముల న్నిన్నుఁ బా
పంగా వేడెద, నీదుభర్త నటులే ప్రార్థించెదన్ యుష్మద
ర్థాంగీభావమె కా దెఱుంగుదు శివాద్వైతంబు కామేశ్వరీ. 93

శా॥ "ఆచారమ్ములె లేవు నేఁటిద్విజులం దానష్టికై నీవు సం
కోచింపం బనిలే" దటంచనెదొ? నాకున్ దల్లి? యీదుర్భగా
నాచారమ్ముల నాస్థ లేదు సుతరా; మట్లయ్యు నీనాఁటిహే
యాచారమ్ములు కొన్ని పోఁకె సయిపం బ్రార్థింతుఁ గామేశ్వరీ.94

శా॥ "కాఫీ" తప్పనిదే వితంతునయినం గానీ, హవిర్యాజికిం
బాపండైనను సోమయాజి యయినన్, బైరాగియే యైన, బీ
డీ పాలన్ "సిగరెట్టు" పాలను బడండే నట్టిబాలుం డహో?
"శాస్త్రిం" డనవచ్చుఁ బాడతె సదాచారంబు కామేశ్వరీ. 95

మ॥ కులగోత్రాలు "ఖరాబు" చేసికొని యేకూడేనియున్ మెక్కుచున్
బలుబాముల్ వడి పొట్టకోసము; దురాపంబైన నీదాస్యమే
ఖలుఁడున్ రోయఁడు రాజదాస్యమున కీకర్మానకున్ లంకె "మీ
సలపై తేనియ" కేల? యింతటియనాచారంబు కామేశ్వరీ. 96

మ॥ సడికిం బూర్వులు జంకువార లిపుడో? జంకన్నదే లేదు మున్
బిడియం బంగన కుండె నిప్పు డదియుంటే పెద్దదోషం బహో?
విడియాకుల్ మఱియున్"విడో"స్పరిణయావిర్భావముల్ తల్లి?యీ
చెడుకాలాన మనస్వి యేవిధముగా జీవించుఁ గామేశ్వరీ. 97

మ॥ మనుజత్వం బది మాననీయ మని సంభావించి రార్యుల్, నిజం
బున కాలాటిదె యయ్యు నేఁడు చెడె నేమో గాని; పశ్వాదులన్
జననమ్మందుటె దీనికన్నను బ్రశస్తంబంచుఁ గన్పట్టు నే
గౌనమున్ లేని మనుష్యజన్మ మెవఁడున్ గోరండు కామేశ్వరీ. 98

మ॥ కులగోత్రమ్ములపట్లఁ బట్టుదల లేకోశమ్మునన్ లేవు, కూఁ
తులకున్ భర్తలఁ దెచ్చు పట్ల నియమాదుల్లేవు బోసేయుచోఁ
బలలమ్మేనియు నెగ్గు లేదు చెడెఁ బో? బ్రాహ్మణ్య మీరీతిగాఁ
గలు ద్రావం జన దంచుఁ జెప్పెదరు పైఁగా వీరు కామేశ్వరీ. 99

మ॥ ఒకచండాలవనన వ్యాసు చేసె నదియో ఉచ్చైఃపరీక్షున్, జకా
పికిగా మాటల నాడు, నీడు ముదిరెన్, పెండ్లాడఁగా లేదు, మృ
త్యుకుతారమ్మున కగ్గమయ్యె నది యెంతో శ్లాఘ్యమై యెల్లప
త్రికలున్ మెచ్చెఁ గలిప్రభావ మిది కాదే? తల్లి? కామేశ్వరీ. 100

మ॥ ఒక కన్యామణి పెండ్లి యాడియును విద్యోపాస్తికిన్ భర్తృగో
ష్ఠికి దూరంబని బ్రహ్మచారిణిగ నుండెన్ భర్త పెండ్లాడె వే,
ఱొకకన్యామణి, నీపె వేఱొకని నెట్లో కట్టికో "రూలు" సాం
ప్రక నిర్బంధపు బ్రహ్మచర్యమున నుండెం దల్లి! కామేశ్వరీ. 101

మ॥ కొడుకుల్ గల్గినఁ గూఁతు లుద్భవిలినం గోడండ్రు నల్లుండ్రు నే
కడజాతుల్ ఘటియింతురో! యనెడి దుఃఖం, బక్కటా! ఆర్య లీ
చెడుకాలమ్మునఁ బుట్టు టెందుకొ కదా! సీ! సీ! దురంతమ్ము లె
వ్వఁడు సైఁచున్, భరతావనీభవుల కీపాట్లొక్కొ! కామేశ్వరీ. 102

శా॥ ఈరీతిన్ జగ మెన్నిసార్లు చెడెనో! యెట్లెట్లుగా మాఱెనో?
యే రిద్దానికి బుద్ధులన్ గఱపి సద్వృత్తిన్ బ్రవర్తింపఁగా
దారిన్ జూపిరో! యే రెఱుంగుదురు? నీతత్త్వంబు దుర్జ్ఞేయ, మే
దో! రాజ్యంబఁట! వచ్చునంట! యిది తద్ద్రోహంబు కామేశ్వరీ. 103

మ॥ పరిశీలించుకొలంది జన్మములకుం బారమ్ము లేనట్టులే
యరయంగాఁ బడు, బుద్ధదేవుఁడును జన్మానంత్య మొప్పెన్, మహా
త్తరు లేధైర్యముతో నకార్యములకున్ దాత్పర్యముం గొల్పుచుం
దురో! కావింపఁగ రోయకుందురో? జగత్క్షోభంబు కామేశ్వరీ. 104

మ॥ పితయాచారము మాతయాచరణమున్ వే ఱందుకున్ భిన్నముల్
సుతునాచారముఁ గూఁతునాచరణమున్, జూడంగఁ జూడంగ నే
కత గోల్పోయెను దేశ; మైక్యమునకై కష్టించుచున్నాఁడు గాం
ధి తపశ్శాలి; తపఃఫలమ్ము తుద కేతీరయ్యెఁ గామేశ్వరీ. 105

మ॥ మును పున్నారు తపస్వు; లామునులలో మూర్తీభవించెం బురా
తనవిజ్ఞానము; వేదశాస్త్రముల కాతత్త్వంబు దూరంబు గా
దనుకూలింపదు గాంధితత్త్వ మలసిద్ధాంతాలకున్; దాన నీ
యనచే నార్యులు పూర్తిగాఁ జెడుట సంప్రాప్తించెఁ గామేశ్వరీ. 106

మ॥ మును నీభారతభూమియందు జననంబున్ దేవతల్ గూడఁ గో
రినయట్లే కనుపట్టు, నేఁడు బహుళాక్లిష్టంబు లీభూమిలోఁ
గననయ్యెన్, జననీ! పునర్జననముం గల్గించుచో నాకు నిం,
దునఁ గల్పింపకు కేలుమోడ్చి నుతియింతున్నిన్నుఁ గామేశ్వరీ. 107

శా॥ గాంధీగారు మహానుభావు లయినం గావచ్చుఁగా కెల్లరన్
బంధుల్ గాఁ దలపోయుఁగాక అటు సంబంధమ్ములం జేయుఁగా
కింధుల్ నూర్గురు సంఘసం బడినయ ట్లార్యాన్వయుల్ గూడ దు
ర్గంధమ్మున్ గనిపెట్టకుండుట విచార్యంబంబ? కామేశ్వరీ. 108

*మ॥ కలఁగం ద్రొక్కుచునున్నవా రిపుడు లోకంబున్ గజంబుల్ సర
స్సలిలంబుంబలె, నెట్టులుండునో? భవిష్యత్కాల, మీయజ్ఞుల్
తలపోయన్ గతకాలమే మెఱుఁగుగాఁ దట్టున్ మహాభారత
స్థలి నన్నయ్య వచించువాక్యము యథార్థంబంబ? కామేశ్వరీ. 109

*టిప్పణి: నన్నయ్యవాక్య మిది, క॥ మతి బరికింపఁగ జీవిత: మతిచంచలమెం దమావులట్టులు సంప, ద్ప్రతతు లతిక్షణికంబులు; గతకాలము మేలు వచ్చుకాలము కన్నన్.

శా॥ ఏనేమమ్మును లేకయే మనమునం దేకాగ్రభావమ్ము లే
కే నిన్నున్ జపియించుచుంటి నెటులో; యీనీదు నామాక్షర
ధ్యానం బూరక పోవునే? మధువు తా నాత్మీయమాధుర్య మెం,
దే నొండేగతిఁ జూపు, నిట్లె యనుభూతింగాంతుఁ గామేశ్వరీ. 110

మ॥ మనమే హేతువు బంధమోక్షములకున్, మానావమానమ్ములా,
మనమే దేహికిఁ గూర్చుచుండు, నది సామాన్యాల్ గనన్ లేరు, క
న్గొనఁగా నేర్తురు విజ్ఞు; లట్టిమన మన్కోఁతిన్ వశమ్మొందు ని,
ల్పినవారే ఘను; లట్టివా ర్తఱచుగా లేరంబ? కామేశ్వరీ. 111

మ॥ మనము న్నిల్పనిభక్తి వ్యర్థ మని నే మానంగఁబో కెట్టులో,
జననీ! నీవయి నీదుభర్తవయి నిచ్చల్ భక్తితో నెట్టుచుం
టిని గాలమ్మును, వచ్చుజన్మమున నేని న్నన్ను నీముఖ్యభ,
క్తునిఁగాఁ జేయుము, వేఱుకోర్కు లిఁక నాకున్ లేవు కామేశ్వరీ. 112

మ॥ జననా లెన్నియొ యెత్తుపిమ్మట నె మోక్షమ్మొందు నేప్రాణియున్
జన దువ్వెత్తుగ నొక్కజన్మమునకే సాధింప మోక్షమ్ము "వేఁ
గునె? యొండొక్కకలం గన న్నిసి" యనుంగున్ భక్తుని న్నన్ను జ్ఞా
నిని గావింపుము వచ్చుజన్మమునకేనిం దల్లి కామేశ్వరీ. 113

శా॥ జ్ఞానంబన్నను దెల్విమాత్ర మగు, సత్కాలమ్మునం దద్ది య
జ్ఞానస్థానము నాక్రమించుకొని దుష్కార్యమ్ములం జేసెడిన్,
గాన న్నా కటువంటి దీవలవ, దజ్ఞానుండుగా నుంచినన్,
గానీ కొండొక మేలె, యెందులకు దుర్జ్ఞానంబు కామేశ్వరీ. 114

మ॥ వృథగా గోవులఁ జంపి చెప్పులను దా నెవ్వాఁ డిడున్ దాన, మ
య్యధముం డెంతటితెల్వి గల్గిన నరుండైనన్ మహాపాపి, దు
ష్పృథ మాజ్ఞానము; తాదృశంబయిన దుర్జ్ఞానంబు నేఁ గోర, సు
వ్రథితుల్ దేవఁ దగించి రట్టి దివఁగాఁ బ్రాఖ్యాంతుఁ గామేశ్వరీ. 115

శా॥ తల్లీ! యెక్కుడఁ జూతుమేని విపరీతజ్ఞానమే నేఁటివి
ద్వల్లోకమ్మునఁ గానఁగాఁ బడెడిఁ, దత్సంస్కారముల్ సర్వథా
పొల్లుల్, పూర్తిగ సాధుబాధకము, లేభూమిన్ మఱేనాఁడునున్
జెల్లన్‌లే దవి, లేదు వానికతనన్ శ్రేయస్సు కామేశ్వరీ. 116

మ॥ భగవత్సత్తకు సమ్మతింపనిజనుల్ పాడైనఁగానిమ్ము, స
ర్వగమా తేజము శక్తి యున్న దనువిశ్వాసమ్మునాతో నున్న నేఁ
దగుభక్తిన్ గడియింప లేనయితి, నీతత్త్వమ్మునందే మతిన్
లగియింపన్ గరుణింపుమీ! జననీ! వాలాయమ్ము కామేశ్వరీ. 117

శా॥ ఏదో యిట్టి దటంచుఁ దెల్పుటకు నీ లేమాత్రమున్ గానిదై
ఆదిన్ బొందని దంత మందనిదియై యావత్ప్రపంచానకున్
బాదా తేజ మొకానొకం డదు కల దంబా! నీవా! నీభర్తయో!
లేదా! యిర్వురమేళగింపొ! తెలియన్ లే మద్ది కామేశ్వరీ. 118

శా॥ దేవీభాగవతమ్మునందు నిగమాతీతంబు తత్తేజమో
దేవీ! "నే" నని "నాదుభర్త" యని తత్తేజమ్మునందున్ భిదా
భావం బంచని వ్యాఖ్య చేసితివి తద్భావంబు స్పష్టంబుగా
భావారూఢము గామి నిప్డు మరలన్ బ్రశ్నింతుఁ గామేశ్వరీ. 119

శా॥ "ద్వైతం" బంచును దేలదమ్మ్యొ, మఱి యద్వైతంబు గాదమ్మ్యొ,నీ
చాతుర్యం బఖిలమ్ము నమ్మ్యొడలనే సందర్శితం బమ్మ్యొ నీ
చేతన్; దెల్గొనరించినాఁడ నెటులో చిత్తానకుం దోఁచిన
ట్లోతల్లీ! నిజ మెట్టిదో? తెలుపరాదో? యిప్డు కామేశ్వరీ. 120

మ॥ "జనన మ్మింకొకఁ డందుకోసమె యపేక్ష్యం" బన్న "నీచిత్త,మా
జననమ్మందును బూర్వనిర్గత,జనుర్జ్ఞానంబు చేకూర్చి, ప్రా
క్తనవిద్యావిభవం బొసంగు" మనుచుం గై మోడ్చి యాచింతు, నే
జననమ్మేనియు సంతసంబె, యిఁక దాస్యం బిమ్ము కామేశ్వరీ. 121

*మ॥ జననాభావము లేదు పైపయి. నెటో జన్మంబు లెన్నేనియుం
గను టేలాగును దప్ప, దట్లగుటచేఁ గైమోడ్చి శ్రీకృష్ణదే
వుని ము న్నావిదురుండు గోరినవరమ్మున్ గోరుచున్నాఁడ, నా
తనికిన్ జెల్లెల వావరం బొసఁగలేవా? తల్లి కామేశ్వరీ. 122

మ. జననాభావము మోక్ష, మిట్లనియె శాస్త్రం బెంత గాలించినన్
గనుపట్టున్, జననంబు గల్గినను శోకంబేమియున్ లేని చ
క్క-ని సంసార, మనామయంబు, భగవత్కైంకర్యమం దిచ్చు, యుం
డినచో నెట్టిడినష్టి యుండదనియే నే నెంతుఁ గామేశ్వరీ. 123

మ॥ జననా లెన్నిటి నెత్తఁజేసినను లేశం బేను దుఃఖింప, నీ
చన వున్నట్టి కవిత్వ మిచ్చి రుజతో సంబంధముం ద్రెంచి, న
చ్చినసంసారముఁ బెంచి, ప్రోచు నెడలన్ జేదా నె జన్మంబు, దు
ర్జనమూర్ఖన్యతమాత్ర మీకు మనుచుం బ్రార్థింతుఁ గామేశ్వరీ. 124

మ॥ సుజనుల్ గాఁ గనుపట్టుచుండియు జగత్క్షోభంబుగావించువా
రు-జనుల్; కేవలదుష్కృతుల్ సలుపునాకూరాత్మకుల్, గారు వా
ర్వృజినంబుల్ పొసరించునట్టిపనికే యేర్పాటుగాఁ బుట్టి, ర
ట్టిజనుల్ నమ్ములు, వీరు కారు, మది కిట్లే తట్టుఁగామేశ్వరీ. 125

మ॥ జగమందుం గలవిజ్ఞు లెవ్వరికృతుల్ శ్లాఘింతురో? వారు దు
ర్భగులయ్యున్ మహనీయు, లెవ్వరికృతుల్ శ్లాఘింపరో? వారు దు
ర్భగతాదోషము లేకయుండియును దౌర్భాగ్యాలవాలమ్ము, లే
వగ నన్నుం గరుణింతువో? యిదియ మద్భావంబు కామేశ్వరీ. 126

మ॥ తఱ చే నెప్పు "నమశ్శివాయ" యనుమంత్రమ్మున్ జపింతున్, గురుల్
చిఱునాఁడే యుపదేశ మిచ్చిరికదా? శ్రేయస్క-రంబైన యీ
వరమంత్రమ్ము; మఱొండు మంత్రము జపింప, న్నీవు నీభర్త యి
ద్దరునిందే కల" రంచు నెంతు మది; నొప్పో?తప్పో? కామేశ్వరీ. 127

---

*టిప్పణి: శ్లో "అనాయాసేనమరణం వినా దైన్యేనజీవనమ్" ఇదే శ్రీకృష్ణ భగవానుని విదురుఁడు కోరినవరం,

♦మ॥ జను లజ్ఞానులు "లింగశిష్ట" పరిభాషాజ్ఞానహైన్యాన ద
ప్పనుకొన్నన్ సకలజ్ఞ కీలఘురహస్యం బన్న నేపాటి! చం
ద్రినకన్ జంద్రిక కెట్టిచుట్టఱిక ముండున్ మీకు నాలాగె యం
చును విజ్ఞుల్ వచియింతు,రియ్యది కదున్ సూక్ష్మంబు కామేశ్వరీ. 128

మ॥ కవులం దెవ్వరొగాని శాస్త్రవిషయజ్ఞానుల్ గనన్ రారు, వా
రు వృథావేశముతో విమర్శనమిషన్ రోషింతు, రజ్ఞానులే
భువి నెందుం గలనేఁడు సత్యమును దుర్బోధంబ, యీనాఁడు స
త్కవియై పుట్టుటకూడ దోసమని వక్కాణింతుఁ గామేశ్వరీ. 129

మ॥ ధనికుల్ రిక్తులు పుత్రదారసహితుల్ తచ్ఛూన్యు లీరీతిగాఁ
గనుపట్టున్ బహుభేదముల్ ప్రజలలోఁ, గాసంతఁ సౌఖ్యంబు నో
చినవా రత్యల్పగ్యులు తల్లి! యింతటి సుదుశ్శీలాహి సంసార, మిం
దు ననున్ దింపితి నెమ్మనం బిటునటున్ దూఁగాడుఁ గామేశ్వరీ. 130

శా॥ ఈజన్మమ్మునసీదు దాస్య మది నా కెట్లెట్లొ సుంతబ్బె దే
వీ! జన్మాంతర పుణ్యలేశమున; నిం కీవచ్చుజన్మాన నీ
పూజార్హత్వము కొంత వృద్ధి యగుఁ దత్పూజార్హతంజేసి నా
పైజన్మంబున నేదయో పదవి సంప్రాప్తించుఁ గామేశ్వరీ. 131

*మ॥ పదవింగూరిచి చింత లేదు జననీ! పాదూద్వయిన్ మోయుటో!
సదనం బూడ్చుటో? యింకె దేనియు మహాసామ్రాజ్యమే, నాకు నే
గదమున్ లేని పదం బొసంగు మనియే కై మోడ్చి ప్రార్థింతు,నీ
యెదకు న్నచ్చిన నాకు నాపదవినే యీవమ్మ! కామేశ్వరీ. 132

• టిప్పణి: "ప్రాతిపదికగ్రహణే లింగవిశిష్టస్యాఽపి గ్రహణమ్" అనే వ్యాకరణశాస్త్ర పరిభాషవల్ల శివశబ్దమువల్లశివాశబ్దమునకుఁగూడా గ్రహణం కలుగుతుందని తెలుసుకోవలెను.

* టిప్పణి: నాపదవినే= కవీశ్వరత్వమునే.

మ॥ కలకాలమ్ముఁ గవిత్వపుం గలనమే కాంక్షింతుఁ దల్లి? దురా
శలు దుఃఖమ్ములచేటు, పెద్దపదవుల్ సాధింపఁగా నేర నా
కలమున్ గాగితమున్ సదా కవితనే కై సేయునట్టుల్ దయన్
గలయుం జూపుము వేఱొకండు వరముం గాంక్షింపఁ గామేశ్వరీ.133

శా॥ మూకాదుల్ సుకవుల్ భవన్నికటమున్ ముం దెప్పుడో చేరి వి
ద్యాకార్యమ్ములు చూచుచుందు రని నాకాలోచనల్ తట్టు నా
కీకవ్యగ్రిణులందు నొక్కపద మీ వీవచ్చు నంచు న్నితాం,
తైకానందుఁడ నౌచు నుందు హృదయమ్మం దేను గామేశ్వరీ.134

మ॥ "కవులే స్వర్గము మోక్షము న్నరకమున్ గల్పించి లోకానకున్,
జవిఁ జూపించిరి వారిభావనయె యీసర్వానకున్ మూల"మం,
చు వివేకుల్ మతికొందఱందు, రది విజ్ఞుల్ నమ్మ, రార్యుల్ మహా
కవు లాడం బని యే మసత్యములు, వక్కాణింపు కామేశ్వరీ.135

మ॥ జగమున్ "మిథ్య" యటంచుఁ జెప్పిన మనీషాశాలి శ్రీశంకరుం
డు గురుం డాయన సూత్రభాష్యమునయందుంగూడ స్వర్గాదిలో
కగతుల్ దెల్పె "నసత్య" మంచుఁ బలుకంగా శక్య మౌల్లా? బుధుల్
నిగమజ్ఞుల్ వచియించుమాట జననీ! నిక్కమ్ము కామేశ్వరీ. 136

మ॥ నధధాన్యమ్ములు ధన్యతాగరిమకున్ దార్కాణముల్ గావు మే
ల్వినయమ్ము న్నయము న్నిరోగతయు సద్విద్యాపటిష్ఠత్వముం
దనకుం దో డగునేని సంపదకు ధన్యత్వమ్ము చేకూరు నే
ననిశ మ్మిట్టిసిరిం గనుంగొని మదిన్ హర్షింతుఁ గామేశ్వరీ. 137

మ॥ "పరిపూర్ణంబుగ వ్యాధి తగ్గినది నావద్యాలచే" నంచు సం
బరముం బొందుచునుండ వ్యాధి మరలం బ్రత్యక్షమై నేఁడు ము
ష్కరతన్ జూపఁదొడంగె నీకరుణకే చాంచల్య మీరీతిగా,
దొరఁకొన్నన్ గతి యేమి? భక్తులకు నెందుం దెల్పు కామేశ్వరీ.138

శా॥ "వార్థక్యమ్మున మందుకన్నను భవద్వాత్సల్యమే రోగుల
న్నిర్ధూతామయులం బొనర్చు" ననుచు న్నే నెమ్మది న్నమ్మి నిన్,
బ్రార్థింపం దొరఁకొంటి, నాదుకవితాప్రఖ్యాతి లోకమ్ములో,
వ్యర్థమ్ముం బొనరింపకమ్మ! యని నే నర్థింతుఁ గామేశ్వరీ. 139

మ॥ భవదీయమ్మగు రూప మప్డపుడు స్వప్నమ్మందుఁ గన్పట్టు, నే
శివమో? వెంటనె కల్గి తీరు, శివరాశి న్నిన్ను ధ్యానించునీ
కవి కింతే ఫలితమ్మొ? యీజనిని సాక్షాత్కారభాగ్యమ్ము గ
ల్గి వినోదించుటకూడఁ గల్గెడినొ? తల్లీ! తెల్పు కామేశ్వరీ. 140

మ॥ పదిపండ్రెండు శరత్తు లాయె జననీ? పంచాక్షరీమంత్రమున్,
మదియం దేను జపింపఁబూని; మఱి తన్మంత్రమ్ము నీభర్తకున్,
గుదురైనప్డు తదర్థభాగమగు నీకుం గాకపో, దిర్వురున్
మదుపాస్యల్ మదిజ్ఞప్తియుంచుకొనుమమ్మా! నన్నుఁ గామేశ్వరీ. 141

మ॥ అది యేమో? వచియింపఁజాల మదుపాస్యత్వమ్ము మీదోయి కా
స్పదమై యున్నను నీవ స్వప్నమున సాక్షాత్కారముం జేసి య
భ్యుదయాదుల్ గలిగించుచుందు వలశంభుం డెన్నఁడుం గానరాఁ
డదయుండో? మఱి కాఁడొ? యాతఁడుపరప్రాప్యంబు కామేశ్వరీ. 142

శా॥ బంద ర్కారణ మస్మదీయమగు సంపత్ప్రాప్తి కిన్, దత్పురం
బందున్ వాస మొనర్చనేగుటకుముం దంబా! భవద్దర్శనా,
నందం బందఁగఁ జేసె స్వప్న, మదివర్ణ్యం, బెప్డు నే నట్టియా
నందంబుం గని యుండ నిక్కము సుమీ? నాతల్లి! కామేశ్వరీ 143

♦శా॥ మోకాల్బంటిగఁ బాలుఁగుంకుమయునేమో? ప్రోవుగానుండె సి
యాకారమ్ము విరాట్స్వరూపమున భూమ్యాకాశముల్ నిండె న
న్నాకారించి "మఱేఁడివాఁ"డని సహాధ్యాయిన్ గుఱిం జేసి నీ
వాకాంక్షించితి జ్ఞప్తి యున్నదియె? యీయంశమ్ము కామేశ్వరీ. 144

♦టిప్పణి; ఆకారించి=పిలిచి, (ఆకారణ, మాహ్వానం) అని కోశము

శా॥ రంగం బేమొ? వనంబు, వేళ యుదయారంభానకుం బ్రాంత,ము
ప్పొంగెన్ దేహము, గొన్నిపద్దెములచే భూషించితిం గాని జ్ఞ
ప్తిం గన్పట్టక పోయె మేల్కొనుపయిన్; దేవీ! శుభా లెన్నియే
నిం గల్గెన్ దరువాత, వ్యర్థమగునే? నీచూపు కామేశ్వరీ. 145

మ॥ కల నా కియ్యది నూజివీటినగరిం గన్పట్టె, నీస్వప్నపున్
ఫలితం బేఁ గనుఁగొంటి బందరుపురిన్ బహ్వబ్దముల్. నాకు నే
ఫల మెప్డబ్బిన సర్వ మియ్యది భవద్భవ్యాంఘ్రిరేణ్వర్చనా
ఫలితంబే యనుకొందు, మత్కృతముగా భావింపఁ గామేశ్వరీ. 146

మ॥ తెగుళ్లు ల్లోనగు చిక్కు లబ్బునెడ "నాత్మీయాఘు" మంచెంతు,నా
ర్తి గడుం దగ్గి సుఖంబు గల్గునెడ నీదివ్యాంఘ్రిరేణుస్మృతి
స్థగితం బంచుఁ దలంతు, నీదృశు ననుం దల్లీ! యెటుల్ జీవయా
త్ర గడన్ముట్ట నొనర్తొ? నీయదియ భారంబెల్లఁ గామేశ్వరీ. 147

మ॥ తృణముం జేయని నన్ను మేరువుగ నీదృగ్దీప్తి సంధించె, నిం
దణుమాత్రమ్మును లేదు సందియము; దుర్వ్యాధివ్యథాభార ము
ల్బణమై తోడయి వార్ధకమ్మునకు; నన్ వంచింపఁగాఁ జొచ్చె, వీ
క్షణమే కొంచెమొ?యూఁతఁ జేసి బలమున్ గల్పింపు కామేశ్వరీ 148

మ॥ మనవిం జేసెద నొక్కమాట వినుమా! మాహేశ్వరీ! వీఁడు రా
జును "తాతా" యని పిల్చు హేతువు భవచ్ఛుంభత్కృపాపూరభూ
ధనమే కాదె! అదే భవంబు తుదియౌదాఁకన్ గటాక్షించి వీఁ
డను నీసన్నిధిలో నొసంగు మెదియో! దాస్యంబు కామేశ్వరీ. 149

మ॥ తిరుగన్ వేయు కొలంది గ్రంథములు; నీదివ్యాంఘ్రిభక్తుల్ సుదు
స్తరసంసారసముద్ర మశ్రమముగా దాఁటన్ గలా రంచుఁ బూ
ర్వఋషిప్రోక్తము లెన్నియో కనుపడున్ వాక్యమ్ము; లేలాటిమ
హ్మరులు న్నీకృపగల్ల సత్త్వగుణమున్ గైకొంద్రు కామేశ్వరీ. 150

మ॥ "తమితప్పున్ గలుదాప్రియము ప్పితరమా తత్తన్మహోఘంబు గో
తమిస్రాసంబునఁ బోవు"నంచు మునిసిద్ధాంతమ్ము లెన్నెన్నొ గా
తమిమాహాత్మ్యమునందుఁ గన్పడు యథార్థం బెట్టిదో! నాకు బో
ధము గాకున్నది మానివాక్యము లబద్ధం బౌనె? కామేశ్వరీ. 151

మ॥ అగుచో గంగనుగూర్చి చెప్పవలెనే! ఆమీఁదఁ గావేరిలో
నగునేళ్లున్నవి వేసవే లఘునివార్యంబు ప్రవాహంబు; లే
వగఁ బాపంబులు నిల్చు? నెల్లెడ మహాభాగాత్మకం బయ్యెడిన్,
జగ; మిం కెందుకు నారకంబులప్రశంసల్ తల్లి! కామేశ్వరీ. 152

మ॥ భగవద్దర్శన మెల్లపాపములు వాపం జాలుఁ దీర్థస్థల
స్థగితుండై భగవంతుఁ డుండుట యథార్థం, బమ్మహాత్ముండు స
ర్వగుఁడే యయ్యును దీర్థ మెక్కుడు పవిత్రంబౌట సచ్చోటఁ బ్రీ
తి గడున్ జూపెడి నన్న నేమిటికి సందేహంబు కామేశ్వరీ. 153

శా॥ పాపం బం చొకఁడున్నచో నదియుఁ బాపం జాలువాఁ డుండు స
ర్వాపద్వారకమైన శక్తి యటఁ జెల్వారున్ ధ్రువం బింత నీ
వే పాపం బడఁగింతు, పాపములు మేమే చేతు మిట్లౌట ని,
న్నే పల్మాఱు నుతింతుఁ బద్యములఁ బై నేమైనఁ గామేశ్వరీ. 154

శా॥ పాపంబే పొనరింపకుండ భవముం బాటించువ్యక్తుల్ ధ్రువం
బేపట్లన్ గనరారు, నిన్నెఱుఁగుటే యేనోహరం, బిట్టులే
యేపెద్దల్ వచియింత్రు, భక్తగణ మాయామార్గమే పట్టె దు
ర్వ్యాపారుల్ పెడత్రోవలం బడుదు రన్యాయమ్ము కామేశ్వరీ. 155

మ॥ జనికిన్ హేతువు పుణ్యపాపములు; తత్సంపూర్తి యౌదాఁక దే
హనిబద్ధుండయి యుండి దేహి యెవియో యంహోహరంబుల్ పొన
ర్చునెడన్ రాఁదగుజన్మ ముత్తమముగా శోభిల్లు నిట్లే క్రమ
మ్ముగ నత్యుత్తమ జన్మముం గనఁగ నొప్పుం దల్లి! కామేశ్వరీ. 156

మ॥ సుతులం గూరిచియో? ననుంగుఱిచియో? స్తోత్రమ్ము నిన్నేను జే
సితిఁ దత్తత్ఫల మందఁగంటి నెపుడున్ శ్రీమద్భవత్పాదముల్
గతిగా నమ్మి చరించుచుంటి భయమే కానిమ్ము నీయందు ని
ల్పితిఁ జిత్తమ్ము; తరింపఁజేయుమి ననున్ భీ మాన్పి; కామేశ్వరీ. 157

మ॥ జనియే దుఃఖము, జాయ దుఃఖము, జరాసంప్రాప్తి దుఃఖమ్మొక
న్నను దుఃఖమ్మని పూర్తిగా నెఱిఁగియున్ సంసారమందున్ మునిం
గినవారే బుధులెల్లరున్; మునిఁగియుం గించిత్తు లోలో నెటో,
అనుతాపమ్ము వెలార్తు రేమి ఫల మంబా? దానఁ గామేశ్వరీ. 158

మ॥ నిరవద్యమ్మగు భక్తి గల్గిననరుల్ నేఁ డెక్కడో గాని చి
క్కరు, నాబోటులుకూడఁ జిక్కుట కడుం గష్టంబు; యీకాల మే,
దురితంబుం బొనరించి పుట్టినదియో! దోషాలవాలంబు; కు
మ్మరియావమ్మున లోహపాత్ర లెటు సంప్రాప్తించుఁ గామేశ్వరీ. 159

మ॥ ధనికుండై జనియించుకంటెను దరిద్రత్వమ్ముతోఁ బుట్టు టే
మనుజున్ మంచికిఁ దెచ్చు' భక్తి నిడు, సామాన్యంబుగా రిక్తులే
ఘనులున్ భక్తులు నౌదు, రాఢ్యు లలసుల్ గా సోమరుల్ గా జగ
మ్మున నిందన్ గనుచుండ్రు.ద్రవ్యపుగుణమ్ముంజూడు కామేశ్వరీ 160

శా॥ నాకున్ సంతతి గల్గునప్పటికె మాన్యంబుల్ మడుల్ ద్రవ్యము
న్నీకారుణ్య మొసంగె బల్ కొలఁదిగా నే; కుఱ్ఱ లీమాత్రకే
లోకజ్ఞానము లేనివాండ్రయి, రిఁకన్ లోకోత్తరైశ్వర్యవ
త్త్వాకానీకముఁ బట్టఁ బగ్గము లెటుల్ ప్రాప్తించుఁ గామేశ్వరీ.161

శా॥ పొత్తమ్ముల్ పఠియించియున్ గురుకులమ్ముం గొల్చియున్ లోకపున్
వృత్తాంతమ్ము లెఱింగి పల్గొనియు నింకెన్నేని మార్గమ్ములన్
వేత్తృత్వమ్ము గడింపఁగావలయు నంతేకాని "ఆగర్భశ్రీ"
మత్తల్ మత్తత చేటు వారిచదు వామాత్రంబ కామేశ్వరీ. 162

♦మ॥ పవలున్ రేయును నిన్ జపించుతపసుల్ పాలించుభాగ్యంబు త
క్కువ నోముల్ గలయన్నదాదుల కెటుల్ గోరంగ నోరాదు! నేఁ
గవి నౌచిత్య మెఱుంగుదున్, గవితయో? గానమ్మొ? నా కిచ్చి నీ
స్తవముం జేసెడివందిఁ జేయుటె మహౌదార్యంబు కామేశ్వరీ. 163

మ॥ సకలానర్థములున్ దపస్సుకతనం జక్కంబడున్, బూర్వ లే
సుకముం గాంచినఁ గష్టమూఁగినఁ దపస్సుం జేసియే; నాకు సం
తుకు లోకానకుఁగూడ మంగళములం గూర్పంగ నీనామ మో
పికమై నే జపియింతు; నన్నిటికి నీవే దిక్కు కామేశ్వరీ. 164

శా॥ సంసారం బనినంతనే భయముతో సంబంధ ముండున్, భయ
ధ్వంసం బెవ్వరి నాశ్రయించినను సంపన్నంబు గాఁబోద, యీ
హింసం బాపెడి దొక్కనీచరణమే, యిప్పట్ల నే నెంతో మీ
మాంసన్ జేసితి నిర్ణయించితినిజమ్మా! తల్లి! కామేశ్వరీ. 165

మ॥ ధనవంతుల్ గలరెందఱో? కలరు దాతల్ గూడ నవ్వారిలో,
ధన మీనేర్తురుగాని వా రితరబాధల్ మాన్పఁగా లేరు, నీ
వనినన్ సర్వవిధాల సంసృతికి సౌఖ్యంబుం బ్రసాదింతు వెం
తని వర్ణింతుఁ ద్వదీయపాదయుగమాహాత్మ్యంబు, కామేశ్వరీ. 166

మ॥ అనుభూతమ్ముగఁ జెప్పుమాట యిది, నే నాజన్మము న్మాతృభ
క్తిని నీపై భర ముంచి వర్తిలుట నీకే కాక లోకాన కె
ల్లను విస్పష్టము, నాకుఁ జేకుఱిన తల్లాభంబు నామానసం
బున నే నేమఱ, నాకు నీస్మరణమే మోక్షంబు కామేశ్వరీ. 167

మ॥ జనులన్ దైవతభక్తి చచ్చెఁ, గడు హెచ్చుం జొచ్చె నాస్తిక్య,మిం
దునకు న్నీకును సమ్మతంబె యనుచుందోఁచున్, ధృవం, బట్లు కా
దనుచో మాలలు మాదిగల్ గుడులయం దడ్డంకి లేకుండ దూ
రునెడం దల్పులు వీడునే? కలరె? ఆర్యుల్ నేఁడు కామేశ్వరీ. 168

•టిప్పణి: వంది—స్తోత్రపాఠకుఁడు.

♦శా॥ జాతిన్ మంత్రపుబల్మికల్మిని మురారాతిం బురారాతి ని
ల్లే తత్తద్భగవత్స్వరూపముగ మున్నే విజ్ఞులో చేసి, రి
ష్ఠాతత్త్వమ్ము నెఱింగిరో? యెఱుఁగరో? అంతేవసజ్జాతులన్
బూతుల్ గాఁ జొరఁబెట్టుచుండి, రిది యేపున్నెంబొ? కామేశ్వరీ. 169

మ॥ శివ వీవైతి, శివుండు నీపతి, భవత్సేవల్ సదా భక్తులన్
శివసంపన్నులఁ జేయు నం చెఱిఁగియే సేవించుచున్నాఁడ, నెం
త విపత్తేనియు మంచువోలె విరియున్ ద్వన్నామమున్ సంస్మరిం
పవరించున్ శుభముల్; నిజానుభవమున్, వాక్రుత్తుఁ గామేశ్వరీ. 170

శా॥ అంబా! సంతతి నాకొసంగు మని నిన్ యాచింపనే లేదు, సం
తుం బేర్మిన్ గరుణించి యిచ్చితివి, నిర్దుష్టాయురారోగ్యభా
గ్యంబౌనట్టు లనుగ్రహింపుమని యభ్యర్థింతు నాబొంది చి
ట్టంబుం గట్టుచునున్న, దీఁదు టతికష్టంబయ్యెఁ గామేశ్వరీ. 171

శా॥ నాయారోగ్యపు లోపముం గుఱిచియో! నాసంతు నారోగ్య వి
ద్యాయుర్భాగ్యములం గుఱించియొ? సదా ప్రార్థించుటే యయ్యె నం
బా! యీయాశ్రయ ముంటఁ జేసియసుమా? ఆపత్తులం దాఁటి యె
ట్లో యీసంసృతి నీఁదుచుంటి నని నేనూహింతుఁ గామేశ్వరీ. 172

మ॥ పులి యన్నన్ ఫణియన్న మృత్యు వనినన్ భూతంబటన్నన్ మదిన్
గలుగుంబో? భయ, మంత కెక్కుడుగనే కన్పట్టు "సంసార"మన్
పలుకున్ విన్న, నికేమి సేయుదు? నెటో బందన్ బద మ్మొంచితిన్
వెలికి న్నీదయ యుద్ధరింపవలె దేవీ? నన్నుఁ గామేశ్వరీ. 173

మ॥ తనురోగానకు మందు లుండినను నాత్మవ్యాధికిన్ మందు లే
దనుటల్ తెల్లము, రెంటినిం దొలఁచు నీయంఘ్రిద్వయీరేణు సే,
వన; "మీసంసృతి నింతకన్న సులభోపాయమ్ము లే" దంచు నే
ననుకొందు, న్ననుమన్నుపుందు, శరణం బర్థింతుఁ గామేశ్వరీ. 174

♦టిప్పణి॥ పూతుల్ గాఁ=పవిత్రులుగాన్, అంతేవసజ్జాతులన్=మాలమాదిగలను,

శా॥ స్త్రీచేతం బురుషుండు పూరుషునిచే స్త్రీయున్ సుఖార్థులై
యీచిక్కుం గొని తెచ్చుకొందు, రిది తాహెచ్చైను నానాఁట; వి
ద్యాచుంచుల్ జడులొక్కరూపయిట; నీతంటాకు భీతిల్లియున్
మూఁచూడన్ వెనుదీయరెవ్వరునహో? మోహంబు కామేశ్వరీ 175

మ॥ నిను సేవించుటతప్ప వేఱుగతి లేనేలేదు సంసారి, కెం
దును, సంసారమునందుఁ జిక్కులె కడుం దోఁచుంగదా? వానిని
ల్లను నీపాదరజోభరంబుడిపి యేలాగో? గృహిన్ సౌఖ్యవం
తునిగాఁ జేయు నిజానుభూతి వివరింతుం దల్లి! కామేశ్వరీ. 176

మ॥ నరుఁ డేదే నొనరించుఁగా "కదియిహానందానకే కా" దటం
చరయంగావలె నట్టులైనయెడఁ దద్వ్యాపారమెల్లన్ భవ
త్పరమే యై పరిణామ మందు సుఖముల్ ప్రాప్తించుఁ, బ్రాచీనసం
సరణం బెంత పరీక్ష చేసిన నిదేసారంబు కామేశ్వరీ. 177

శా॥ పిల్లల్ జెల్లలు గోడ్డుగోదయుఁ గడుం బెంపొందు సంసారమే
యుల్లాసం బొడఁగూర్చు, దానిపొలు పేయొచ్చెమ్ము లేకుండనో
తల్లీ? యారయ నెట్లు? నీదయవినా; తత్సంపదభ్యున్నతుల్
చెల్లు న్నీదయ గల్గువారికె సుఖశ్రీ నీఁగఁ, గామేశ్వరీ. 178

మ॥ సతిఁ జేపట్టిన సంతతింగనిన విశ్వం బేలినన్ వైదిక
వ్రతముల్ సల్పిన నిల్లుగట్టికొనినన్ ద్రవ్యమ్ము నార్జించినన్
బ్రతికార్యమ్మునకుం బరం బిహముతో వర్తించుఁ బ్రాచీనప
ద్ధతులన్; బ్రస్తుతకాలమందు నది మృగ్యం బయ్యెఁగామేశ్వరీ. 179

మ॥ "భగవన్నామజపమ్ముకన్నఁ దరణోపాయమ్ము లే"దంచునే
అనుపట్టుం జదు వెంతగాఁ జదివినన్; వ్యామోహ మద్దేవుఁ డం
తగ నాత్మస్తుతియందుఁ బొందుటకు సందర్భం బదేలాటిదో?
తెగ దస్మాదృశమందబుద్ధులకు నిర్దేశింపఁ గామేశ్వరీ. 180

శా॥ వేదాంతమ్ముల నెంతగాఁ దడవినన్ వేద్యమ్ము గన్పట్ట దే
వేదుల్ తత్త్వ మెఱింగిరో? నిజము దేవీ! నీకుఁదక్కంగ నే
వేదాంతజ్ఞులకే నగోచరమ యీవిశ్వంబు మాయామయం
బై దైవాఱెడి నిల్చె, క్రీడ యిది నీకౌఁ దల్లి! కామేశ్వరీ. 182

మ॥ మనముం గట్టిగఁ బట్టి ధ్యాన మొనరింపన్ స్వల్పకాలమ్ములోఁ
గవసా వేద్యమటందు రెక్కలిని, నిక్కంబే యగుంగాక మొ
వ్వనికి న్నీదయ లేక తాదృశమహాభాగ్యంబు చేకూరు! నా
కనుకంపన్ ఘటియింపు మట్టిమది ని న్నర్థింతుఁ గామేశ్వరీ. 183

శా॥ చూతుంజూతును బాల్య మాదిగ మనస్సు న్నీపయి న్నిల్ప, నా
చేఁ తేమాత్రముఁ గాక పోయె, నిపుడుం జిత్తమ్ము దుర్వాసనా
స్వాతంత్ర్యమ్ము వహించుఁ గాని భజియింపంబోదు ని, న్నెట్టి దీ
పాతిత్య మ్మడఁగింపు మమ్మరో! భవద్భక్తుండఁ గామేశ్వరీ. 184

శా॥ శృంగారమ్మున నిల్చె వీరమున నిల్చె న్నిల్చె నన్యత్రి; భ
క్తిం గాసంతయు నిల్వ దేమికతమో? దీక్షాపరత్వమ్ము; నీ
కంగీకారమె లేదొ? నాహృదయమే ఆలాటిదో? దీక్షకున్
భంగం బబ్బునిభంగి నాకుఁ గరుణింపన్ లేవె? కామేశ్వరీ. 185

మ॥ నియమం బుండక పోవుఁగాక మఱియు న్నిష్ఠాపరత్వమ్ము త
ద్దయు శూన్యం బగుఁగాక శౌచవిధియున్ దవ్వే యగుంగాక, ఆ
శయ మెల్లప్పుడుఁ దావకాంఘ్రియుగళీ సక్తంబుగా నుండున
ట్లయినం జేయఁగదమ్మ?యింతియు నినుం బ్రార్థింతుఁగామేశ్వరీ. 186

మ॥ తరణోపాయము లెన్ని యున్న భగవద్ధ్యానానకున్ లొచ్చు,పూ
ర్వఋషుల్ దీనఁ జరించి రేను గవివర్గస్థుండనై “నాఽనృషిః
కురుతే కావ్య” మనంగ నిక్కమును నై కొంతేని అవ్వారి వై
ఖరి నా కబ్బదె? నీదుదాస్య మది యూఁగా లేదు? కామేశ్వరీ. 187

శా॥ నూతం దోఁసెదు మున్గినంత వెస నెంతో పేర్మిఁ బైకెత్తె దే
యీఁత న్నేరని నన్ను; నెందనుక నీ విట్లాట సాఁగించె దో
మాతంగీ! యిఁక నెప్పుడమ్మ? పరిణామం బీవినోదాన కే
నేతంపున్ఘట మొక్కొ? భక్తుఁడను నన్నీడేర్పు కామేశ్వరీ. 188

మ॥ అనుకొన్నన్ మఱి లాభమే మిపుడు నే నా జన్మము న్నీదుభ
క్తిని బ్రేమించెడివాఁడ నయ్యి మరలన్ గేహాది రక్తుండనై
జననమ్మున్ వృథ సేసికొంటిని; భవిష్యజ్జన్మమేనిన్ విర
క్తినిధాన మ్మొనరింపుమమ్మ! నిను నేఁ గీర్తింతుఁ గామేశ్వరీ. 189

మ॥ పనికిన్ మాలినవార్ధకమ్ము ముదిరెం, బ్రారబ్ధకర్మక్షయ
మ్మునకై కాయము వేచియుండె,నిపుడేమో? నిన్ను ధ్యానింపఁబూ
నిన నేమా? నటులేని మానఁగ మెటో నీధ్యానముం జేయుచుం
టి, నరోగిన్ బొనరించి ధ్యానము నెటో నెగ్గింపు కామేశ్వరీ. 190

మ॥ ధనముం బెద్దగ గౌరవింతురు యథార్థజ్ఞానశూన్యుల్, విర
క్తిని దానిం దులఁదూఁచి చూచినయెడం దేలున్ యథార్థంబు,దే
నిని గైకొన్న మహేంద్రుఁడేని యలవానిం జూచి కంపించు దా
నిని వర్ణింపఁగ బ్రహ్మకేని దరమౌనే? తల్లి కామేశ్వరీ. 191

మ॥ ధన మార్జించెద మేడఁ గట్టెదను, లేదా? దారపుత్రాదులన్
గనకాలంకృతులం బొనర్చెద, నిఁకేకా! యెంతసేపున్ మనం
బున నజ్ఞుల్ పొనరించుధ్యాన, మది యేమో? కాని విజ్ఞానులౌ
ఘనులున్ దీనికి దాసులై చెడుటయే కన్పట్టుఁ గామేశ్వరీ. 192

శా॥ ఎన్నో నాధులు వ్యాధులుం గలిసి నావృద్ధత్వముం జుల్కఁగాఁ
జిన్నంబుచ్చఁ గడంగుచున్నవి, త్వదాశీఃపాత్రుఁడ న్నేను; నా
యౌన్నత్య మ్మఖిలమ్ము నీయడియ కాదా? దీనిఁ గాపాడఁగా
నిన్నే ప్రార్థనఁ జేతు, వేడ్కొని న్నే వేడఁ గామేశ్వరీ. 193

శా॥ చీకుం జింతయు లేనిమంచిబ్రదుకుం జేకూర్చి రక్షింపు మెం
తో కాలమ్మిఁక నుండఁబో, దిపుడెపో? తుందుడుక లెన్నెన్నియో,
నాకుం దోఁచుచునున్న, వెట్టులో నను న్నాకాధిరూఢుం బలె
స్వీకం జేర్పఁగదమ్మ? యొడ్డనకు, దేవీ! తల్లి కామేశ్వరీ. 194

మ॥ ఒకచిక్కా? మఱియెన్నిచిక్కులొ మదాయుస్థానమున్ జేరి న
న్నొకసక్కెమ్మ లొనర్పఁగాఁ దొడఁగె, నీదృగ్రక్షణమ్మున్న "నా
కొకలోపమ్మును గల్గఁబో దనుచు నే నూహించుకొంచుం జలిం
పక యిట్లుంటిని దల్లి? చల్లనకృపన్ వర్షింపు కామేశ్వరీ. 195

మ॥ బ్రతుకున్ దీర్ఘ మొనర్పు మంచు నిను నేఁ బ్రార్థింప, నున్నట్టిజీ
వితమున్ శ్లాఘ్యముగా ఘటింపు మనియే వేమాఱు కేల్మోడ్తు నేఁ
గృతకృత్యుండను, నాకు లోప మెదిగానీ లేశమున్ లేదు నీ
కతనన్ సంపద లెన్నియేనియును నేఁ గైకొంటిఁ గామేశ్వరీ. 196

మ॥ జననీ! యెంతని విన్నవింతును భవత్సంరక్షణ న్నేను బొం
దినసౌభాగ్యము; లోకమే యెఱుఁగు, నేదీనత్వమున్ లేనివా
నినిగా నన్ను ననుగ్రహించితివి, కానీ వృద్ధతంగూడ న
ట్లనుమోదించితివేనిఁ బూర్ణమగు ధన్యత్వంబు కామేశ్వరీ. 197

మ॥ జర రాఁబోఁగల దంచు నే నెఱిఁగియుం జర్చింపలే "దింతమ
స్త్రరమా" నంచగుఁ; గాక యిప్పుడయినం ద్వత్పాదపద్మంబు లా
దరువై యున్నవి, దీని నశ్రమముగా దాఁటంగ నే నేస్తు "స్టీ"
మరుతో సాగరమెట్టి దేని సుఖగమ్యం బంబ? కామేశ్వరీ. 198

శా॥ నీపై భక్తి జనించుటే తడవుకానీ భక్తి చేకూఱుచో,
నాపైనన్ జరగాని ఆమయము లోనౌ పీడలే గాని దూ
రాపాస్తమ్ము లటంచు నే నెఱిఁగియే ఆర్జించుకొన్నాఁడ నీ
ప్రాపు; న్నన్నిఁక నేమి చేసెడి జరాభారమ్ము కామేశ్వరీ. 199

మ॥ జర నాఁగా నొక ఘోర రాక్షసికి విశ్వఖ్యాతమౌ పేరు, త
చ్చరితం బెంతగ సంస్కరింపఁబడినన్ సౌమ్యమ్ముగా నుంట ద
బ్బర, అట్లయ్యును ద్వత్కృపాకలన నాపైఁ బూర్తిగా నించి ఆ
జర నాకుం బ్రతికూలగాని విధమున్ శాసింపు కామేశ్వరీ. 200

మ॥ పసికిన్ మాలినవార్ధకమ్ము ముదిరెం బ్రాణాలపై దీపి వో
యిన "దేహ్యానో! త్వదాజ్ఞ" యంచు మదిలో నేఁ జూచుచున్నాఁడనీ
మను వాస్థన్ జపియించుచుంటి, నను సన్మానింతువో? లేదో? ద
ర్శన మీఁగూడదె? స్వప్నమందయిన నేరంబేమి? కామేశ్వరీ. 201

మ॥ కలలో దర్శన మేమిలాభ మనుకోఁగా రాదు, సంసారమే
కల విజ్ఞానులదృష్టిలో; జనని! యేకార్యమ్ము నాలాటి జే
యిల సర్వమ్మును స్వప్నమే మఱియు సందీస్వప్న మొక్కండు; నా
కెలమిం గూర్పఁగదమ్మ! యెట్లయిన నేమీ! దేవి! కామేశ్వరీ. 202

మ॥ చిరకాలమ్మయి పోయె స్వప్నమున నీచిద్రూపముం జూచి, నా
కఱవుం దీఱఁగ దర్శనంబిడు మఘౌఘుంబుల్ పటాపంచలై
సురుఁగుంగావుత, దానఁజేసి హృదయక్షోభంబు దావవ్వగా
నరుగుంగావుత, నాదుజన్మమును ధన్యంబౌతఁ గామేశ్వరీ. 203

శా॥ నా కీవ్యాధి భరింపఁగాఁ దగినచందమ్మం గటాక్షించి యె
ట్లో కాలమ్మును నెట్టఁ జేయు, మిహామం దున్నష్ట నాకోర్కి యిం
తే కళ్యాణి? అనంతర మ్మదియుఁగానీ నీదు దాస్యంబు ము
న్నే కోరంబడె, దానికిం గవితకు న్నేస్తంబు కామేశ్వరీ. 204

మ॥ కవన మ్మొక్కటిదక్క నింక నెదియుం గాదమ్మ? నాచేఁత; నీ
సవిధమ్మందునఁ గాళిదాసముఖు లిచ్ఛామూర్తులై యుందు రం
చవలోకించితి భావవీథిఁ, దిరుపత్యాఖ్యుండు సందుండు, నన్
గవులందుం బనిగొన్న నిల్పి; యని నేఁ గైమోడ్తుఁ గామేశ్వరీ 205

మ॥ కవివర్గమ్మునఁ గాళిదాసుఁడు వినాఁగా నీదుప్రత్యక్షువై
భవమున్ జూచినవారు లేరు, మఱి స్వప్నమ్మందునో? నన్బలెన్
గవు లేకొందఱొ చూచియుందు,రదియుం గళ్యాణి!సామాన్యమా?
భవితవ్యంపువిభూతికిన్ గుఱుతుగా భాసిల్లుఁ గామేశ్వరీ. 206

•మ॥ అలలీలాశుకు నంతవానికిని స్వప్నావస్థలో దర్శనం
బులతోఁగాలముపుచ్చెఁగృష్ణుఁడనుచున్ బోధించుఁద త్కావ్య,మిం
కిల మాదృక్షులలెక్క యేమి; కలలోనే యాత నీదర్శనం
బెలమిన్ దానఁ గనంగలాఁడ,నటులే యీవమ్మ! కామేశ్వరీ. 207

మ॥ మదిఁ "బంచాక్షరి"తోడ వ్యాధివెత లామ్నాయించుచున్ జీవితం
బిది యెందాఁక భరింతు? నిప్పటికి నా కేలోపమున్ లేక యు
న్నది, యీపోణిమి నున్నయట్లె కృపతో నాజ్ఞన్ బ్రసాదించి నీ
పదభక్తాగ్రణులందుఁ జేర్చికొనఁగాఁ బ్రార్థింతుఁ గామేశ్వరీ. 208

మ॥ తనువా? చెప్పినయట్లుగా వినదు వార్ధక్యమ్మునం, దట్టులే
తనుజాదుల్ విన, రెంతవానికిని నీ దైన్యంబు తుల్యంబ యో
జననీ! దీనివిముక్తికిం దెరువు విజ్ఞానంబ, తద్వస్తు వే
ఘనులో నీపదపద్మభక్తికతనం గైకొందురు కామేశ్వరీ. 209

మ॥ ముదిమిం గోరిక లుండ వందు రది యేమో! కాని నామట్టుకున్
ముదిమిన్ సైతము కోరికల్ కనుపడున్ మోక్షేచ్ఛ యొక్కండు ని
ర్గదజీవిత్వ మొకండు సంతతికి సౌఖ్యం బబ్బు టొక్కండు, సం
పద నాసంతుకుఁ గల్గుటొక్కఁ డివి, యిమ్మా తల్లి! కామేశ్వరీ.210

మ॥ "ముదవేళన్ మది తప్పు" నందురు నిజమేమో? కాని నామట్టుకున్
మది చక్కంగనె యుండె దేహబలమే మందీకృతం బయ్యె నీ
పదభక్తిన్ గడియించి యింట నెటులో వర్తించుచున్నాఁడ డె
బ్బది దాఁదా నిపు, డేమిచేసెదవో? యీపై నన్నుఁగామేశ్వరీ.211

•"స్వప్నే దృష్ట స్తరుణతులసీభూషణో నీలమేఘః" అని కృష్ణకర్ణామృతము.

శా॥ ఏరీతిం బరికించి చూచిన సుఖం బేమాత్రమున్ లేని సం
సారమ్మందున సౌఖ్యముం గనెడియాశల్ భ్రాంతి; దుఃఖమ్ములో
నేరవ్వంతరయో? తగ్గి యున్న నదియే యెంచున్ "సుఖం"బంచు సం
సారాసక్తుఁడు, జ్ఞానికిం దెలియు నిస్సారంబు కామేశ్వరీ. 212

♦మ॥ తను వత్యంతము హేయ "మన్ననుడి తథ్యమ్మే యగుంగాక ము
క్తిని బొందన్వలె నన్న దానిఁ గొనియే తీరన్ వలెన్ ధర్మసా
ధనసామగ్రికి నాద్య మయ్యదియు కాదా? దాని కీవమ్మ? వెం
కన నీకుం గడు భక్తుఁడేనియు నరుగ్ణత్వంబు కామేశ్వరీ. 213

♦మ॥ గృహసంబంధము వీడి మానసమునన్ "హేగౌరి" "హేదేవి" యం
చహమున్ రేయియు నీదునామములు సన్న్యాసమ్మునం దుండి నే
రహి ధ్యానించుచుఁ గాలముంగడపఁగా రాగిల్లితిం గాని యి
"మ్మిహ" ధాత్వర్థకరోగ మప్పుడవి లేమిం జేసెఁ గామేశ్వరీ. 214

మ॥ అలసత్యవ్రతుఁ డాసుదర్శనుఁడు లోనా భక్తు లేమంత్రవి
ద్యల శాస్త్రోక్తముగా జపించిరి? గురుం డెవ్వారి కెవ్వండు నే
నలమార్గమ్మునె పట్టి నిన్ను మదిలో ధ్యానించెదన్, గాంచెదన్,
ఫలముంగూడ; నిను న్నుతించు టగునే! వ్యర్థంబు కామేశ్వరీ .215

శా॥ సారం బంతకు నంతకుం దఱిగెఁ గార్శ్య మ్మెచ్చె నిప్పట్ల నె
ట్లో రవ్వంత బలంబు నీవిడితి వేలోపమ్ము లేకుండఁగా
నేరోజుల్ దిగఁ ద్రొక్కుచుంటి, నిఁక నాయీయున్కి కేలాభ మం
బా! "రార"మ్మని దాస్యమందు నిలుపం బ్రార్థింతుఁ గామేశ్వరీ.216

మ॥ భగవత్సత్త్వకు నమ్మకుండెడి జనుల్ ప్రాణావశిష్టంబుగా
నగచాట్లం బఘునాదు దేహమును నాయం దున్న స్వాతంత్ర్యమున్

♦ టిప్పణి: శ్లో "శరీరమాద్యం ఖలు ధర్మసాధనమ్" అని కాళిదాసు.

♦టిప్పణి: మిహధాత్వర్థకరోగము=మేహరోగము (మిహ సేచనే అను ధాతువునుండి మేహ శబ్ద మేర్పడినదని తెలుసుకోవాలి)

దగఁ గన్గొందురయేని చట్టన యథార్థంబెల్ల విస్పష్టమా
నిగమజ్ఞానులసేవ సేయుపని లేనేలేదు కామేశ్వరీ. 217

మ॥ ఇది నాకెక్కడనుండి వచ్చె నెటులో యే లేతుఁ గూర్చెందు బ్రా
యుదుఁ బొత్తమ్ముఁ బఠింతు,సర్వమును నీయున్కిన్ మది న్నమ్మి నిన్
బదపద్యమ్ములతో నుతించుఫలమే, బాధింప నేమయ్యె? "నీ
గదమే న న్నిటు ధన్యుఁ జేసె"నని వక్కాణింతుఁ గామేశ్వరీ.218

మ॥ కడచున్ రాత్రి సుఖమ్ముగానె పగలే కష్టమ్ముగాఁ దోఁచు నే
విడుపో ఆర్తికిఁ గొంత నీ విడుటచే వేగింతుఁ గాలమ్ము, నె
ప్పుడుఁ బన్నుండుట కష్టమే అయిన నీపుణ్యాన నిట్లుంటి నీ
పడకన్వీడి చరించుశక్తి నిడఁగాఁ బ్రార్థింతుఁ గామేశ్వరీ. 219

♦శా॥ ఘోరారణ్యములం దపశ్చరణకై కూర్చున్న విజ్ఞానులు
న్నీరూపుం గనలేమియే కతలు వర్ణించున్ జడస్వాంతుఁడ
న్నీరూ పేఁ గననేర్తునే? కలను ము న్నేఁ గంటి నాపుట్టు వా
పై రంజిల్లెను నంత కిబ్బడిగ దీప్తం బొచుఁ గామేశ్వరీ. 220

మ॥ గురుసంబంధము ద్వాదశాధిపతి శుక్రుం డంది లగ్నమ్మునం
దు రహిం న్నిల్చె, గురుండు రాజ్యపతి,చంద్రుం డిర్వురం జూచెడిన్
బరిపూర్ణుం, డిటువంటిజాతకులు భవ్యం బిందునందుం బొరిం
బొరిఁ గాంచంగలరంచు శాస్త్ర మది తెల్పుంగాదె? కామేశ్వరీ.221

*మ॥ కుజరాహుల్ ఖలు లిర్వురుం గలిసి రక్రూరాత్ములా వీరితో,
ధ్వజుఁడో? చంద్రునితోడఁ గూడె,నిట "సంవాదమ్ము"చే మంచికే

• టిప్పణి: లగ్నం మిధునమనియు అందున్న గురుశుక్రులను సప్తమ స్థానమందున్న పూర్ణచంద్రుఁడు చూచుచున్నాఁడనియు నెఱుఁగఁదగు—

* టిప్పణి: ధ్వజుఁడు—కేతువు. సంవాదమ్ముచే — "సంవాదాత్ప్రామాణ్యమ్" అను జాతకశాస్త్రపరిభాషచే లగ్నమందున్న స్వతశ్శుభులైన గురుశుక్రులతో స్వతః పాపులైన కుజరాహువులు కలిసినను చంద్రుణ్ణి కేతువు కలిసినను మొత్తంశుభఫలానికే ప్రాధాన్యం కలదని తాత్పర్యం .(అనుభవంకూడా దీనికి వ్యతిరేకించినట్లులేదు)

విజయుం బబ్బెడిఁ జెడ్డకుం గలుగ దే వీక్షించితిన్ నాకు ని
ర్వ్యాజినుల్ పొందెడి సద్గతిం గృపను నీ వీవచ్చుఁ గామేశ్వరీ. 222

శా॥ ఆయీ కూడిక నాదు స్వర్గతి కనాయాసప్రయాణానకున్
సాయంబుం బొనరించి తీరుఁదను వీషన్మాత్రమున్ లోఁగకే
మేయార్యుల్ పర మేగి? రీనలఁత దా నేనోఁ ఉపహారార్థ మొ
కో? యేమో? భవదంతరంగ మెటు నేనూహింతుఁ గామేశ్వరీ. 223

శా॥ "ప్రారబ్ధం బనుభూతిఁదక్కఁ జెడ" దన్పల్కే మొ? సిద్ధాంతమే
యేమున్ దీనికి దాసులే, యిపుడు న న్నింకొక్క మార్గాన ని
న్నారాధించితి నంచుఁ బ్రోచునెడ శాస్త్రానర్థకత్వంబు "దు
ర్వారం బా" నని మిన్నకుంటివని నే భావింతుఁ గామేశ్వరీ. 224

మ॥ ఇపు డేమాత్రమొ కస్తి గూర్చినను నా కీమాత్రపున్ శక్తి దే
హపటుత్వ మ్మగుపట్టునట్టి భవదీయావాసముం జేర్చి నీ
కృపచూపింపఁగఁ గోరెదన్, ముదిమితో నెట్లెట్లొ వేగించుటల్
కృపణత్వానకె కాక యెందు కని నే నిట్లంటిఁ గామేశ్వరీ. 225

మ॥ కొడుకుల్ ప్రాజ్ఞులెయయ్యు వాండ్రుమఱినాకుంబ్రాజ్ఞులట్టుల్ కనం
బడ, రీచింత యొకందు మిక్కిలిగ నన్ బాధించెడిన్ నాకు నె
క్కుడుగా నాయువుఁ బెంచు టెందులకుఁ, జిక్కుల్ సర్వముం దప్పు నీ
కడకుం జేర్పుము తల్లి! దోషములు నిష్కాసించి; కామేశ్వరీ. 226

*శా॥ అప్రౌఢాత్మవివేకులౌ జనుల కాయాసార్థమే ఆయురా
ప్తిప్రాబల్యము, జ్ఞానవంతులకుఁ దద్ధీశక్తి నానాఁట ము
క్తిప్రాప్తిన్ గలిగించి సార్థక మగున్, గించిజ్జ్ఞుడం దల్లి! నే
నప్రాజ్ఞుండను నాకు నేమిటికి దీర్ఘాయుస్సు కామేశ్వరీ. 227

* టిప్పణి॥ శ్లో. అప్రౌఢాత్మవివేకానా మ్మాయు రాయాసకారణమ్ అపి జ్ఞాన
వ్వాసిద్ధం

మ॥ ఇతరవ్యాపృతి సర్వము న్విడిచి ని న్నేవేళ ధ్యానించుప
ద్ధతి నాకుం గరుణించెదేని యిదుమువమ్మా? దీర్ఘ మాయుస్సు, సం
స్మృతిగోష్ఠివినిబద్ధమౌ మనముతో నెన్నేండు లీలాగు జీ
వితముం బెంచిన నేమి లాభమగు! దేవీ తెల్పు కామేశ్వరీ. 228

శా॥ "ఓనామా"లను మాత్రమే యెఱుఁగు నేరో? వెట్జ్శంకల్ సమా
ధానం" బిమ్మని చేసినంతటనె తత్త్వంబు గుర్తింపకే
నీనామస్మరణంబు మాని వృథగా నే నందుకన్ బ్రొద్దుము
న్నానేరంబు క్షమించి భక్తి నిడి నన్ రక్షింపు కామేశ్వరీ. 229

మ॥ గురుకోటిస్థులె యన్నసత్యములతోఁ గొట్లాటకుం బిల్వ నీ
స్మరణంబుం దిగఁద్రోచి పత్రికలలో సత్యంబు స్థాపించువారిల్
పోరి వారియుం బుకొల్పకమ్మ? యెవరో? బొంకంగనేమయ్యె స
త్పురుషుల్ సత్యవిదుల్ గలారు నిజమున్ బోధింత్రు కామేశ్వరీ. 230

శా॥ నన్నుం బ్రాజ్ఞునిగాఁ దలంచు జను లున్నా రెందఱో? వారు నా
కన్నన్ మందులు; లోకమెల్ల నిటులే కన్పట్టు నిర్దుష్టమౌ
విన్నాణం బనఁ జాల మృగ్య మది యేవేదాంతులందేని యి
ప్డున్నట్లో; అలవారి కంకనిదియై యున్నట్లొ కామేశ్వరీ. 231

మ॥ ధనవంతుండగు గేస్తు నిన్ను మదిలో ధ్యానించుచో వస్తి కి
చ్చినదారిద్ర్యమ్మును గాలదోషము లెదం జీకాకు గావించు న
ట్లని దారిద్ర్యము సాధనం బనియు వ్యాహారింప నే నొప్పఁ బ్రా
గ్జనిసంస్కారమె ముఖ్యహేతు వని వక్కాణింతుఁ గామేశ్వరీ. 232

మ॥ జనకుండన్నృపమౌళి ప్రాగ్జనన సంస్కారమ్మునం గాదె? యే
మునులు న్నేరని తత్త్వరాజ్యమునకున్ మూర్ధాభిషేకంబు గై
కొనియెన్, నిస్పృహ యొక్కఁడే మనుజు విజ్ఞున్ జేయు నద్దానిఁ గై
కొనఁడేనిన్ జను నెంతటి క్షేత్రియను మోక్షం డంబు? కామేశ్వరీ. 233

♦శా॥ ఎంతో పున్నె మొసంగి కొన్నదిగదా? యీదేహమ నెన్నెక; కా
సంతేనిన్ జెడకున్నయప్డె కృతకృత్యత్వంబు గైకొంద్రు ధీ
మంతుల్ యోగులు; మమ్ముబోట్లువృథగామాంద్యమ్మునన్ బ్రుంగిదు
ర్దాంతాపారము సంసృతిం గనరు పారం బెప్డు కామేశ్వరీ. 234

మ॥ అరిషడ్వర్గమునందు లోభగుణ మత్యంతమ్ము దుష్టంబు; త
త్పరిభావం బది సర్వకాలము నరున్ బాధించుఁ, గామాదులో?
అరులే యయ్యు నొకొక్క-కాలమున నే ఆవేశముం జూపు, నీ
యరి స న్వీడునటుల్ పొనర్పుటకునై ప్రార్థింతుఁ గామేశ్వరీ. 235

మ॥ "చిరజీవిత్వము భాగ్య" మందు, రది తా సిద్ధించెఁ గా? కాకి; కే
పరమార్థంబు గడించె దాన నది; అంబా? తాదృశంబైన చోఁ
జిరజీవిత్వము మానవత్త్వమున కేసేమంబు చేకూర్చిన
ట్లరయ న్నెరరుగాక మోఅకులు భూతార్థంబు కామేశ్వరీ. 236

శా॥ ఆరోగ్యానకు లేదు లోప, మెటులో ఆహార మార్జించుకొన్
దారుల్ కొన్నిటి నేర్చు, బిడ్డలఁ గనున్ దారానుకూల్యాన సం
సారంబుం దగఁ జక్కఁబెట్టుకొను, సంసారింబలెం గాక; యిం
తే రూపింపఁగ దీర్ఘజీవితఫలం బేముండెఁ గామేశ్వరీ. 237

*శా॥ "ఏనాఁ డౌభవదాజ్ఞ" యం చిపుడు గా దే నప్డు ప్రాయంపుగా
లానన్ విన్నప మంపికొంటి, నెదియో లాభంబు నా కీవు చి
త్తానం జే యఁదలంచికాదె? మఱి యిందాఁకన్ విలంబించి, త
ద్దానిం జేసితి లోటు లేద యిఁక నే ధన్యుండఁ గామేశ్వరీ. 238

• టిప్పణి శ్లో బహునా పుణ్యపణ్యేన క్రీతేయం కాయనౌ స్త్వయా॥ అన్న శ్లోకతాత్పర్యం దీనిలో అనువదింపఁ బడింది

* టిప్పణి॥ మొట్టమొదట కామేశ్వరీశతకములో వున్న "ఏనాడౌభవదాజ్ఞ" ...నేపద్యం చూచుకోఁదగు.

మ॥ ఇటుపై నింకను నన్ను నిల్పుటది నీ కిష్టంబుగా నున్నచో
స్ఫుట మారోగ్యము నొసంగఁగావలయు నిచ్చో నీవు నా కిచ్చునం
తటియారోగ్యము చాల, దంబ యయినం దాఁ గోరకే యిచ్చునే?
యెటులైన న్ననుఁ ధన్యఁ జేయుపని నీదే తల్లి కామేశ్వరీ. 239

మ॥ ఎటులో భుక్తికి లేచి కాల్యముల కట్లే లేచి జీవించి యుం
డుటకన్నన్ భవదీయమా కరుణకున్ దుస్సాధ మేముండు? దు
ర్ఘటమే యైనను నీయనుగ్రహముచేఁ గైకొందుఁ గార్కశ్యవి
స్ఫుటమౌ కాయము, దీనిఁబాపుము జరాపూర్ణంబు కామేశ్వరీ. 240

శా॥ ఆయుర్దాయముకోసమై మిఱుకఁబో నంబా? యెటో శీఘ్రము మీ
కాయంబుం దృజియించు భాగ్యమునకే కాంక్షింతుఁ గైవల్యము
న్నే యాచింపను దుర్లభం బది, యెదో నీసన్నిధిం దాస్య మొం
డే యాసించెద నిమ్ము మాను మది నీయిష్టంబు కామేశ్వరీ. 241

శా॥ పోనీ నీవు వసించు క్షేత్రములలోఁ బూజారిగా నుండున
ట్లైనం జేయుము కాంచినో? మథురనో? అన్యత్రనో? దాన బ్రి
హ్మానందమ్మునుఁ బొంగి వచ్చుజనిలోనైన న్నినుం జేరు సో
పానమ్ముల్ సమకూర్చుకొందు నిను నేఁ బ్రార్థించి; కామేశ్వరీ. 242

శా॥ వృత్తుల్ పెక్కులు గల్గియుండిన నిన్నే వేళఁ బూజించు నా
వృత్తిం బోలవు, నింద్య మర్చకత యం చేవారో వాక్రుచ్చి, రే
వృత్తిం జూచిన దోస మందుఁ గననా, నీయర్చకత్వంబు సం
పత్తిన్ మోక్షము రెండు నిచ్చునని మద్భావంబు కామేశ్వరీ. 243

మ॥ పరమే కొన్ని యిహమ్మె కొన్ని యుభయమ్ముం బ్రసాదించు నీ
చరణారాధన; అట్టిదీనికొఱకే జన్మింతు సాధిక్ మహ
త్తరసౌభాగ్యనిధుల్ గదా! సుఖముగాఁ ద్వత్సేవ కావించి స్వ
ర్గరమం బొందక అర్చకుల్ చెడుట నేరం బమ్మ! కామేశ్వరీ. 244

మ॥ ఒకచో నేగఁ బనేమి? యర్చకుల, కేలయూ లేమి యైనన్ భవ
త్ప్రకటాంఘ్రిద్వయపూజకున్ వలయు తత్తత్పత్రపుష్పాది వ
స్తుకదంబంబును సేకరించుకొనుచున్ శుద్ధాత్ముఁడై నిన్నుఁ బూ
యుటే సేవించుట భక్తిముఖ్యము లిడుఁగాదా? తల్లి! కామేశ్వరీ. 245

మ॥ తనయంత న్నినుఁ గొల్వఁగన్న నితరుల్ "త న్నిందు" రంచేని నిక్క
దినము న్గొల్చెడియార్యకావ్యయమునందే పుట్టి పెంపొందఁ గాం
చినప్రాణిన్ సుకృతాత్ముఁగాఁ దలఁచు మచ్చిత్తంబు, నీపాదుకా
ర్చన మొప్పను లభించుఁగాక అది వ్యర్థం బౌనె? కామేశ్వరీ. 246

మ॥ ధనమున్ గొంచుఁ బరార్థమర్పనము నింద్యమ్మంచు శాస్త్రమ్ములా
డును గా, కిందుల కొప్పరా, దోసుల నెట్లో ప్రోచ్చుకై కొల్చు శె
వ్వనికో శక్యమె? నప్పురాదు మది? ఆ వాటున్ భవత్సేవయం
దొనరింపం గలవాఁడు ధన్యుఁ డన నొప్పో? తప్పొ? కామేశ్వరీ.247

మ॥ క్షమ నేవృత్తియుఁ జేయ కెవ్వనికి సంసారంబు దుస్సాధ, మా
శ్రమ మన్యత్రి నొసర్చుకన్న భవదర్చం జేయఁ జేకూరఁ "కీ
ర్థము స్వార్థమ్మును గూడివచ్చుట" గదా? తద్భాగ్యము న్గాంచి య
క్రమమార్గమ్ములు ద్రొక్కి జీవితము గర్హ్యం బంబ! కామేశ్వరీ.248

మ॥ ఫలము ల్లోసగు మంచివస్తువులు దేవప్రీతికై యుత్తమం
బులుగాఁ గైకొని ఆత్మసన్నిధికి భూపు ల్పిదలుంగూడ న
గ్గలపున్ భక్తిని దెచ్చి యిచ్చెదరు భాగ్యం బింతకన్నన్ మను
ష్యులలో నెవ్వని కున్న దర్చకుఁడు ధన్యుండమ్మ? కామేశ్వరీ. 249

* మ॥ ధర వాణిజ్యము లాభకారి యనుచుం దజ్జుల్ ప్రశంసింతు రం
దరయ న్నిత్యము సత్యహాని ప్రతివాక్యమ్మందుఁ గన్పట్టుటన్
బరమే కాక యిహమ్మకూడఁ జెడు, నంబా? నీదు పాదార్చనా
భరమే యుక్తము? వర్తకంబెవరమో; వాకుచ్చు కామేశ్వరీ.250

* టిప్పణి శ్లో॥ వాణిజ్యే వర్తతే లక్ష్మీ. స్తదర్ధం కృషికర్మణి. తదర్ధం రాజసేవాయాం భిక్షాయాం. నైవ నైవహి అని అభియుక్తవచనం.

♦ మ॥ "హాలవృత్తిన్ గయికొండ"మన్నను బహుప్రాయుల్ పశుల్ సేవ్యతా
స్థలముల్ గాఁ దగు టబ్బు, విప్రులకుఁ దద్వ్యాపార "మాపత్సమా
కలనీయం" బని చెప్పఁడే? మనువు; త్వత్కైంకర్యముం బోల నీ
యిలలో నొండొకవృత్తి యెయ్యెడల లేనేలేదు కామేశ్వరీ. 251

*మ॥ నృపసేవాపను లొందు కష్టములు వేఱె చెప్పఁగా నేల? బల్
త్రపఁ బుట్టించు స్మరించుమాత్ర "నసిధారాలేహన" మ్మంచు మున్
న్యపదేశింపరె? పండితుల్; సుఖము త్వత్పాదార్చకత్వంబె, యే
యపకారమ్మును లేదు దీనఁ; బరమా ప్రాప్తించుఁ గామేశ్వరీ. 252

మ॥ ఇఁక భిక్షాటనవృత్తి, దోస మొకఁడే నీవృత్తిలో లేద పొ
ట్టకు నష్టప్పటి కంతొ? యింతొ? సమకూడం గల్గు, నిద్దాన ని
ల్వకు సంపాదనగావు టబ్బ దిదియున్ భావత్కపాదాంబుజా
ర్చకువృత్తిన్ గడవంగ నేర దతినిస్స్వం బౌటఁ గామేశ్వరీ. 253

మ॥ కల వింకన్ బలువృత్తు, లెయ్యవియు నీకైంకర్యముం బోలు, స
ఫలవంతమ్మగు వృత్తి పాల్పడియుఁ బాపవ్యాపృతిన్ బోవుని
ష్ఫలులం జూచి విచార మందవలెనో? సంతోషముం బొందఁగా
వలెనో? యిం దెది యుక్తమో? నొడువుమంబా దేవి? కామేశ్వరీ 254

మ॥ ప్రతిబంధమ్మున నేని నీదగు సమర్చ న్నిత్యమున్ సల్పువాఁ
డతిధన్యాత్ముఁ డటన్న యానుడికి నంబా! వ్యాసముఖ్యుల్ మహా
యతు లాధారము, దేవి! నీపద మెటో లర్చించుచో పుణ్యాసం
గతి, అట్లబ్బియుఁ జేయకుండు టది దుఃఖప్రాప్తి కామేశ్వరీ. 255

• టిప్పణి: ఆపద్ధర్మతయా మనోశ్చ కృషిగోరక్షాదికం సమ్మతమ్ అని కుట్టికవి.

* టిప్పణి: రాజసేవా మనుష్యాణా మసిధారావలేహనమ్.

శా॥ అంతో? యింతయొ? నీదుభక్తుఁడను నేనై యుండి వార్ధక్యవి
క్రాంతిన్ దానికిఁ దోడు రోగభరసంక్రాంతిన్ గడున్ లోఁగితిన్
మంతు ల్లెక్కఁకుఁ దేక నన్ను నెటులో? మన్పంగఁ బ్రార్థింతు నిన్
జింతింపన్ సకలాఘముల్ సురుఁగుటే సిద్ధంబు కామేశ్వరీ. 256

మ॥ తఱ చీపీడ యొకండు దక్కఁన భవద్దాసుండనౌ నాకు నే
కలఁవున్ లేమి నిజంబు దీనికయునం గాతర్యమే కాని నీ
కరుణంజేసియొ? యేమొ? దుర్భరము చీకాకంత కల్పింప ది
త్తఱి వార్ధక్యము మీఱె "నెట్టు" లనుచుం దర్కింతుఁ గామేశ్వరీ.

♦మ॥ నినుఁ బ్రార్థింతు రదృష్టశాలు, "లలవా ర్నీరోగులై సర్వదా
ధనధాన్యాదుల దొప్పదోఁగుచు, సుసంతానాఢ్యులై దాతలై,
ఘనులై యుందు"రటంచు నే నెఱిఁగియే కైకొంటి "సంసార" మన్
నవధిం దాఁటఁగ నీదు "పాద" మనునావన్ దేవి! కామేశ్వరీ.258

మ॥ నిను ధ్యానించుచునుంటి నీపతి నెద న్నే నమ్మియే యుంటి స
న్నను బాధించుట మానదయ్యె రుజ అంతో యింతో; యాఁగాక నా
కు నుపాయంబు మఱొండు లేద యిహముం గూర్పం బరంబీఁగ నా
జనిసార్థక్యము పొందె నీస్మరణమే సాఁగింతుఁ గామేశ్వరీ. 259

మ॥ నిను సేవించిన నూరకున్న నొకటేనిన్ మానుకన్న న్నినున్
మనమందున్ స్మరియించుటే జనసరో? "మాంగళ్య మం చెంతుఁగా
వున జ్ఞానం బది యుండుదన్క నిను నేవో! పద్యముల్ గూర్చి ప్రా
ర్థనఁ గావించెద నీకు ప్రార్థనము వ్యర్థం బౌనె? కామేశ్వరీ. 260

మ॥ కదళీగర్భమువంటి సంసృతియెడం గాలూఁదు సంసారి ని
న్నెద నెప్పుడు స్మరియించుచుండవలె, నంతే కాని తానేమొ? సం
పదధీశుండ నటం చహంకృతిమెయిన్ వర్తింపఁగా రాదు, నీ
పదసేవన్ ఘటియించు నెట్టిదయినన్ భవ్యంబు కామేశ్వరీ. 261

• టిప్పణి: క॥ కరులు గలవారు విలసత్తరుణీసంభోగ నియతసామ్రాజ్యధురం
ధరత గలవారు నరవర పరిచితచరణులును నీమహత్త్వమున తల్లీ. అని దేవీభాగవతం—

మ॥ నవరాత్రిమ్ములు వచ్చుచున్నవవిగో? నాచేత నీయే డెటో
సవిశేషమ్ముగఁ గాకయున్న మహమున్ సాఁగింతువా? యింటనే
పువు లుండెన్ దళముల్ ఫలాన దొరకున్ బూజించుసామర్థ్య మి
క్కడి కెందుండి లభించు? నీదయవినాగాఁ దెల్పు కామేశ్వరీ. 262

మ॥ శయనంబే శరణంబుగాఁగ నెటులో చావాఁగి నన్నిల్పి తా
మయమున్ వెన్కకునెట్టి, జిహ్వయెడ సంభాషించుసామర్థ్య ముం
డియు వ్రాయంగల నేరుపుండియు వృథా నే నిట్లు పన్నుండునే?
పయనం బాఁగుటకుం బ్రయోజనము సంపాదింపు కామేశ్వరీ.263

మ॥ శివనామంబు జపించుకొంచు సుఖినై జీవించుకన్నన్ మఱొం
డవనిన్ గల్గునె! భాగ్య" మందువా? నిజం బాలాటిదే కాని నేఁ
బవలున్ రేయును శయ్యపైని వృథగాఁ బన్నుండ లేకుంటి, నో
శివదాత్రీ? మఱికొంత సుస్థితికి నాశీస్సిమ్ము కామేశ్వరీ. 264

మ॥ ఒక దబ్బెత్తును లేనినాతనువునం దోయమ్మ? నీ వుండి యో
పికమైఁ బద్దెము లిట్టు లల్లుటకునై ప్రేరేపుచున్నావు నేఁ
టికి నాపైఁ గలనీదు పేరిమిని గంటి న్నేను ధన్యుండ, నీ
దుకటాక్షం బిహమందుఁబోలెఁ బరమందున్ జూపు కామేశ్వరీ265

మ॥ కవితం జెప్పఁగఁ జేయుచుంటి విది భాగ్యంబే యగుంగాక న
న్నవమానింపఁ గడంగి బొందఁ బడి రేయూర్యుల్ వివాదాస, వా
రు వృథా "కోర్టు"ల వెంటఁ ద్రిప్పుటకు నారోపింప నున్నారు లే
నివి నేరంబులు, నీకు డాఁగునొకో? నానేరంబు కామేశ్వరీ. 266

శా॥ జ్ఞానం బావలివారి దెట్టిది యొ? నాజ్ఞానం బదేలాటిదో?
నే నీకు న్వివరింపనేల? యెఱుఁగు న్నీమానసంబే వృథా
గా నన్నుం గదలింపనేల? అటు న్యక్కారంబు కైకోఁగ నే
లా? నాపైఁ గవలేల? వారి; కిది నీ పాలింపు కామేశ్వరీ. 267

మ॥ "భజగోవిందము" చేసికొన్ దినములం బ్రారబ్ధకర్మాన నీ
విజయేచ్ఛాపరులైన పెద్దలయెడన్ విశ్రాంతి చూపించి నా
నిజము న్నొల్లడి చేయుత ప్పొకటి నానెత్తిం బడెన్, నిక్క మీ
రజముం బాపి యొసంగు సత్త్వమని నిన్ బ్రార్థింతుఁ గామేశ్వరీ. 268

మ॥ అల గుంటూర్కలహంబు సర్వమును నీ కఙ్కితం బిచ్చి యో
గ్యులు హర్షింపఁగఁ గట్టితిం గవిత; నీ వ్రాఁకొట్టియే యుంటి, వం
దు లవంబేని యసత్య మున్నదియె? వృద్ధుం డొక్కఁ డద్దానిపైఁ
గలిభీతి న్విడనాడి ఖండన మొదో కల్పించెఁ గామేశ్వరీ. 269

శా॥ నిన్నున్ సాక్షిగఁ జేసి వ్రాసితిని మన్నించెం బ్రపంచంబు దా
ని న్నేఁ డీసఁడు కల్ల యంచు మిగుల న్వ్యర్థయ్యు ఘోషించుఁ "ద
ప్పున్న న్నీ వెటు లూరకుంటి" వని ని న్నోయంబ? ప్రశ్నింతుఁ ది
క్కన్నం దాఁ డలఁదన్ని పుట్టెనఁట? అయ్యార్యుండు కామేశ్వరీ. 270

మ॥ చలికాలంబు చలిన్ బలెం గలి కలిన్ సాఁగించు దుర్మార్గపున్
బలిమిం బున్నెముఁ బాఁప, మంచనక స్వాంతం బెట్లొ వంచించి "యా
వల లోకం బొకఁ డున్న"దం చెఱుఁగ కేవారో యెదో వ్రాయ నా
కల మావైపున కేగ నీమతి తొలంగం దోఁచి; కామేశ్వరీ. 271

మ॥ ఎదియేసిన్ సహియింతుఁగాని యనృతం బే సైఁచి యూఁకొట్ట లే
నిది యస్మత్ప్రకృతిస్థమైన గుణ, మాయీహేతువుం జేసియే,
పది పొత్తమ్ములు నే నొర్పవలసెన్ వార్ధక్యమం దేసి వ
న్నిది వర్జించి సుఖింపనీ, దెఱుఁగవే? యీ వంబ? కామేశ్వరీ. 272

శా॥ "బో" నారోహణ చేసి దేవునెదుటన్ బుంఖానుపుంఖమ్ముగాఁ
"దా నేమానిసి యిట్టు లాడఁ" డనఁగన్ ధార్త్యమ్ముమైవక్రిమా
ర్గానన్ స్వార్థసమర్థనమ్మునకు వాక్ప్రామాణ్యమున్ వమ్ముగాఁ
గా నాట్య మ్మొనరించుకన్నఁ గలదే? కష్టమ్ము కామేశ్వరీ. 273

శా॥ "కోర"న్నా కటువంటి నైపుణిని, నీకుం దోఁచియే యిచ్చుచో
నేరం బెట్టిదొ? "కోర్టు" కేగి యచట న్నేఁ జేర్చికో నేర్తు ను
న్నా రీనాకును "నడ్వకేట్టులు" సఖుల్, నా కున్న సామగ్రి నీ
కారుణ్యం బది లేక వ్యర్థ మగుచుం గన్పట్టెఁ గామేశ్వరీ. 273

మ॥ తమశక్తిం బరశక్తిఁ జూచి కొనకే ధార్ష్ట్యమ్ము మై నన్నుఁ గ
య్యమ్ముకై చీరి పరాభవంబు గని యిష్టార్యేతరుల్ ద్రొక్కుమా
ర్గ మొకం డూఁతగ నూని "కోర్టు"న జయాకాంక్షం బ్రవర్తించున
క్రమ మీవేమని మందలింప వనుచుం బ్రశ్నింతుఁ గామేశ్వరీ.274

♦మ॥ జననీ! యే మనె నమ్మురారి, యెదియో? స్వల్పంపుఁ బాండిత్యముం
గని యల్లంతన "పెద్దకుండ కెసరుల్ కై సేయఁగా రా" దటం
చనెనో? లేదొ? వచింపు మమ్మ! ప్రిక్కృతం బాలోపమే "కోర్టు"కుం
బని కల్పించెడి లోక మెల్ల నగఁగాఁ బాధించుఁ గామేశ్వరీ. 275

శా॥ పాండిత్యంబున నిగ్గు తేల్చునది విద్వల్లోకమే కాని వే
ఱొం డేదిక్కును లేద, కోర్టున జయంబో? లేక అన్యంబొ యా
చుండున్, దీర్పులు చూచి పాండితి నెవా రూహింతు,రక్కున్నటుల్
గుండె న్నిండి ప్రపంచకమ్ము నగఁగాఁ "గోర్టు"కుఁ గామేశ్వరీ.276

మ॥ ఉరిశిక్షన్ విధియింపఁ బో దొకట నే నోడందినం "గోర్టు" క్షి
ర్ఘరుజాపీడితుఁ డట్టిశిక్షకును దాఁ గంపింపఁ, డిం కెందు కే
నరికిన్ భీ వడుటన్నఁ "గోర్టు" కడ కేలా? యేగఁగా నేర్తు సం
చుర కే కొంకుచునుంటి నేగఁ గలనేమో? చూడు కామేశ్వరీ.277

శా॥ వాదమ్మందున నోడిపోయి మఱి యావాదంపుఁ బూర్వోత్తర
ప్రాదుర్భూతిని దెల్పు పాత్రము "యశోభంగంబు గల్పించు" నం

♦ టిప్పణి: శ్లో॥ న శబ్దబ్రహ్మోత్థం పరిమళ మనాఘ్రాయ చ జనః కవీనాం గంభీరే వచసి గుణదోషౌ రచయతు, అని మురారి.

చేదో? వంకరత్రోవఁ బోనడఁపఁగా నెంతెంత యత్నించినం
బో దాపాత్త్రము; శాశ్వతంబయి కడుం బొల్పొందుఁగామేశ్వరీ.278

శా॥ అగ్గిన్ వైచినయంత బుగ్గియగు కావ్యా లుండుఁబో? కొన్ని, ఆ
తగ్గున్ జాతిది గాద యయ్యది; మహాదక్షాధ్వరంబందు నీ
వగ్గిన్ దూఁకితి, బుగ్గిగా నయితివే? ఆజాతి దాపాత్త్ర, మా
సి గ్గీలాటి ప్రియత్న మేరికిని వాసిం దేదు కామేశ్వరీ. 279

శా॥ "పంచాంగమ్ములు చింప రిక్కలు నశింపంబోవుగా? పండితుం
డెంచెన్ మంచిప్రయత్న మందులకుఁ "గో"ర్టే నెక్క నాపాత్త్రమే
మంచిన్ లేనిది యైనఁ బోవు బుధసమ్మాన్యంబె యాచో నిజో
దంచద్దీప్తుల నీనుచున్ వెలుఁగు నాతారంబు కామేశ్వరీ. 280

శా॥ ఓడా గెల్పును గల్గు వాదములలో నోడైనచోఁ గోర్టుకున్
బోఁ డేపండితుఁ, డింత కేను సరిగాఁ బోరాఁడుచోఁ గోర్టులో
గూడన్ గల్గద వాదికిన్ జయము; నేఁ "గో"ర్టెక్క లే నన్న యా
జాడన్ గన్గొని చేయు యుద్ధమిది కేశాకేశి కామేశ్వరీ. 281

మ॥ ఇల సర్వమ్ము జయించితిన్ మిగిలె నిం కీ "పిళ్ల" యొక్కండె వా
క్కలహమ్మందున వీని నాఁగుట యశక్యం బందుచేఁ "గోర్టు" లో
పల నిర్జింతు నటన్న నద్దియు నసంభావ్యంబ యీలాటి "కే
సు"లలోఁ దొంబదితొమ్మి దీచుక యెచచ్చున్నమ్ము కామేశ్వరీ.282

మ॥ అదిగా కెవ్వరి గెల్చె వాది? భవదీయాంతర్యమున్ దెల్పు మ
ద్దెద నే నిప్పు "డధాత్తువాద" మది యొండే చేఁతనా వాది "క
య్యాది యిప్పట్టున సాఁగ" దంచెటేఁగి "కో"ర్టాసించె నిక్కంబిదే
"తుద కబ్బుం దురకంబు నా వినమె? వృద్ధుల్ తల్లి! కామేశ్వరీ.283

మ॥ ప్రతివాక్యమ్మును "గోర్టు" కేగఁ దగునప్పాకమ్ములో నుంట నీ·
నుతికిన్ గోచర మల్లవాదినోడులన్; మచ్చిత్త మట్లేగ ద్దే

మతిమంతుండును మెచ్చఁబోని పథమంబా? యేల త్రొక్కన్ వలెన్
గతి "కో"ర్టాకొ? కలావివాదముల కేనాఁడేని కామేశ్వరీ. 284

మ॥ నను దూషించిన దూషణోక్తులకుఁ జిన్నల్ పెద్దలుంగూడ ము
క్కున వ్రేల్వెట్టుగ నెంత చింతిలిరొ నీకుం దల్లి? విస్పష్ట, మేఁ
జనుచోఁ "గోర్టు"కు నేమి యౌనొ? అది నీస్వాంతంబె యుంగున్ జనం
డని మాత్రిమ్మలపండితుం డెఱిఁగి "కో"ర్టాసించెఁగామేశ్వరీ 285

మ॥ నిను వ్యాధ్యత్యయ మాత్మఁగోరి సతము న్నే వేఁడుచుండంగఁ "గే
సున" కేగున్ రిపుఁ,డంచు విజ్ఞు లెవరో? సూచించి "రారార? యే
మని "కో" ర్టెక్కను నన్నుఁ దట్టి" యని నే నాశ్చర్యముం బొంది నీ
కు నెఱింగించితి,నీకు మించి కలదే? "కో" ర్టొండు కామేశ్వరీ.286

మ॥ అన్నృతం బాడఁగ వీలుగా దట "సిఫా" ర్సావంతయున్ గ్రాహ్యమున్
గొన సాఁగింపదు, లేనిపోని పరుషోక్తుల్ కూడ పుష్టిదె
ల్లను బైటం బడి తీరుఁ "ప్లీడరుల" వాగ్లావణ్య మేమాత్ర మం
దనుకూలింపదు "కోర్టు"నా నదియు కా కన్యంబె! కామేశ్వరీ. 287

మ॥ ఒకచోరుం డొక గేస్తుగేహమున నెన్నో శీర్షముల్ ద్రుంచె నం
దుకు సాక్ష్య మ్మొకకొంత యుండియును నిర్దోషత్వమే తేలి వా
నికి నేశిక్షయు లేక నిర్భయముగానే నేఁటి కున్నాఁడు "కో
ర్టు"కడం దేలెడి న్యాయ మిట్టిదిగ నుండుం దల్లి! కామేశ్వరీ. 288

మ॥ చదువుల్ కాల్చనె? బ్రాహ్మణాన్వయమునన్ జన్మింప నేమాయె? నీ
ముదురుం బ్రాయము "కోర్టు"పా లఘుముపా ల్మెచ్చట్లుగా నోళ్లలో
మొదలం బాలుగఁ గాయమున్ విడిచి యేమే లందనో? వాదవా
క్యాదనంబందున నోడి కోర్టుకడ కేగంజూచెఁ గామేశ్వరీ. 289

మ॥ తురకల్ గోవుల మాటు నెట్టుకొని హిందూరాజులన్. గెల్చి రం
దురు మాయుద్ధముగూడఁ బ్రస్తుత మచేతోఁ జన్ బరంబున్నయ

ట్లరయక రా, దది లేకయే కపటమే అగ్రాసనం బెక్కె రా
జ్యరమా పాలన మిచ్చె మ్లేచ్ఛుల కవార్యం బౌచుఁ గామేశ్వరీ. 290

*మ॥ మనువాదమ్ముల నొందుచెందినఘనుల్ "మోసాలకున్ మెట్ల వె
ట్టినయట్టుల్ వినరాదు గాని యెదియో టెంకాయ భూస్థాపితం
బును గావించి యెదో ఫలిచ్చినయటుల్ పూర్వేతిహాసమ్ములన్
వినమే; నేటికిఁగూడఁ దాదృశులయున్కిన్ వింపుఁ గామేశ్వరీ. 291

మ॥ ఒకవిద్వాంసున కోడి చేయునది తే కొండొక్క పిజ్ఞుండు దు
ర్వ్యాకలనస్వాంతు నొనర్చె శాబరముచే; వేఱొక్క విజ్ఞుండు కా
శికి దాదాపుననుండి వచ్చి నురలించెన్ దత్ప్రయోగంబు; కొం
కక యోడించిన పెద్ద లిట్టిపనులన్ గావింతురే కామేశ్వరీ. 292

మ॥ "అసలే లే విషి" యంచుఁ గొండ అనఁగా నాలింతు, లేకేమి? యు
క్తసమాచారము నిక్కమే, తలఁచు గానన్ రావు భ్రాంతాత్ములే
విషమంపున్ గడ మేని గట్టునెప సీపిభ్రాంతికిన్ లోఁగుచే
వసుధం గన్పడు మృగ్య మిద్దియిపుడీ ప్రాంతానఁ గామేశ్వరీ॥ 293

మ॥ ప్రకృతం బికళ చేఁతగాము నెవియో పాటిట్టి గ్రాహింతు హూ
రక "త" ప్పన్నను "దప్పుగా" దని యథార్థం బేను నీపాదసా
క్షికి లోనై కద? తెల్పితిన్ దుద కిదే క్లేశంబు కల్పించి కో
ష్టు"కుఁ బోఁగాఁ దగినంత పట్టుదల నారోపించెఁ గామేశ్వరీ. 294

♦ మ॥ తపముం జేసి రిపున్ వధింపఁగల సంతానంబు నెట్టెట్టులో
నృపుఁ డొక్కండు వరించె, వేఱొకఁడు తానే ఆజిలో నొక్కటన్
"రిపులం దోలెడిశక్తి వి" మ్మనుచుఁ గోరెన్, దీనికిం గారణం
బు పరీభావము అద్ది యెంతవఱకో పోనెట్టుఁ గామేశ్వరీ. 295

---

*టిప్పణి: టెంకాయ-ప్రయోగతంతు చేయువాళ్ళు కొబ్బరికాయ పాతి పెట్టుదు రని చెప్పుకొందురు.

♦టిప్పణి: ఈపద్యంలో ద్రుపదుణ్ణీన్నీ సైంధవుణ్ణీన్నీ జ్ఞప్తికిఁ దెచ్చుకోఁదగు,

మ॥ శవమా ద్రోణుని కంఠముం దునిమె నాత్మాస్త్రనిప్రేక్షింపు, తా
బవరానన్ మఱునాఁడ చచ్చి పడియెన్ బాధ్యపరితాపాన రెం
డవవాఁ, డెందుల కీతపంబు, లటులే యస్మత్ప్రియత్నంబు లు
న్నవి నేఁ, డీకృపి కెట్టిలాభమును గానన్ రాదు కామేశ్వరీ. 296

*మ॥ పరిశీలించుకొలంద భారతము సర్వం బిట్టి స్వాకారపుం
బరిణామం బగు రాముసత్కథకుఁ జెప్పంగాఁ బనేలేద "యీ
పరిణామం బసి, నైఁపలేరు పరిభావం బెవ్వ్యోడన్ శూరుఁ; వి
ర్తతి సూరుల్ సయిపంగ లే రనుట సిద్ధం బయ్యెఁ గామేశ్వరీ. 297

మ॥ అరిషడ్వర్గపు దాస్యమున్ సలుపునట్టైనన్ భవద్దాస్య మే
మఱి లే దింతయొ? అంతయో? మదిని సంభావించియే యుంటి శాం
కరి? నేఁ గాశికి నేగి వచ్చుట మొదల్ గా, దాస్యపున్ భాగ్యముం
గర మూహించితి, నేఁడు వృష్టదశనే కాదమ్మ! కామేశ్వరీ. 298

మ॥ పరవస్తుస్మరణం బెటులని యగుఁబో! "భద్రావహం" బన్నచో
సరియే నేనును నిష్ఠయున్ మఱియు నాచారమ్ములుం జక్కఁగా
జరుగంగావలె" నన్న నాయెడలఁ దత్సంపత్తి శూన్యమ్ము; శాం
కరి? నాకున్ శరణంబు నీచరణయుగ్మం బొండె కామేశ్వరీ. 299

♦శా॥ ఎన్నెన్నో పఠియించితిన్ మఱియు నెన్నెన్నో పరీక్షించితి
న్నిన్నుం గోరితిఁ దత్త్వముం దెలిసికో నే నెంచి; లాభించదే
దున్నం దెల్పుము సిన్వినాగఁ బర మొందెడోయమ్మ! ఆమ్నాయపుం
దెన్నుల్ పట్టఁగ లేదు మూఢ్యతులకున్ శ్రీశక్తి కామేశ్వరీ. 300

---

* టిప్పణి: భారతమునకు ద్రౌపదీ పరిభావమున్ను రామాయణానికి శూర్ప
ణఖా పరిభావమున్ను ముఖ్యహేతువు లని తాత్పర్యం.

♦ టిప్పణి శ్లో॥ శ్రుతిశ్చ భిన్నాః స్మృతయశ్చ భిన్నాః" అను శ్లోకార్థము
నెఱుఁగనగు.

మ॥ జనసం బంధంగ నేల? పుట్టి మరలం జానేల? చాకుంచు నం
చనుచో, మంచిది ఉట్టి గట్టికొని యుయ్యాలూఁగు నన్నొండ మే
పని సాధించుట కంద, మీసకలముం బ్రారబ్ధమాహాత్మ్య మం
చనకో మందువా? అంతియే తుదకు సిద్ధాంతమ్మె కామేశ్వరీ. 301

మ॥ హరి యిప్డెక్కడ నున్నవాఁడు? హరుఁ డేయధ్యక్షపీఠమ్మునం
బరిపాలించెడి! వీరు గాక మఱియాపై నీవు నున్నావుగా?
దురితాత్ముల్ చెలరేఁగ నేటికి? జగద్ద్రోహమ్ము నానాఁటికిన్
దఱచౌటేటికిఁ, దెల్పుమమ్మ? యిది యేధర్మంబొ? కామేశ్వరీ.302

శా॥ "చైనా"లోన "జపాను" సల్పెడి దురాచారమ్ము లేరాక్షసే
శానుల్ సల్పిరి, ఆపురాసురులు శిక్షాపాత్రులై వీరు స
న్మానింపం దగువారె? యిట్టి తఱియే? మౌనాన కోయమ్మ? "యే
మైనన్ సాక్షికినే" మటం "చనెద" వంచనొందుఁగామేశ్వరీ303

మ॥ హిమవంతమ్మున కెంతొ పైన యఁట? ఆయీయుద్ధ; మాబాలవృ
ద్ధముగా నూళ్ళుల కూళ్ళుఁ బట్టణములున్ దగ్ధమ్ముగా నీదృశా
క్రమమున్ జూచియు నీవు సైఁచెదవె? నేరంబేమి? చైనా" యెడన్
సమదృష్టిన్ గన కుంటి వంబ? యిది యాశ్చర్యంబు కామేశ్వరీ.304

*మ॥ కనుపట్టె న్నెపమొండు"నాఽస్తికులపైఁ గారుణ్యముం జూప,వం
చనుకొందున్, మును త్యాగరాయ లటులే అన్నాఁడు "కద్దన్నకీ
ర్తనలోనన్, "జయినా""జపాను" ననునీద్వంద్వమ్మునాఽస్తిక్యపున్
గనులే కావున నీకటాక్ష మట కేగంబోదు కామేశ్వరీ. 305

శా॥ "ఉన్నావీ" వని సంతసించుటకు నేనొక్క యుక్తు లుండున్ మఱిం
కెన్నో గన్పడు "నీవు లే" వనుట, కాయీరెంటిలో వేదపుం

---

* టిప్పణి॥ కద్దన్నవారికి కద్దు కద్దని మొఱలిడిన పెద్దల బుద్ధులు నేఁ దబద్ధ
మౌనె" అని త్యాగరాయలు గానం చేసె నని యెఱుఁగఁ దగు.

దెన్నం బట్టిన "నంటి" వన్నదియె సిద్ధించున్ దరింపంగ నీ
తెన్నేమంచి" దటంచుఁ బల్కుటకు సందేహింపఁ గామేశ్వరీ. 306

*శా॥ హిందూదేశము పూర్వ మాస్తికముగానే యుండె నిప్డిప్పు డా
చందమ్మెల్లను మార్పు చెందిన దురాచారమ్ము లెన్నెన్నియో?
సందర్భించె "వినాశకాల" మది యాసన్నంబుగాఁబోలు? ము
న్నుం దాస్తిక్యము సర్వశూన్య మనియేబోధించుఁ గామేశ్వరీ.307

మ॥ "తరణం" బం చొకఁ డుండెనేని తరణార్థం బున్నమార్గాలలో
స్మరణోపాయమె మంచి, దిందులకు నామ్నాయార్థవిజ్ఞానవి
స్ఫురణం బక్కఱ లేదు, మూర్ఖుఁడయినం బోనేయు నీత్రోవ నా
మరణంబున్ జనెనేని మోక్షపదసామ్రాజ్యంబు కామేశ్వరీ. 308

మ॥ "పరసౌఖ్యంబున" కంచు సోమరుల నేవ్యాపారమో చేసి పా
మరులంబెంపొనరించుఁ బెంచెు సిరిసంపాదించు లుబ్ధుండు వెం
బరగొట్టీతెగలోన నే నొకఁడ, నీవార్ధక్యమందేని దు
ర్భర మీమోహము నన్ను వీడ దది యేపాపంబొ? కామేశ్వరీ.309

శా॥ జ్ఞానం బున్నది కాల్పనే? పనుల కజ్ఞానుండనే యేను; న
జ్ఞానుండేనియుఁ గొన్నికార్యములలో నాకన్న సుజ్ఞాని; యీ
పైనేని న్నను జ్ఞానిఁజేసి భవముం బాలింపు మోయమ్మరో
నానేరమ్ములు లెక్కపెట్టఁ దరమానా! నీకుఁ గామేశ్వరీ. 310

మ॥ కొడుకుల్ సోమరు లేను సోమరిని రుగ్ణ్యాక్తుండనై యుంటి ని
న్నెడఁద న్నేఁడు స్మరించుకొందు మన నాయీఘోరసంసారపున్
బెడఁదల్ "పానకమందుఁ బుల్లల"వలెన్ బీడించు నేరీతిగాఁ
గడఁతున్ సంసృతి; నీకృపాకలనచేఁ గాకున్నఁ గామేశ్వరీ. 311

టిప్పణి శ్లో॥ వినాశకాలే విపరీతబుద్ధిః

శా॥ సంసారమ్మును జిక్కఁబెట్టుకొను సత్సంతానముం గన్నవి
ద్వాంసుల్ ధన్యులుగాక వార్ధకమునన్ దత్సంస్మృతిన్ మున్గువి
ద్వాంసుల్ ధన్యులె? తావకాంఘ్రియుగళీధ్యానానకున్ గ్రూరపున్
సంసారమ్మున కెంత యంతర మహో? చర్చింపఁ గామేశ్వరీ. 312

మ॥ ధనవంతుల్ దరియింప లోభగుణమే తా నష్టుగా నుండు ని
ర్ధనులం దుండెడిఁగాని దాన మది వ్యర్థం, బిక్కతానన్ విత్తీ
ర్ణి నెవండున్ దరియింపలేఁడు భవదంఘ్రిధ్యానమే ముక్తికిన్
జనఁగాఁ జిక్కనితోవ, అయ్యది మనస్సాధ్యంబు కామేశ్వరీ. 313

మ॥ మనమన్నన్ మఱిమర్కటం బదియెటుల్ మాదృగ్జనుల్ చెప్పువో
ప్పునఁ బోవున్; దనయిచ్ఛవచ్చినగతిన్ బోవున్ ఘనుల్ యోగిరా
డ్జనులే దానిని వంపఁజాల రమనస్కత్వంబు గైకొన్నయ
మ్మును లెష్టుండిరొ? నేఁడు లేరెటులొకో? మోక్షంబు? కామేశ్వరీ 314

మ॥ జననీ? నిన్ను స్మరించునట్టిపనికిన్ సంకల్పముం జేయునం
తనె చిత్తమ్మొకటి కేనియుం జను నెవో తర్కించు సంసారపుం
బనులంగూర్చి; భవిష్యదంశములు సంభావించి చింతించు దీ
నిని నిశ్చింతముఁ జేయ శక్యమగునేనిం దెల్పు కామేశ్వరీ. 315

♦మ॥ కొమరుల్ మువ్వురలోనఁ బెద్ద మిగులన్ గోపొక్కండవివ్వాని చం
దము సర్వమ్మును దాతపోలికిని, గన్పట్టున్ బరుల్ బంధు లిం
టిమనుష్యుల్ పరులల్లవాని, కిది యెంతేఁ జిక్కుగా నుండె నా
మము నీడా నలవాని నోము మనుచుం బ్రార్థింతుఁ గామేశ్వరీ. 316

మ॥ తనకుం దోఁప దొరుల్ వచించిన వినం దా నొల్లఁ డవ్వానికిన్
జననాఁ డొక్కసవర్ణుతోఁడఁ గలిగెన్ స్నేహంబు; వేశ్యాంగనా

♦టిప్పణి:—తాతపోలికి=తాతవలె (పితామహునివలె) మాతండ్రిగారివలెనే ఆమాయకు డనుట, దాతయనియు ధ్వని.

జనసాంగత్యమె దీనికన్న మెఱుఁగౌఁ జర్చింపఁగా; వాఁడు దు
ర్జనమూర్ధన్యుఁడు వీఁడమాయికుఁడెటుల్ సాధింతుఁ గామేశ్వరీ. 317

మ॥ చదువున్ సందెయుఁ గొంతఁ జెప్పితిని వాచాలుండుగాఁ డయ్యెఁగా
కెద ముగ్ధం బనరాదు తెల్వి గలదే యేకర్మమో? వానికిన్
గుదురున్ శుంఠలతోడ మైత్రి; వృథగాఁ గూర్చుండు నెల్లప్డు; డే
మిది" యన్నన్ బ్రతి చెప్పఁ డెట్లుడుగు నాకీచింత; కామేశ్వరీ. 318

మ॥ కనెనే? నన్నయభట్టు విజ్ఞులను; దిక్కన్ననియుం దాఁ గలా
ఖనులం గాంచినయట్లు వింటిమె? యెదో? గార్హస్థ్యపున్శోభ నం
దనులం గాంచుట; అంతెకాని తనవిద్యాబుద్ధులెల్లన్ స్వనం
దనులందున్ గనువారు మృగ్యులనియే నాయూహ; కామేశ్వరీ. 319

శా॥ గాలింపం గనుపట్టె బాణకవి; తత్కాదంబరిన్ దండితోఁ
బోలున్ వీఁ డనుసంతమంచిఫణితిన్ బూరించెఁ దత్పుత్రుఁ; డా
యీలక్ష్యంబొకఁ డేమిసేయుఁ, గవులం దెవ్వారికో? గాని యీ
శ్రీలాభంబు సుదుర్ఘటం బనుటయే సిద్ధంబు కామేశ్వరీ. 320

శా॥ నాయంతైనను గాకయున్న నెటులో? నాధాటియున్ గైతయున్
స్వాయత్తమ్ములుగాఁగ మధ్యముఁడు ప్రఖ్యాతుండు గాఁజొచ్చె నే
నీయావద్భర మత్తనూజుపయినే యెట్లుంచ నుంకింతు? నె
ట్లో యుంచం బ్రయతింతుఁబూనఁగలఁడేమో?చూడుకామేశ్వరీ. 321

మ॥ అవధానమ్మనయందుఁ బోలెఁ గవనమ్మందుంబలెన్ సంస్కృతిన్
దవులంబాఱు తనూజులన్ గనుకవుల్ ధన్యుల్; కవిత్వాదులం
దవధానంబు గడించుమాత్రఁ బితృభారాక్రాంతి శాంతింప ద
క్కవి తా నెట్లు తపించు నిన్గుఱిచి; వక్కాణింపు కామేశ్వరీ. 322

---

* టిప్పణి॥ శ్లో॥ ఆర్యం య మర్చతి గృహేగృహయేవ లోకః॥ అనే ఉత్తర కాదంబరీశ్లోకం చూడనగు

శా॥ సూత్రప్రాయము నాప్రవర్తనము, హెచ్చుందగ్గు లెప్పట్ల నే
మాత్రమ్ముం బడకుండు నే సభలలో మాటాడుచో వ్రాయుచో,
శత్రుల్ సైతము దీని కొప్పుదురు, నన్ సంతుష్టుఁ గావించునే?
పుత్రుం డెం తవధానియైన నగుతంబో? తల్లి! కామేశ్వరీ. 323

*మ॥ ఎవడు న్నచ్చని నాకుఁ బుత్రకుఁడు తా నేరీతి నచ్చున్ "దనూ
భవుఁ" డం చందువో? అట్టిపక్షమది నావంశాననే లేదు, నిన్
బువులం బూజ యొనర్చినందు కెటులో పూరించి తీమాత్రపుం
గవినే నిన్ సుతు నిచ్చి కోర్కెని; నమస్కారమ్ము కామేశ్వరీ. 324

శా॥ పాపంబో మఱి పుణ్యమో నుడివెదన్ "బ్లాట్ఫార" మందెక్కి నే
నేఫుంతం బడిపోదునో? మొదట నా కేకొంచెమున్ దోఁప, దె
ట్లో పోదున్ సభ నిస్తరంగజల మట్లుండున్ భవత్పాదపూ
జాపారమ్యము నాకొసంగె, నిది నాసత్త్వంబె? కామేశ్వరీ. 325

శా॥ నాకు న్నీ విడినట్టి వాక్యరచనానైపుణ్యమున్ యుక్తిసం
ధాకౌశల్యము నాతనూభవులలోనంగాని శిష్యాదులం
దే కానీ కనరావ యిప్పటికి, నే వృద్ధత్వమున్ గంటి నా
పాకం బింతటితోడఁ బోఁదగమి నాపాదింపు కామేశ్వరీ. 326

శా॥ నారీతిం జదువు న్మదాత్మజులలోనన్ మధ్యవాఁ, డెందఱో
"నారీతిం బఠియించు నేరుపరు లున్నా" రంచు నేవిందు, నే
నేరాగానఁ బఠింతు దాని కొకపేరే లే, దదే రాగమున్
జేరంబో, దట నెన్నియో? కలియు వచ్చిరాక, కామేశ్వరీ. 327

శా॥ "శ్రీరాగం" బని "కాదు కా దిదియగున్ రేగుప్తి"యంచున్ మతే
దో! రాగంబసి, యేదియో తెలియ దెంతోస్వాద్య మద్దాని కెం

* టిప్పణి॥ సీ॥ ఒరులు నచ్చని నాదుగరువంబు పదళింపఁ జాలె నెవ్వని మనీషాబలంబు॥ అనే నానారాజసందర్శనం చూడఁదగు.

తో! రాగిల్లు మనంబు పేరు సరిగా నూహింపరా దండ్రు నే
నేరాగానఁ బఠింతునో? యెఱుఁగు దీవే దానిఁ, గామేశ్వరీ॥ 328

శా॥ ఏదో; నీదయ నా కొసంగె నది, తానేరాగమో, దానిలో?
నేదో యున్నది హాయిమాత్రె, మది సన్నో కాదు విన్నట్టి యే
నాదజ్ఞానినిగూడ సంతసములోన న్ముంచు, సంగీతమా?
కా, దింకొక్కటి కాదు, వేఱొకటియుం గాదమ్మ! కామేశ్వరీ. 329

మ॥ గురుశుశ్రూషకుఁ గొన్ని నైపుణులు లోఁగున్ యుక్తిచాతుర్యను
స్వరనైపుణ్యము లేరికేనియు జనుస్సంపాద్యముల్, పూర్వపు
ణ్యరసాపాద్యము, లింత నీ వెఱుఁగవే? నాతల్లి! నీసేవయే
స్వరమాధుర్యము నా కొసంగె నిది నాసత్యంబె? కామేశ్వరీ. 330

మ॥ ధర లే రెండఱు గాయకోత్తములు? తత్తచ్ఛిష్యు లాబాల్యమున్
గురుశుశ్రూష యొనర్చి నేర్చినవి, నాకో? లేదు శుశ్రూష "శం
కరుఁ"డం చుండెడివాఁడు, బాల్యమునఁ దద్గాత్రంబు నే వింటి, నె
వ్వారికిం దద్గళమాధురీమహిమ శ్రావ్యం బెంతో? కామేశ్వరీ॥ 331

*మ॥మఱి యింకొక్కనిగూడ నే నెఱుఁగుదున్, మద్బాల్యమం దొక్కదా
సరి శ్రీ"కృష్ణకలాప"మం దెదియొ? వేషం బూని నర్తించువాఁ
డర లే? తద్గళనాదమందలి సుఖం బాత్మైకవేద్యంబు నా
మరణంబున్ మఱువంగరానిది జగన్మాన్యంబుఁ గామేశ్వరీ. 332

శా॥ ఆయీ వ్యక్తులు రెండుగూఁడను స్వయంవ్యక్తుల్మలే గాని యీ
దోయిన్ శంకరుఁ డన్మదీయుకులుఁ డెంతో? కొంత తంజావురిన్
బ్రాయంబుం గడపెన్, మఱొక్కఁడుఁడో? పారంపర్యతః ప్రాప్తమా
సాయీ వేసవృత్తిదక్క నెఱుఁగం డన్యంబు కామేశ్వరీ. 333

* టిప్పణి॥ ఈదాసరిపేరు వీరాస్వామి. ఇతఁడు జలక్రీడలలో మొదట యశోదగానూ పిమ్మట గోపకగానూ వచ్చేవాఁడు గోపకగాత్రం వినితీరాలి.

శా॥ నీ వీయన్ వలె గీతిగాని కవితానిష్ఠాపరత్వమ్ముగా
నీ వేఱొక్కటిగాని, దాన సఫలం దేశాధిపత్యంపు సు
శ్రీవాల్లభ్యము గైకొనన్ వలయు, వారిన్ వీరి సేవించి వి
ద్యావంతుం డగుఁగాక రంజకతకున్ దాదవ్వు కామేశ్వరీ. 334

శా॥ అమ్మా? డెబ్బదికొండు తక్కువగు(69)ప్రాయమ్మందు నేనుంటి గొం
చె మ్మేనిన్ దనుశక్తి లే దిపుడు నాచేఁ జక్కఁగా నీవు ప
ద్యమ్ముల్ పాడఁగఁ జేయుచుంటి విని శ్రోతల్ సంతస మ్మందఁ, బు
ణ్యమ్మో? నీదయయో? వచింపఁ దరమౌనా? తల్లి! కామేశ్వరీ. 335

శా॥ ఈపుణ్యానకు సంతసింపుదునొ? యిం కేనెందుకుం గా కిటుల్
కౌపీనమ్ము ధరించి యింట నెటులో కాలమ్ము వోనెట్టుచున్
గూపస్థంబగు కూర్మమున్ బలె నోరుల్ "కో"ర్టన్న భీ చెందునా
యీపాపానకుఁ జింత నొందుదునొ? యీవే చెప్పు కామేశ్వరీ. 336

శా॥ యావద్గుంటురిసీమ యేకమయి న న్నానాఁడు వంచింపఁ బోఁ
గా వేఱొక్కని సాయముం గొనకయే కాలూఁది ధైర్యమ్ము మై
నాపీటన్ బోరిఁ బీఁటవెట్టుకొను టాద్యంతమ్ము సర్వమ్ము నో
దేవి! నీవ యెఱుంగు, దెందరిగె నాథీ నేఁడు, కామేశ్వరీ. 337

*శా॥ సాకేతాధిపుతో సనెన్ ముని "అవస్థాపూజ్యతే రామ" యం
చాకాలమ్మున; నాకుజుం డదియుఁ గావ్యస్థమ్ము గావించె నీ
లోకంబెల్లను దాని వాకొనెడి నాలోచింప నాయొక్కమా
టే కావ్యార్థము సర్వముం దెలిపె నం చేనెంతుఁ గామేశ్వరీ. 338

మ॥ అలనాఁ డర్జునుఁ డట్లు దొంగలకు లోనై యూరకుండెంగదా?
బల మప్పార్థుని దేడ కేగె శివునిం బ్రార్థించి కైకొన్నన

---

* టిప్పణి॥ సాకేతాధిపుతోన్=రామునితోఁ, నాకుజుండు=వాల్మీకి. ముని=భరద్వాజుఁడు, శ్లో॥ వామలూరుశ్చ నాకుశ్చ॥ అని కోశం

త్ఫల మప్పాళుపతంపుఁజేవ యది యేపాతాళముం జేరె? ని
ష్ఫలమే సర్వ; మవస్థయే సకలమున్ సాధించుఁ గామేశ్వరీ. 339

మ॥ అవురా! "కో"ర్టనినంత భీ వచునె? వెంక, న్నందులోనన్ జయం
బవలీలన్ సమకూర్చఁగాఁ దగిన దివ్యంబైన పాత్రానకా?
శివ? యెంతకక్కజ, మీతఁ డెల్లపుడు నిన్ సేవించుటే భీ నిటుల్
దవులంజేసెనొ? స్త్రీస్వభావ మదియేలా తప్పుఁ గామేశ్వరీ. 340

మ॥ శివునే కొల్చెడివాడనేని యిటు నేఁ జేకొందునే? భీతి; "కో"
ర్టువుఁగా కయ్యది వేఱొకండె యగుఁగా, కావంతయున్ జేవ లే
దవుఁగా, కింతకు స్త్రీస్వభావ మది నా కభ్యస్తమై భీ మదిన్
దవులం జేసెను "గోర్టు" కేగుటకుఁ, దథ్యం బింత కామేశ్వరీ. 341

శా॥ విద్యావాదము "కోర్టు" కేగు టది సంవిత్ప్రాధికిన్ లో టటం
చుద్యోగింప నటందునో! స్వయముగా నుద్యోగియౌ టొప్ప, ద
న్యోద్యోగ్యానకుఁ గాఁగనేగుటది తా నొప్పంగదా? భీతి కే
సద్యోఽవస్థనుబట్టి లోఁగితి, నిదే సత్యమ్ము కామేశ్వరీ. 342

మ॥ "కపటం బెందునుగూడఁగూడ" దనువెంకం డోతువుంబోలెఁ బా
లుపయోగించిన లాభమేమి? నిజ మెట్లో లోక మూహింపదే?
అపథానన్ యశమున్ గడించుటకునై యత్నించుకన్నన్ గడున్
సుపథానం గొనుదుర్యశంబె తుదకున్ శోభించుఁ గామేశ్వరీ॥ 343

శా॥ ఏరోగమ్మును లేక దేహబలమున్ పుష్టమ్ముగా నున్ననాఁ
డే రా నిమ్మిటువంటి వ్యర్థవిషయం, బే నందుకున్ మొగ్గఁగా
నేరన్, గీర్తి కళంకితం బగునె? యీనేరాన, నిందూదయ
శ్రీ రాజిల్లెడి క్షీరసాగరము నాఁ జెల్వారుఁ గామేశ్వరీ. 344

శా॥ ఈవే చెప్పుము కీర్తిఁ గోరుమనుజుం డేవ్యాజమో! పొల్పి త
న్నే వారో! అపథాన దింపుటకునై యెంతెంతో యత్నించుచో

నావైపే గమి యుక్తమో? అరుగుటే యర్హంబొ? సత్కీర్తి "జ
టక్కావాలా" లోకా? చెప్పికోఁదగిన వాటాదార్లు కామేశ్వరీ. 345

మ॥ "ఎవ రెట్లుండిన నొడ్లకే" మనెడివారే కాని "భూపాలురున్
గవులున్ వీరు చరిత్రపుంబురుషులే కాఁబట్టి సత్యంబు వ్రా
యవలెన్ వీరలవ్రాయుచప్పు" డనుచుం దర్కించువార్మృగ్యు లౌ
రవురా? నేఁటిప్రపంచనాగరిక సౌహార్దంబు కామేశ్వరీ. 346

శా॥ వ్యక్తిద్వేష ముఖంబు వెట్టుకొని చావన్ జేయువారౌవేళ న
వ్యక్తుల్ వోలె జగంబునవ్వఁటకునై పాలౌచు దుష్కల్పనా
సక్తిన్ "గొట్టుల"వెంట సత్కవి యశస్సంపత్తికై యేగు నా
రక్తిన్ గాంచి ముదంబు గాంచెడినె? ఆర్యశ్రేణి కామేశ్వరీ. 347

మ॥ చలపాదించుటయున్ ఋతేతరవచోజల్పాకతాస్ఫూర్తియున్
గలవా రన్నయశమ్ము దీనఁ గలుగుంగా, కంతియేకాని "వి
జ్ఞులు విద్వాంసులు శాంతిదాంతియుతులున్ సుశ్లోకు, లన్నట్టి య
ప్పలు కేనోటను రాద యెందుకువృథా పంతంబు కామేశ్వరీ. 348

మ॥ నను "విద్వత్కవి" యంచు నీ వననిచో నాశక్తిఁజూపింతుఁ గొ
ట్టునఁ గన్గొందువు నాప్రతాప మనుచున్ రోషించి గర్జించు యె
వ్వనికి న్నచ్చెడిఁ, గీర్తికిట్టిపథ మేప్రాజ్ఞుండు మున్ ద్రొక్కెఁ? ని
ప్పని యేనాఁడును మాననీయమని నే భావింపఁ గామేశ్వరీ. 349

మ॥ చదువుల్ నేరని మూర్ఖపుంజనుల పజ్జన్ జేరియే నేఁటికిన్
బ్రదుకున్ సత్యము; సర్వభూస్థలిని విద్వత్తాప్రచారంపుసం
పద సొంపారిన సత్యదేవత బలిత్వమ్మువల్లభేజ్జిహ్వాయం
దొడుగంగావలె నంచుఁ దోఁచెడిని నాకోయమ్మ కామేశ్వరీ. 350

మ॥ అతివిజ్ఞత్వము గల్గు ప్లీడరులతో నడ్డప్పు భాషింతుఁ ద
చ్చతురత్వమ్మొద కక్షజంబు గొలుపున్ సత్యమ్మసత్యమ్ము త

న్మతమం దున్నటులే కనంబడదు ప్రజ్ఞాప్రాభవ మ్మెక్కటే
శ్రుతమౌ వారివచఃప్రసంగము నెడన్ శోచ్యంబు కామేశ్వరీ. 350

మ॥ ఎవఁ డాత్మన్ గికురింప నేర్చు నలవాఁడేతప్ప వేఱొక్కఁ డ
క్కవి కాత్రోవలు నచ్చు, వట్టికవితా-ధార్ష్యమ్ము నవ్వారలో?
అవలీలన్ బడగొంటి వైచెదరు, సత్యాసత్యనిర్ధారణ
ప్రవణుల్ "కోర్టు"కు నేగరాదనియె నే భావింతుఁ గామేశ్వరీ. 351

శా॥ ఈనీతుల్ గుఱిపించు నీ వెపుడుఁగాని "కోర్టుబో" నెక్కవో?
ఆనాఁడాడవొ? సూనృతేతరము" లంచంబా? నను౯ దూఱఁబో
కేనుంగూడ నొకప్పు డాడితిఁజుమీ? యెన్నో ననత్యమ్ములన్
శ్రీనాథున్ గుఱియింఁగి, స్వార్థ మచటన్ లేదమ్మ? కామేశ్వరీ. 352

*మ॥ అదియే నాకవిపద్యముల్ పరులు "దుష్టార్థమ్ము" లంచాడ నొ
ప్పిదమౌ నర్థముఁ జెప్పఁ"గోరు" టది యొప్పెన్ మెచ్చె న న్నప్డు కో
విదవర్గం, బది పాండితీగరిమకున్ విఖ్యాతికే కాని యె
య్యది యో! లాభముఁ గోరియాడు ననృతం బా? తెల్పు కామేశ్వరీ. 353

మ॥ ఇఁక నేఁ "గోర్టు"న నాడినట్టి యనృతం బేలేశమున్ లేదు "కో
ర్టు"కు నే నంతగఁ బోనె లేమ మఱి యేరో? సాక్షిగాఁ బిల్వ నే
గక యేలాగునఁ దప్పు? నేగి యచట౯ గష్టోక్తులాడంగలే
దకటా! దబ్బరలాడు జీవితము గర్హ్యాం బంబ? కామేశ్వరీ. 354

మ॥ కవినాటన్ మఱికొన్ని కల్పనలలోఁ గన్పట్టు కేలాగుఁ ద
ప్ప వసత్యంబు, లటే ప్రపంచకమునన్ వర్తించుచోఁ గూడ నే

టిప్పణి॥ శ్రీనాధుని వీధినాటకపు పద్యాలు ప్రకటనార్హములు కావని గవర్న మెంటు కేసుపెట్టినప్పుడు ఆంధ్రదేశంలో సుప్రసిద్ధపండితు లందరున్నూ వాట్లను సమర్థించడానికి పూనుకోవడం వగయిరాసు ప్రసిద్ధమే. ఆ సందర్భంలో ఆ పద్యాలలో బూతుమాటలకు వెం॥ శా॥ సదర్థమును జెప్ప .కోర్టునొప్పించె నని [illegible]నది.

లవమో? హేలలలోన నుండు నిపు డే లజ్జింతు నెంతేని య
య్యవివేకానకుఁగూడఁ, దెల్పితి రహస్యంబెల్లఁగామేశ్వరీ. 355

శా॥ శృంగారాది రసమ్ములన్ మెలఁగున ప్పెట్లని"వార్ధక్య" మన్
గంగాంభస్సునఁ దానమాడియు మదిన్ గాపట్యముంబూని "బో
నుం" గోర్టెల్లరుఁజూడ నెక్కి "అవురా? నో" రంచుఁ దత్రిత్యు లా
డంగా సత్కవి నోరు జాఱ నది చూడన్ సిగ్గు కామేశ్వరీ. 356

శా॥ వచ్చె న్నాకుఁ బరీక్షకున్ సమయ; మిప్పట్ల న్ననుం జూతు వేఁ
బొచ్చెమ్మే వచియింతునో? నిజమునే "బో"నెక్కి వాక్రుత్తునో?
నచ్చు న్నీనుదికే; సభాధిపతియు న్నన్ గొంత ప్రశ్నించు నీ
రచ్చ న్నీవును నుండి నాదుయశమున్ రక్షింపు కామేశ్వరీ. 357

మ॥ క్రతువుల్ వేయును నొక్కసత్యమునకున్ గావంట? తుల్యమ్ము, లే
మతిమంతుం డలసత్యమందు నెదియో? మాత్సర్యముం బూని స
ద్గతిదూరుండగు! నేరికి న్వశ మగున్, ధర్మప్రచారమ్ము లు
న్నతులన్ వీడెడికాల మెల్లయెడలన్ వ్యాపించెఁగామేశ్వరీ. 358

శా॥ పాపంబుల్ తను సోఁకకుండుటకునై బ్రహ్మాండమౌ యత్నముం
గావుం బెట్టిన వార్ధకేతరవయఃకాలమ్ములన్ సోఁకు లే
ప్రాపించుర్, బరిణామకాలమునఁ బాపంబున్ ఘటింపించు దు
ర్వ్యాపారమ్ములకై మొగంబడుట ప్రారబ్ధంబ కామేశ్వరీ. 359

మ॥ అవసానంపుదశావశేషమునఁ "గృష్ణా? రామ? శంభో? సదా
శివ?" యంచున్ స్మరియించి ముక్తిపదనిశ్శ్రేణిం బ్రకల్పించుకో
కవివేకమ్మునఁ "గోర్టు" కేగునెడ న న్నాబాలవృద్ధంబు స
త్కవు లెగ్గాడుదు రం చెఱింగి మదిలోఁ గంపింతుఁ గామేశ్వరీ. 360

శా॥ ప్రారబ్ధంబులు రెం, డొకండు స్వక, మన్యం బన్యదీయంబు, స్వే
చ్ఛారూపం బిది కాదు, వేఱొకరియిచ్ఛన్ "గోర్టు"లో వాదముల్

ప్రారంభించెడి నన్ను నీ వితరవిద్వాంసుల్ క్షమింపన్ వలెన్
వేఱొం డుండిన దారిఁ జూపు మని నావిజ్ఞప్తి కామేశ్వరీ. 361

మ॥ "జయమే నా కగు నిం" దటం చెఱుఁగుదున్ షష్ఠసితుండిచ్చునా
కయ మర్త్యాత్మజుఁ" డం చెఱుంగుదును విద్యావాద మోఘక్కక
న్వాయముంగాంచ దటం చెఱుంగుదును న్యాయంబిట్టు లుండంగ నా
భయ మారోగ్యము లేక పుట్టినది సంభావింపు కామేశ్వరీ. 362

మ॥ "శ్రవణానంద మసత్కవిత్వ"మని తత్సంచార మాఁగం బ్రియ
త్నవిధానం బది యెంతయో సలిపినన్ దైవం బెటుల్ సేసె న
ట్లవునేమో? ప్రకృతప్రయత్నము; వృథాహంభావముం బూని న
న్నవమానింపఁ దలంచినన్ శివుఁడు లేఁడా? పైని గామేశ్వరీ. 363

మ॥ శివనామంబుఁ దలంచునట్టి జనులన్ శ్రేయమ్ముఁ బ్రాపించు నా
కవినాభావముగా శివస్మరణమే వ్యాపార,మద్దాననే
తెవులందుండి సుఖించుచుంటి నోరు లేదేఁ గేసు గల్పించి న
న్నవమానింపఁ దలంచినన్ శివుఁడు లేఁడా? పైని గామేశ్వరీ. 364

మ॥ కవినై త్వత్పదభక్తితత్పరుఁడనై కాపట్యపున్ మార్గమం
దెవరింగూడ నెదుర్చి నిచ్చ మదిలో నేమాత్రమున్ లేసధీ
రవరున్ మ్రొక్కెడివాఁడనై బ్రదుకు సర్వంబున్ సమర్థించు న
న్నవమానింపఁ దలంచినన్ శివుఁడు లేఁడా? పైని గామేశ్వరీ. 365

మ॥ చవి యేమాత్రము నా కసత్యరచనాచాతుర్యమం దీ వొసం
గవు, నా కిద్ది మహాప్రసాద మిదియే గట్టెక్కఁగాఁ జేయు నా
భవ మం చువ్విళు లూరుచుండు నెటు నన్ బాలించెదో? యిట్టిన
న్నవమానింపఁ దలంచినన్ శివుఁడు లేఁడా? పైని గామేశ్వరీ॥ 366

మ॥ "కవితామార్గమె వీఁడు నేరఁ" డనుచున్ గర్జించి యెన్నెన్నియో
అవమానోక్తులు దూఱి నాసలుపు వ్యాఖ్యానంబు ఖండింపఁగా

నెవియున్ యుక్తులు లేక తుట్టతుద కేదే వక్రమార్గాన న
న్నవమానింపఁ దలంచినన్ శివుఁడు లేఁడా? పైని గామేశ్వరీ. 367

మ॥ కవన మ్మూర్మరక వెక్కిరించి పయిఁగాఁ గాండిౘించి గర్హించి న
న్నవమానింపఁగ నెంచి చేసిన విమర్శాభాసమే ముప్పునన్
దవధూమంబుగ మాఱెఁ గల్పన లెటుల్ దాని న్నివారించు? న
న్నవమానింపఁగ నెంచినన్ శివుఁడు లేఁడా? పైని గామేశ్వరీ. 368

మ॥ అనృత మ్మొక్కటి విత్తుగాఁ బడి గయావాస్తవ్యమా మఱ్ఱిచె
ట్టన శాఖల్ మఱి యూడలుందొడిగి తానాకాశమున్ ముట్టుచుం
డె నదే వాదికి స్వర్గతిన్ జనెడిచో నిశ్శ్రేణి కావచ్చు నం
చనుకొందున్ సురలోక మచ్చటనెకాదా? యుండుఁ గామేశ్వరీ369

మ॥ "అరు లెందో! కల" రంటతప్పు, మ దినే యవ్వాండప్రసంచార, మీ
శ్వరుఁడున్ బట్టఁగ నింటిదొంగల మెడన్ శక్తుండు గాఁ డంచు రం
తరరుల్ సైతము నేరికేనియును వార్ధక్యమ్మునంగూడ నం
కరు, నీపాదరజోభరం బడఁచుఁ దద్గర్వంబు కామేశ్వరీ. 370

మ॥ గతమం దెట్టిఁడనైన నౌదు నది యీకాలమ్మునం దప్పుచో
బ్రతుకన్ శక్యమె? శేషజీవితము యావత్కాలమున్ ద్వత్పద
ద్వితయాధీనముగాఁ జిదాశ్రితముగా దీవించుచో భస్మసా
త్కృతమా నాతొలిపాప; మట్లు సలుపం గేల్మోడ్తుఁ గామేశ్వరీ. 371

శా॥ జ్ఞానాగ్నిన్ సకలాఘముల్ సురుఁగుటే సత్యంబు, కాకున్న గీ
తానాదం బటు మ్రోఁగునే? కవితలోఁ దత్వజ్ఞతన్ బ్రహ్మవి
జ్ఞానిం జేయవు నీకటాక్షమున నే కా కన్యథా కల్గునే?
జ్ఞానం; బయ్యది లేని జన్మము వృథా కష్టంబు కామేశ్వరీ. 372

శా॥ నిన్నో? నీపతినో! జపించుచు హిమానీపర్వతప్రాంతమం
దున్నా, రిప్పుడుఁగూడ యోగు" లని యేరో? చెప్పఁగా విం టి న్ను

త్పన్నజ్ఞానుల నట్టివారి నెలమిన్ దర్శించి మోక్షానకుం
దె న్నేర్పాటొనరించు శాంతి నిడి నన్ దీవింపు కామేశ్వరీ. 373

మ॥ ఎవరో? తిట్టిననే మసూయమెయి, నిం కేవారొ? నత్యేతర
ప్రవణత్వమ్మున నే కుకల్పనమునో? పన్నంగ నేమయ్యె, న
త్యపిదు ల్లోకమునందు లేరె? వృథగా నాతట్టుకుం బోక నీ
సవిధమ్మందున నామది న్నిలువఁగా శాసింపు కామేశ్వరీ. 374

శా॥ నాకుం దోఁచినమాట, మైహికమటన్నన్ దీర్ఘయాత్రాపకుల్
పీఁకం జేయు మకాములం దొకటియా వేయేండ్లు జీవించినన్,
లేకల్ దీనియథార్థమున్ దెలియఁగా లే కింతలో నెన్నియో?
పోకల్ వోదుట "పోకు"లం బడుదు రేపుల్ సూపి కామేశ్వరీ. 375

మ॥ మది నిల్పన్వలెఁ గాని నిల్చునెడ నేమంత్రమ్ము నీలేని నె
మ్మది నీనామజపంబె యీఁగలుగు నామ్నాయాదులన్ లేశమున్
జదువంగాఁ బనిలేదు పూర్వజనిసంస్కారమ్మునంగాని నీ
పదలగ్నంబగు మానసంబు లభియింపంబోదు కామేశ్వరీ. 376

మ॥ శ్రుతిమార్గానఁ జరించు దంటుకులజున్ సుబ్బావధానిన్ జన
శ్రుతు నీ కే నెఱిఁగింపఁగావలెనె? యీశు న్నిన్నునుంగూడ న
ర్చితులం జేయు నతండు; పండితులఁ బిల్చెన్ బూజఁ గావించె న
ర్చితు నన్ జేయఁదలంచె నేగుటది నాచేఁగాదు కామేశ్వరీ. 377

మ॥ "తెలుఁగుంబీఠ" మటంచు నిల్పి యచటన్ దేవుం బ్రతిష్ఠించి ని
చ్చలుఁ బూజించుచు నేఁటికేఁటి కొక యుచ్చైఃప్రజ్ఞు నూతార్లచే
నలరన్ జేయు నతండు; ప్రస్తుతము న న్నర్థింప రాఁగోరె భీ
తిలు నాచంద మెఱుంగఁ డయ్యనఘుఁ డో దేవేశి? కామేశ్వరీ. 378

మ॥ "మదరా" స్పట్టణ మేగఁగావలయు నమ్మా "రాజమండ్రి"కి నే
"గద" నన్నన్ దగుచేవ లేద యెటులో గేహమ్మున న్నీదయా

స్పదమా జీవితశేషము న్నిను మదిన్ ధ్యానించుచు న్నెట్టునా
కెదియుఁగాక వల్వదు ప్రేమచూపు మిటులే యెల్లప్డు కామేశ్వరీ. 379

మ॥ "నవమీపూజ యెటుల్ ఘటించు" ననుచు న్నాతల్లి? చింతిల్లితిన్
గవనాన న్నిను వేడితిన్ సుఖముగా గట్టెక్క "మద్రాసు" గా,
రవముం "బొంద ననుగ్రహింపు" మని కోరన్ సాహసింప న్నినున్
నవుఁబా టొందక కాల మేగు టొకటే నాకోర్కి కామేశ్వరీ॥ 380

మ॥ కవిత్వమె పొందెడి గౌరవమ్ము లెవియో కైకొంటి నింకిప్డు గౌ
రవముల్ పొందఁగ దూర మేగఁదగు దార్ఢ్య మ్మున్నటు ల్లేదు నీ
సవిధమ్ముం దెసిమో యొకానొకపనిన్ సాధింపఁగా నెంతు నా
కవినాభావముగా భవత్స్మరణమే యాచింతుఁ గామేశ్వరీ॥ 381

మ "మదరా" సీగఁగ లేని నేను హిమవత్క్ష్మామండలారణ్యమం
దెద నిన్నున్ జపియించువారిఁ గనఁగా నెల్లెగఁగా నేర్తు, నా
కది సిద్ధింపదు, శేషజీవితము నీయంఘ్రిద్వయీ సేవనా,
స్పదమున్ జేయుము చాలు దీనని తరింప న్నేర్తుఁ గామేశ్వరీ॥382

శా॥ "ఏదో భావికి మంచి నిచ్చుకొఱకే యీవార్ధకమ్మందు న
న్నీదీర్ఘామయ మాశ్రయించిన" దటం చే నెంతు, నార్తుండనై
పాదాంభోజము నాశ్రయించినను సౌభాగ్యానకున్ హేతు వౌఁ
గాదే? నీదయ యిందు నందు శుభముల్ గల్పించుఁ గామేశ్వరీ॥383

శా॥ కోఁతింబోలెఁ జలించు మానసముతోఁ గొండొక్క నీధ్యానమున్
జేతున్ బాల్యమునుండి నే; నదియు సుశ్రీఁ గూర్చి నన్ గొంత ప్ర
ఖ్యాతుం జేసిన, దింక నిశ్చలమనోవ్యాపారు లెంతెంత ప్ర
ఖ్యాతిం బొందెదరో? వచింపఁ దరమానా? తల్లి! కామేశ్వరీ. 384

శా॥ నాకున్ గోరికలెల్లఁ దీరె, నిఁక నిన్ దర్శించి నీసన్నిధిన్
మూకాదుల్ బలె నుండుకోర్కి యొకటే మున్ దెల్పితిన్ దానికే

వీఁకన్ జోటొనరింపు మీసుమెయి నన్ వేధించు దుశ్శాత్రవా
నీకం బంతరరిప్రకాండమును శాంతిన్ జెందుఁ గామేశ్వరీ. 385

మ॥ జననీ! షష్టికి లోపునన్ విజయలిప్సన్ గొంత యత్నించినన్
దనువున్ వీడఁదలంచు వార్ధకమునన్ దద్యత్నముల్ శోచ్యముల్
మనమం దట్లు తలంచు నన్ను నరినిర్మాదవాక్యమ్ము లీ
సునకున్ దాసు నొనర్పఁ బట్టితి ధనుస్సుం గేలఁ గామేశ్వరీ. 386

మ॥ ఇది యేమంబరొ? యేరిపై కరుగ నే నేనాఁడు, నాపైకి దూఁ
కెద రెవ్వారలొ? వాదులాడుచుఁ, దుద నగ్గిం దూఁకినట్లై వృథా
చెదిరింపన్ దొరఁకొందురి వ్యాజపుఁబనుల్ వెంపం బ్రయత్నింతు రీ
యెద నీచిక్కుల కర్త్వా మెట్టులగు నంబా? తెల్పు కామేశ్వరీ. 387

మ॥ బిరుదుల్ దోఁచిన వేను బెట్టికొనియే పే రందితింగాని యె
వ్వారి నర్థింపఁగ లేదు వచ్చె నిపు డీవార్ధక్యమందున్ గళా
పరిపూర్ణుం డనునట్టి మేల్బిరుద; మీ భారమ్ము మోయంగ నా
తరమే? లే దిది దాల్చునంతటి సమర్థత్వంబు కామేశ్వరీ. 388

మ॥ ఒకలోటున్ గనుపట్టకుండుగతి న న్నో తల్లి! కాపాడి వా
ర్ధకభారమ్ము వహింపఁజేసితివి తత్త్వజ్ఞాన సామ్రాజ్యశా
లికవీంద్రుం బొనరించి ప్రోవుము భవల్లీలల్ సదా పాడికొం
చిఁక నాజన్మము ధన్యమున్ సలుపుకొం చేనుందుఁ గామేశ్వరీ. 389

మ॥ ఇలు పీడంగల చేవ లేదు "మదరా" సీనాకు సన్మానమున్
సలుపం బిల్చెడి "రా" నటన్న విన దీశానీ! యిదే "లంఘువ
మ్ములలో మన్గుడు" పందు రెందుకొ జగంబుం బ్రోత్సహింం తిట్లు; నా
వలనన్ దార్ఢ్యములేమి నీవెఱుఁగి యుంబా? తెల్పు కామేశ్వరీ. 390

మ॥ ఎవరు న్నమ్మెడి వ్యాధి కాద యిది నాకే కాని బోధింప ద
ట్లవుటం బిల్తురు నమ్మ రెంతగను నే వ్యాఖ్యానముం జేసినన్

భవదీయంబు దయావిశేష మిటు మద్వ్యార్థక్యమున్ సర్వథా
స్తవనీయమ్ముగఁ జేసినందుకు నమస్కారమ్ము కామేశ్వరీ॥ 391

శా॥ గుంటూ ర్నన్ను నుపన్యసించుటకునై కోర్కుల్ పిసాళింప ర
మ్మంటల్ నీవు నెఱింగినట్టివియె అంబా? నే నుపన్యాస మే
వెంటన్ జేయఁగ నేర్తు నిందుసభలో; వృద్ధత్వముల్ రోగమున్
గెంట న్నాతరమే? గళస్వరము తగ్గెం గొంత కామేశ్వరీ. 392

*మ॥ ఎలమిన్ మొన్నను మండపేటపుర మాయీనాకు సన్మానమున్
సలుపం గూర్చిన యాసభాస్థలి విశేషం బెల్ల వీక్షించి తో
లలితాంబా? సమయాన కే నను రుజాలానాన బంధించి నా
గళమున్ గట్టఁ దలంచి తేమిటికి? వక్కాణింపు కామేశ్వరీ. 393

శా॥ అంబా? నాకుఁ గళాప్రపూర్ణ బిరుదం బార్జించి యద్దాని నా
లంబింపన్ సభ కేఁగుశక్తి నిడ వీలౌగానచో "నీకృపా
లంబం బున్న దటంచుఁ జెప్పికొను టేలాగమ్మ? యెట్లట్లొ జీ
వం బున్నన్ ఫలమేమి? అయ్యది వృథాభారమ్ము కామేశ్వరీ.394

శా॥ జీవం బుండిన యన్నినాళ్ళు నిను నర్చింపన్ భజింపన్ బొరిన్
భావింపన్ సభలం దొకించుక యుపన్యాసంబు గావింప నో
దేవీ? దార్ఢ్య మొసంగుమమ్మ?అటు కాదేని న్నను న్నమ్మ "కే
దో?వంకంగొని యింట నుండె"నను కొండ్రో యమ్మ? కామేశ్వరీ.395

మ॥ ఎటులో నిన్ను స్మరించి కొంచు గృహమందే యుండఁగాఁ దగ్గ ది
దిప్పటినాపై ఖరి; దేశముల్ దిరుగు దర్పం బున్నదే? నేదుసం
ఘటనల్ చిత్రము; లేనిశక్తి నెటులో? కల్పించి "ప్లాట్ఫార" మె
క్కుట కేర్పాటొనరింతు వైహికవిరక్తు న్నన్నుఁ గామేశ్వరీ॥ 396

శా॥ రాగిం గాను విరాగి గాను నిను నారాధించు దూరోగి న
న్నెగో డందక యుండఁ బ్రోచుటకు నీదే భార మోతల్లిరో?

---

*టిప్పణి॥ రుజాలానాన్—రోగమనెడి గజబంధనపుఁ గట్టుకట్టుయందు

నాగార్యస్వాఖ్యపుభావిశోభ త్వదధీనం బెట్లు కాపాడెదో?
ధీగంభీరులు గారు కట్టు లుర కు(దేకింతురి) కామేశ్వరీ. 397

మ॥ జననీ! పూర్వపుసంస్కృతుల్ ప్రకృతసంసారాభముల్ గావు త
ద్ఘనులం బోలరు వీండ్రు దుర్న్యాయములన్ గావింతు రీనాఁటినూ
తనమౌ నాగరికప్రచారమునఁ దత్సంతానముల్ మున్గి యెం
దునకుం బొందక యెట్టిటో చెడెడిఁ గన్గోవమ్మ? కామేశ్వరీ. 398

మ॥ గతకాలంపు మహీసురోత్తముల క్రొమ్మొక్కఁం జెల్లు నవ్వారిజీ
వితమే జీవిత మెంతో బీదలయి యున్ బృథ్వీమహేంద్రుల్ పదా
నతులై వర్తిలఁ గాలముం గడపి రీనాఁ డిట్లు నిర్వీర్యమై
పతితంబయ్యెడి బ్రాహ్మజాతి; యిది యేపాపంబొ? కామేశ్వరీ. 399

మ॥ చదువుల్ విస్తరికట్లు జాతెప్పఁబనుల్ చాపల్ మఱిన్ దొడ్లలోఁ
బొదలుం గూరలు గాఁగ వర్తిలిరి తద్భూమీసురుల్ నేఁటిసం
పద "మోటారులు" మేడ లోడలునుగా మారెంగదా? వీరికు
న్నదె? అవ్వారలతృప్తి వారిసుఖ మానందంబుఁ గామేశ్వరీ. 400

మ॥ "షుగరున్" దోసముతోఁడ బుట్టునిసువుల్ శుద్ధాలసుల్ శుంఠతా
ధిగతుల్ మ్లేచ్ఛసదృక్షు లిప్పటిద్విజుల్; దీనత్వమున్ దోలు తు
ష్టి గలారప్పటివారు పైమెఱుఁగులున్ డొక్కల్ మఱెన్నిక్కలు
"న్నగుఁబా"టంచుఁ ద్వజించు దూరముగవిజ్ఞశ్రేణి కామేశ్వరీ. 401

మ॥ తినిరో? పస్తు పరుండిరో? మును ద్విజుల్ దేవార్చనల్ మానిన
ట్లును నాచారము లుజ్జగించి చెడినట్లున్ లేదు నేఁడో? పొరిన్
దిను టొక్కండగుపట్టు నింకెవియు లేనేలేదు బ్రాహ్మణ్యమిం
కను నున్నట్టులె చెప్పికోవలెనె? వక్కాణింపు కామేశ్వరీ. 402

మ॥ "చన లేనే మదరా" సటన్న జననీ సాధించి "మద్రాసుకున్
జను" మ్మంచున్ రయి లెక్కఁ జేసితివి నీసంకల్ప మేలాటిదో?

చనఁగా మానఁగ మానవుం డెవఁడు నీసంకల్పసూత్రంబ స
ర్వ నియంతృత్వము పూని సర్వమును సంపాదించుఁ గామేశ్వరీ. 403

మ॥ మొగమోటమ్మధికమ్ము నాకు నదియున్మాలింపఁగా లేక నేఁ
దగుదుంబో? యని యేగుచుందును సభార్థం; బంబరో? దీని బం
దుగులున్ ద్వేష్యులు నన్యథా అపలపింతురొక్కండదఱో "లోభి"యం
చెగతాలిన్ బొనరింత్రు నిక్క మది నీకే గుర్తు కామేశ్వరీ. 404

శా॥ "చుట్టాలింటికి రాఁడుపో? సభలకెచ్చో నైననుఁ బోవు" నన్
రట్టున్ బవ్వాయు నీవ నాకు జననీ? రప్పించి తే నిందుకే
పుట్టంబోలును అవ్వకేమి? యిటులే పోనిమ్ము నాజీవితం
బెట్టో? దాని భరింతు సత్ప్రభలె నాకిష్టంబు కామేశ్వరీ. 405

శా॥ "మొట్టో? రాఁగలశక్తిలే" దనిన నా మొత్తాలకింపంగఁ బో
ర్లెక్కిం బెట్టినవాని కున్నవెలయున్ వెంకన్న కిప్పట్ల లే
దెట్టంకించి గ్రహించి గెంటెడి విధం బా నేమిచిత్రంబొ? నేఁ
గుట్టంబైన బలె నూరకుందు మది నీకున్ జంకి; కామేశ్వరీ. 406

*మ॥ చనుచున్నాఁడ సపుత్రికమ్ము గను సచ్ఛాత్రముగా మాట ద
క్కనటుల్ సేయఁగదమ్మ? రెడ్డికిని నాకు న్నీకుఁ ద్వద్భక్తురాల్
కనకాంబామణి కల్లసుబ్బనకు; సత్కార్యంబు శోభింపఁజే
సిన నీపుణ్య మగణ్యమై మిగుల వాసింగాంచుఁ గామేశ్వరీ. 407

మ॥ ఋతుకాలం బరుదేర పుంద విడి గో వేగన్ శివమ్మొక్క; స
త్కృతికాలం బరుదేర నెంకనయు నట్లే పోవు నిల్వేడి తా
నితికర్తవ్యము చర్చసేయ? కిటులే యీజాతక మ్మెప్పుడున్
బ్రతుకంగా లిఖియించఁబోలుఁ దొలి నా బ్రహ్మయ్య; కామేశ్వరీ. 408

టిప్పణి॥ రెడ్డి—చుండూరు వెంకటరెడ్డి అనే వైశ్యుఁడు. సుబ్బన—దంటు సుబ్బావధాని—బ్రహ్మయ్య—గురువైన బ్రహ్మయ్యశాస్త్రి అనివ్వన్ని.

మ॥ జననీ! యిప్పటి నాకథన్ గనిన విస్పష్టమ్మగుఁ దేలు "జీ
వునకున్ లేదు స్వతంత్రశక్తి"యని; అబ్దుల్ దాఁటు మిన్‌ప్రాకు దూ
రును భాతాళము దుఃఖియో సుఖియునో రోషించు ఘోషించు ని
ల్చును గూర్చుండు నిదెల్లఁగర్మవశమౌచున్ దోఁచుఁగామేశ్వరీ. 409

•మ॥ "గదిగా నుండిన నన్ను వెంటఁగొని చక్కన్ "జెన్నపూ" ర్వచ్చి తె
య్యదిగావించెదొ?" యంచు నే మొదట నయ్యాలూగితింగాని క్రొమ్మె
క్కుడ నోతల్లి! కిరీటిఁ జేసితివి శ్రీకృష్ణుఁడ నిష్ఠతి నీ
దుదయో దేశ్రికము మేరమీఱ"నని సంతోషింతుఁగామేశ్వరీ. 410

*మ॥ "జననీ! సాంబునిమూర్తియే యితఁడు నిస్సందేహ" మంచున్ జగ
జ్జనముల్ చెప్పికొనంగఁ జాలిన యశశ్శాలిన్ బురోధఃకృతి
స్థునిగాఁ జేసి కిరీటమున్ శిరమునందు న్నిల్పఁగా జేసి ధ
న్యుని గావించితి వద్దు దాఁట డతఁ డెందు న్నీకుఁ గామేశ్వరీ. 411

మ॥ పరతంత్రుండగు సాంబమూర్తి నను సంభావించెఁ బట్టాభిషే
కరమాభాస్వరుఁగా నొనర్చి; కవితాఖండైక సామ్రాజ్య మే
భరియింపంగలనే? మదాప్తసఖుఁ దిర్వన్నన్ వెలింజేసి యొం
టరిగా నిల్పియు నింతసేయుదు రె? అన్యాయమ్ము కామేశ్వరీ. 412

• టిప్పణి॥ గది–రోగి (గదః రోగః అస్యాఽస్తి) గదగలవాఁడని అర్థాంతరం. గదిగా నుండిన నన్నున్–గదియే నేను నేనే గది యన్న రీతిగా నున్నవన్ను అనఁగా పడకగదితప్ప వీథిముఖంకూడా చూడనినన్ను. అని తాత్పర్యం. కిరీటిన్–కిరీటముకలవాణ్ణి. నాటిసభలో పుష్పకిరీటంతో సమ్మానించిరని తాత్పర్యము గదకలవాఁడున్నూ, కిరీటం కలవాఁడున్నూ శ్రీకృష్ణుఁడు ("కిరీటినం గదినం" అని భగవద్గీత చూ॥)

* టిప్పణి॥ సాంబునిమూర్తి–సాంబమూర్తి. శ్రీబులుసు సాంబమూర్తిగారు సభాధ్యక్షుఁడై ఆపుష్పకిరీటము నలంకరించిరనుట, నాల్గవచరణంలో దేవీభాగవత సంప్రదాయరీత్యా సమన్వయించుకోవాలి–శివుఁడు శక్త్యధీనుఁడని ఆశయము—

▯టిప్పణి॥ పరతంత్రుఁడు=గవర్నమెంటు మంత్రి. అని పరిష్కృతార్థం. శక్తిపరతంత్రుఁడని శివునిపక్షం,

*శా॥ సాంబుం డెవ్వఁడు? రామదా, సతఁడెపో? సాంబుండు, వీరిర్వురో
యంబా? నీదయ కల్మి నామెడల సత్యంతానురక్తుల్ నితాం
తంబున్ బూజ్యులు నాకుఁ, బూజకులుగా దైవాఱి రెంతెంత కా
ర్యంబేనిన్ ఘటియించు నీదుకృప సత్యం బింత కామేశ్వరీ. 413

♦మ॥ సుతుఁడై యుండఁదలంచి వెంకన తపస్సం జేసియున్నాఁడు, త
త్కుతుకం బింతియు, తోడఁబుట్టుటకు సంకోచించు నేమన్నఁ ద
న్మతికిన్ దద్గదశబ్ద మెట్టులయినన్ గల్పించుఁ బో? భీతి; పు
త్రితకే అర్హుఁడు వీఁడు; తత్పదవినే స్థాపించుఁ గామేశ్వరీ. 414

▯శా॥ తోడం బుట్టినవానికన్నఁ దనపుత్రున్ వేయిరెట్లెచ్చు గా
పాడున్ దల్లి! యటంచు నే నెఱిఁగియే భ్రాతృత్వ మార్జించియున్
వీడంగా వలసెన్, నిరాదరణగా వీక్షింప కోయమ్మ? నీ
వాఁడన్ జెప్పెడిదేమి? నీయదియ నాభారమ్ము కామేశ్వరీ. 415

---

* టిప్పణి॥ రామదాసు—రామునికి భటుఁడు, ఆంజనేయులు శివావతారము గాన సమన్వయ మగును. అతఁడెపో—ఆ ఆంజనేయులే, సాంబుండు—శివుఁడు, పూర్వోక్తరీత్యా యిద్దఱికీ అభేద మనుట, వారిద్దఱును దేవతలలోవివారే కనక నేను పూజించఁదగ్గఁవారు. ప్రస్తుతసభలలో నన్ను పూజించుచున్నారు. ఇదంతా నీయనుగ్రహ మాహాత్మ్యముగాని నాశక్తి కాదనుట. ఒకనాఁటిసభకు బులుసువారున్నూ వేఱొకనాఁటిసభకు వేమవరపువారున్ను అధ్యక్షులయి గౌరవించిరని ముఖ్యతాత్పర్యం.

♦టిప్పణి॥ పరశక్తి నారాయణ సహోదరి యనువిషయము స్మరణకుఁ దెచ్చుకొని గదశబ్దములో రోగార్థకత్వ మున్నదని గ్రహించుకుంటే యీపద్యార్థం సుగమం. కేవలకిరీటిత్వం మాత్రం వుంటే శ్రీకృష్ణుఁడు కావడం లభించదనిన్నీ దానికి గదిత్వం తోడు కావలసివస్తుం దనిన్నీ అందులో రోగం స్ఫురించడంచేత నాకు భయమనిన్నీ తాత్పర్యం.

▯టిప్పణి॥ కిరీటధారణద్వారా శ్రీకృష్ణత్వం సిద్ధిస్తే భ్రాతృత్వం సిద్ధించినట్లయింది కనుక దాన్ని యెట్లో సంపాదించుకొనిన్నీ పైకారణముచేత వదలుకొన్నందుకు అన్యథా తలఁపవద్దని అభ్యర్థించినట్లు పద్యార్థం సమన్వయించుకోవలెను.

మ॥ పలుమాటల్ పలుకంగ నేల? యెటులో పచ్చప్ప కాలేజిలో
పలుఁగూడన్ బురవాసులన్ దుద కెవో పద్యాలచే వార్ధక
స్థలనాదుల్ పొడకట్టకుండ దయతో సంతుష్టులం జేసి య
ర్మిలి చూపించితి ని న్నుతింపఁగఁదరమ్మే? నాకుఁ గామేశ్వరీ. 416

శా॥ తాఁ "గాలేజని" నొజ్జయై కవసవిద్యన్ సర్వథా ప్రాజ్ఞయై
యోగంబందుఁ బ్రవిష్టయై సతత ముద్యోగించు వేదాంత వి
ద్యాగోష్ఠిన్ జనసంబు సార్థకతకున్ దానై ప్రకాశింప నీ
ధీగణ్యన్ గనకాంబ నెన్నవలదే? స్త్రీలందుఁ గామేశ్వరీ. 417

మ॥ ధన మార్జించుప్రసక్తి లేశమును నీ తత్త్వజ్ఞకున్ లేక యుం
డిన విద్వత్తను గారవించుటయు సల్పె వేంకటాద్రీశు పూ
జను నగ్గించుట రెండుకార్యములు తా సాధింపఁగా నెంచి స్త్రీ
జనవిద్యాలయమందు నొజ్జఱిక మాసాదించెఁ గామేశ్వరీ. 418

మ॥ మునుపుండెన్ దరికొండ వెంకమ * బుధామోదంబుగా వేంకటే
శుని బూజించి కవిత్వమెల్లఁ గడు సుశ్లోకంబుగా వేంకటే
శుని కర్పించి పర మ్మిహ మ్ముభయమున్ శోభింపఁగాఁ జేయ నే
ర్చిన యిల్లా, లిపు డీపె కన్పడియె నాకీకోటిఁ గామేశ్వరీ. 419

మ॥ ఒక స్వామ్యర్చనమాత్రిఁ దృప్తిపడ కీ యోషాశిరోభూష గొ
ప్ప కవీశానుల విద్వదీశ్వరుల సంభావించి నూతార్లచే
సకలాంధ్రావనికిన్ యశమ్మొసఁగెడిన్ సామాన్యమా? యీ మహో
పకృతి న్నీవును మెత్తువంచు మదిలో భావింతుఁ గామేశ్వరీ. 420

మ॥ పయనంబన్న భయంబుఁ జెందు నను సౌభాగ్యంబు మజ్జాతకా
శ్రియ మేదో తరువాయి యున్నదని "మద్రా" సేగఁగాఁ జేసి యు

* టిప్పణి: వెంకమ్మగారికి కనకమ్మగారి అమ్మమ్మతల్లి శిష్యురాలు కూడాను.

చ్ఛ్రియయోగంబును సంఘటించి పిదపన్ రైలెక్కు సల్లంతలో
దయనీయంపుటవస్థ గూర్చు టిది యే ధర్మంబు? కామేశ్వరీ. 421

మ॥ కలలో నేనియు దర్శనం బిడుమసంగా నేఁడు నెల్లూర ని
మ్ములఁ బ్రత్యక్షపు దర్శనమ్మె దొరకెన్ బుణ్యమ్మెగిం బండె స్వా
ములు చిద్రూపులు కామకోటిగురు లీ పూర్ణ్మండనమ్మందు భా
సిలుచున్నా "ర్వేదకంగఁ బోవులత"లై శ్రీదేవి! కామేశ్వరీ. 422

శా॥ సామీప్యమ్మునఁ గూరుచుండు మని హస్తంబెత్తి నన్ గూర్చి బల్
ప్రేమంజూపిరి స్వామివా రది భవత్ప్రేమంబుగా నెంతు నీ
నామంబున్ స్మరియించువారలకు విన్నాణంబులో నైన సు
క్షేమంబుల్ సమకూరుసంచుఁ దుదకున్ సిద్ధంబు కామేశ్వరీ. 423

శా॥ అంబా! కాంచిపురాధిదేవతవు నీ, నా పీఠమో? నిన్ను ని
త్యంబుం బూజలొనర్ప నేర్పడిన దే నాయీ నినున్ భక్తి భా
వం బొప్పన్ భజియించుచుంటి నిచటం బ్రత్యక్షమై తింక ధ
న్యంబయ్యెన్ భవ మింత కెక్కుడగు భాగ్యం బేది? కామేశ్వరీ.

శా॥ మాయూరే దయచేతుమం చొకట శ్రీమత్స్వామివా రార్త శి
ష్యాయత్తమ్ముగ నంపియుండి రది భాగ్యంబంచు నే నెంచ న
ట్లా యార్యుల్ దయచేయ రిప్పు డెటులో అబ్బెన్ భవద్దర్శనం
బోయమ్మా! కృతకృత్యమయ్యె భవమం చూహింతుఁ గామేశ్వరీ.

మ॥ జననీ! నిత్యము నిష్ఠతోడ నినుఁ బూజన్ దన్ను సన్మౌనివ
ర్యుని దర్శించి యనుగ్రహింపఁబడితిన్ రోగమ్ము దాడవ్వగాఁ
జన కింకేగతి నన్ను వేపఁగలుగున్ జన్మాంతరమ్మందుఁ జే
సినపుణ్యంబు ఫలించె నిక్క మిది తచ్చిహ్నంబు కామేశ్వరీ. 425

మ॥ కలికాలం బగుఁగాక ని న్నెఱిఁగి చక్కం బూజఁగావించువా
రల కిందున్ మఱియెందు నే సిలుగులున్ రాఁబోవు ప్రారబ్ధమున్
బలిమి న్నెట్టఁగవచ్చు నీదుకృపకుం బాత్రత్వ మార్జించి; యే
కలుష మ్మంటదు నీదు భక్తులకు నిక్కం బింత కామేశ్వరీ. 426

శా॥ కాంచీపట్టణ మేగి త్వత్పదయుగీకంజాతముల్ మ్రొక్కి సే
వించంగాఁ దగుపాటి దార్ఢ్య మది దేవీ! నాకు లేదంచు నీ
వెంచంబోలు నతర్కితోపనతమై యీపీట నీసేవ లా
భించం గారణ మేమి లేకునికి నీవే చెప్పు కామేశ్వరీ. 427

మ॥ ఇలువేల్పంచు భజింతునో? మఱియు ని న్నీరేడులోకాలకున్
దలవేల్పంచు భజింతునో? యెవరు నీ తత్త్వమ్ము బోధించువా
రలు నా కో జగదంబ? నీవ యెపుడో బ్రహ్మజ్ఞఁ గావింపఁగా
వలె లేకున్న నిటే భజించెదను లోపం బేమి? కామేశ్వరీ. 428

మ॥ తనజన్మం బఖిలమ్ము సార్థకముగాఁ ద్వత్పాదపద్మార్చనా
వినియుక్తాత్మవివేకు నిమ్మునిని సేవింపంగ నా కబ్బె నో
జననీ! యెంతటిపుణ్యమో? యిదియుఁ దా సామాన్యమే? రుగ్ణుఁడౌ
మనుజుం డేగతిఁ దీర్థయాత్ర లొనరింప న్నేర్చుఁ గామేశ్వరీ. 429

మ॥ *స్మరుదర్పంబు తృణీకరించి భవదర్చన్ దీక్ష నార్జించి శా
స్త్ర రహస్యమ్ము లెఱింగి జ్ఞానమున సాక్షాచ్ఛంకరుండో యనం
జిఱుప్రాయమ్ముననుండి మోక్షపదనిశ్రేణీవిధానమ్మునం
దిటుఁడౌ యోగిని గంటి నీచరణసాన్నిధ్యానఁ గామేశ్వరీ. 430

---

* టిప్పణి: శ్లో॥ "నమోనమః కామకోటి మహాపీఠాధివాసినే
స్వామినే వేదవేదాంతసారసర్వస్వగామినే."

ఇది శ్రీ స్వామివారికి నమస్కరించునప్పుడు చెప్పినది.

మ॥ జనయిత్రీ ! నిను సర్వమంగళను విశ్వఖ్యాతచారిత్రి భా
గ్యనిధి న్నమ్మినవాఁడ నన్ సుళువుగా గట్టెక్కఁగాఁ జేయు మెం
దును లోపం బగుపట్టకుండుగతి సంతోషమ్ముతో జీవితం
బును నెట్టింపుము నాదుదోసములు నిర్మూలించి కామేశ్వరీ. 431

మ॥ నినుఁ గాంచీపురపీఠదేవతను గంటిన్ దంటు సుబ్బావధా
ని ననున్ శ్రీకనకాంబసత్కృతికినై నేమించి రప్పించుటన్
గనకాంబాకవయిత్రి నిత్యముఁ ద్రిలింగశ్రీమహాపీఠవ
ర్ధనియై శ్రద్ధమెయిం బొనర్చెడి సపర్యం గంటిఁ గామేశ్వరీ. 432

మ॥ *అమృతానందగురుండు సల్పు నుపదేశాభిఖ్యపీయూష ము
త్తమురాలా కనకాంబ సుబ్బనయు విత్తస్వామియూ రెడ్డి స
త్తముఁడుం గ్రోలి తదర్థ మన్యులకు సందంజేయఁ ద్రైలింగపీ
ఠమునం జేయు ప్రయత్న మిప్పటికిఁ జూడంగంటి గామేశ్వరీ. 433

మ॥ తనసౌధమ్మున బీఠమున్నిలిపి నిత్యం బేడుసారుల్ కృపా
ఖని శ్రీవేంకటనాథు నర్చితునిగాఁ గావించుచున్ శ్రీగిరిం
ద్రనివాసిన్ స్మరియింపఁజేసెడి కృతార్థజ్ఞాన సత్కావ్య వ
ర్ధని శ్రీమత్కనకాంబభక్తి మిగులన్ ధన్యంబు కామేశ్వరీ. 434

మ॥ గురువాక్యంబుల సారమున్ సకలమున్ గ్రోడీకరించెన్ గవి
త్వరసం బొండొక తోడుచేసి; భగవద్దాస్యమ్ముతో విద్వదా
దరముంబూని యొనర్చు సత్కృతులతో దంభానపేతమ్ముగా
జరుపున్ పూ కనకాంబ జీవితము మెచ్చంజెల్లుఁ గామేశ్వరీ. 435

* టిప్పణి: ఈ పద్యంలో వున్న వ్యక్తులందఱికీ జ్ఞానోపదేష్ట అమృతానంద స్వామి. త్రిలింగపీఠస్థాపకులు గూడ ఈయనయే.

శా॥ తాతా శాస్త్రియు, దెందుకూరికృతి విద్వన్మాళి శ్రీపాదవి
ఖ్యాతశ్రీనరసింహశాస్త్రి, మఱియున్ గవ్యగ్రిణుల్ పీఠవి
ఖ్యాతిన్ దెల్పుడు రీబుధోత్తముల నాకారించి నూటార్లచే
నీతన్వీమణి గారవించె వినియుంటే? తల్లి! కామేశ్వరీ. 436

మ॥ పలువు ర్పండితు లేగుదెంచి కనకాంబా సౌధరాజమ్మునం
దలి శ్రీవేంకటనాథుసన్నిధిని శాస్త్రంబుల్ ప్రసంగించున
య్యెలమిన్ గాంచిన "గద్దవాల" పురసాదృశ్యంబు నానెమ్మదిన్
గలయం బ్రాఁకి స్ఫురించె నింతకును భాగ్యంబేమి? కామేశ్వరీ 437

*మ॥ కలలెల్లన్ గలలౌట దర్శశశి నాఁగా నున్న యీదేశమం
దలి విజ్ఞానము భావికాలమున నాధారమ్ము చేకూరుచో
వెలయున్ విత్తనముల్ లభింపవని తద్బీజమ్ముల న్నిల్వ నీ
తెలుఁగున్‌బీఠము యత్నమున్ సలిపెడిన్ దీవింపు కామేశ్వరీ. 438

మ॥ కవితల్ సెప్పెడి స్త్రీలు మున్ గలర,యక్కాంతల్‌కవిత్వమ్మునన్
స్వవివేకమ్మును జూపి, రీకనకమాపాండిత్య మల్లంతఁ బో
క విశేషించి విచక్షణత్వమునకున్ గాణాచియై విశ్వమా
నవకళ్యాణము గోరి వర్తిలెడి ధన్యంబౌచుఁ గామేశ్వరీ. 439

శా॥ యావజ్జీవము విద్యదాదృతికి శ్రీహర్యంఘ్రిపద్మార్చకున్
దావై యీకనకాంబసౌధము ప్రసిద్ధం బౌత" మం చే నిదే
దీవింతున్ జననీ? "తథా" స్తనుము నాదీవించుటల్ సార్థక
శ్రీ వాటించెడి, నింతమాత్ర మిడుమీ?చేయూఁతకామేశ్వరీ. 440

మ॥ కనకాంబార్పితమా బహూకృతికి స్వీకర్తృత్వమున్ "గామకో
టిని దర్శించుట, పిమ్మటన్ "విజయవాటిన్". నీదు మేల్ప్రోలియం
దున నెన్నో దినముల్ వసించుటయు, వృద్ధుండైన నా కబ్బఁజే
సెను శ్రీదంటుకులుండు సుబ్బన మదాశీఃకామి గామేశ్వరీ. 441

* టిప్పణి: కలలు=విద్యలు, లేదా చతుష్షష్టికళలు, కలలు—స్వప్నములు,

మ॥ కలికాలం బిది భక్తి యన్నను విరాగంబన్న విజ్ఞానపుం
గలసం బన్న నభస్సుమంబు లగుచుం గన్పట్టునిప్పట్టునన్
గలిసంతారకుఁడైన వేంకటనగాగ్రస్థాయి సేవించు నీ
"తెలుఁగుంబీఠ" మదృష్టవంత" మని నిర్దేశింతుఁ గామేశ్వరీ. 442

*మ॥ బెజవాడన్ వసియించు పెద్దల నిటుల్ ప్రేరేపి న న్నీగతిన్
భజియింపించిన నీకు వారికి నమోవాకమ్ము లర్పింతు నీ
రుజులై యీ బెజవాడపౌరులు యశోఽర్థుల్ సంపదృద్ధిన్ సదా
భజియింపన్ గరుణింపు మమ్మ?యనినిన్ ప్రార్థింతుఁగామేశ్వరీ.443

మ॥ తఱచే నామయపీడ నాఁగుటకునై త్వన్నామమంత్రింపుసం
స్మరణంబుంబొనరించుచుందు, నిది నీసంస్థానమా పోల్రిలు, త్వ
చ్చరణారాధనకున్ ఫలంబుగ నిటన్ సన్మానముంగూర్చి నీ
బరుపున్ దింపికొనం దలంచినయటుల్ భావింతుఁ గామేశ్వరీ. 444

మ॥ ఇదియే నిక్క మటంచు వేని నిను నే నీమాత్ర వీడన్, భవ
త్పదపూజారతికిన్ ఫలం బిదియునౌఁ, దత్త్వజ్ఞు లాసించున
ప్పదవుల్ వే, అవి గోరి నేను దసియింపం బూనితిన్, దానికి
య్యదియూనన్ గలిగించునట్టి యొకసూచ్యార్థంబు కామేశ్వరీ.445

శా॥ "నేరంబుల్ పదివేలు గల్గిన నెదో? నేర్పున్న సద్దానినే
ఆరాధించెద రుత్తమోత్తము" లటం చార్యోక్తు లాలింతు నీ
పౌరుల్ నాయెడఁ జూపునాదృతియుఁ దద్భావంబె తెల్పున్ బుర
స్కారమ్ముల్ ఘటియించు నీ కిదె నమస్కారమ్ము కామేశ్వరీ.446

టిప్పణి॥ చెన్నపురిలో త్రిలింగపీఠసన్మానం జరిగిన తర్వాత నెల్లూరులో శ్రీకామకోటి పీఠస్థులదర్శన మైనదనిన్నీ తరువాత బెజవాడలో పురపాలకసంఘం వారి పెద్దసన్మానం జరిగిందనిన్నీ తెలుసుకోవలెను-

*మ॥ కనకమ్మున్ గురిపింతువంట? అదియుం గాదమ్మ; చోద్యమ్ము! మ్రొ
క్కనకంబుల్ సమదృష్టిఁ గాంతురుగదా! ధన్యుల్ మహాభాగులో
కనకాంబా? ఘను లీగతిం బలుకు సత్కారంబుకన్నన్ మఱిన్
"కనక" మ్మంచొకఁ డుండునే? వినెద వక్కాణింపు కామేశ్వరీ. 447

మ॥ అసలే యి ల్లదలంగఁ జాల నను న న్నాయూరి కీయూరికిన్
వెస నేగించితి పెద్దపెద్దలకు నావేశంబు కల్పించి పె
ద్దసభల్ సత్కృతులున్ ఘటించితివి వృద్ధత్వమ్మునం దిట్టి మే
లుకసి కల్పించిన నీయుపాసనకు మ్రొక్కుల్ పెక్కు కామేశ్వరీ. 448

♦మ॥ ననుఁ గాపాడితిరుగ్ణు వృద్ధు; జ్వరితు న్నాకుట్టిఁగాపాడి తి
న్నని యారోగ్యము నిచ్చి యైహికసుఖానందప్రదం బైన నీ
ఘనపీఠమ్మున నున్నస్వామి నెలమిన్ గన్గొంట చేకూర్చి తెం
తని వర్ణింతును? నీకృపాకలనమాహాత్మ్యంబు కామేశ్వరీ. 449

మ॥ భవితవ్యంబగు నైహికమ్ముకొఱకే బ్రహ్మాండమౌ యత్నమున్,
గవులుం బండితులు న్నృపాలు రొరులుం గావింతు రేకొంచెమున్
శివ? యేమందును? పారమార్థికముపైఁ జిత్తమ్ము శిక్షింపఁ బో
రవివేకమ్మున? దీనికన్నఁ గలదే? అన్యమ్ము; కామేశ్వరీ. 450

మ॥ "తెఱవంబడ్డ దివంపుద్వార" మని నిర్దేశించె నోయమ్మ? యీ
నరజన్మంబును వ్యాసమౌని; అది సంధానించియున్ జ్ఞానపుం
దెరువుం జూప వదేమి? తల్లి! సకలార్తిధ్వంసకంబుల్ భవ
చ్చరణంబుల్ "శరణం" టిఁ బోకడపు మజ్ఞానంబు కామేశ్వరీ. 451

---

* టిప్పణి॥ కనకాంబా?—కనకదుర్గా?

♦ టిప్పణి॥ త్రోవలో చిన్నచిరంజీవికి అనారోగ్యం యేర్పడి భగవదను
గ్రహముచే నివారించినదని తా॥

మ॥ తను వున్నంతకుఁ బ్రాణికోటి కెదియో తాపత్రియ మ్మెందు "న
త్తనువున్ వీడి సుఖింపవచ్చు" ననుచోఁ దన్వంతరం బబ్బు స
న్మను లేమార్గము దోఁచకే నినుఁ బరమ్మన్నెమ్మి ధ్యానింతు ర
ప్పని శ్రేయస్సులకెల్ల "మూల"మనుచుఁ భావింతుఁగామేశ్వరీ.452

శా॥ "బంగాళీ" అల "రామకృష్ణుఁడు" తరింప న్నేర్చె నీయర్చక
త్వాంగీకారముచేతఁ, బిమ్మట "వివేకానందుఁ" డాయొజ్జచే
తం గాదే! తరియించె, జ్ఞానమునకుం ద్వైతేవయే ముఖ్య మె
బ్బంగిన్; ద్వవరుఁ డాదిశంకరుఁడు నీభక్తుండు కామేశ్వరీ. 453

శా॥ సారం బించుకయేనిఁ గన్పడని సంసారమ్మునన్ భార్యయే
"సార" మ్మందురు మెు? యెంతసార మది సత్సంతానమే సంస్కృతిన్
సార మ్మందురుమెు? అట్టి సంతతి ప్రపంచమ్మందు మ్భాగ్యంబు, ని
న్నారాధించు టొకండె సంస్కృతిని సారాంశమ్ము కామేశ్వరీ. 454

మ॥ ఇది పాపం బడఁగించి పుణ్యకృతులందే యిచ్చ చొప్పించు, సం
పద కాసించిన లోప ముండదు, దురభ్యాసమ్ము లం బుట్టనీ
యదు జన్మాంతరమున్ ఘటించిన భవిష్యత్కాలమెల్లన్ శుభా
స్పదమౌ నట్లొనరించు ముక్తియును సంపాదించుఁగామేశ్వరీ. 455

మ॥ ఒకఁడున్ వ్రాయఁ డదేమి పాపమెు? మహారోగమ్ము సంసారమం
దకలంకమ్మగు నట్టిమున్న దని దివ్యజ్ఞాని; అట్లయ్యు దీ
నికి నాలాయపడం గడంగుదురు మానిశ్రేష్ఠులెల్లన్ విరా
గికదా! మంచి యదృష్టశాలి; అతనిన్ గీర్తింతుఁ గామేశ్వరీ. 456

మ॥ ఉఱుకన్ బుద్ధి జనించు సందర్భమున నొక్కొక్కప్డు సంసారపున్
సరణిన్ జూచిన; నంతలో నెటులొ వాత్సల్యమ్ము చూపించు నీ
చరణారాధన; అక్కటా నఁజెుమి? యీసంసారమందుండి నీ
స్మరణక్ సల్పుచునుంటి నెట్లు నను సమ్మానింతొ? కామేశ్వరీ.457

శా॥ భారంబున్ వహియించునప్పుడె తృణప్రాయమ్ముగా నుండె సం
సారం; బిప్పుడు భార్య పోయినది, నే సన్న్యాసినై యుంటి సం
సారంపున్ భర మేను లోఁగుకొలఁదిన్ సాధింపఁగాఁ జొచ్చె నే
నేరీతిన్ దరియింతు? నీదుచరణంబే దిక్కు కామేశ్వరీ. 458

శా॥ సంతోషంపడుచున్ గ్రహించుఁ గడు విశ్వాసమ్ము చూపించు నే
సుంతేనిన్ బెరవాని కిచ్చునెడలన్ స్తోత్రమ్ము గావించుఁ, దా
నెంతే నిచ్చునుగాక సంసృతి, కొకండేనిన్ లవంబేనియున్
సంతోషింపఁడు తృప్తిఁ జెందఁ డిది నైజం బంబ? కామేశ్వరీ. 459

మ॥ గతమందే గతియింపఁగాఁ దగిన నాకాయమ్ము దీర్ఘాయురు
న్నతికిం బాత్రముఁ జేసి నిల్పితివి, దీన న్నన్ను నీనామస
న్నుతి సేయంగలవాఁడ నైతిఁ గడు ధన్యుం జేసి ఓతల్లి! యే
వెతలున్ సోఁకఁగ నీక చూడుమని ని న్వేఁడింతుఁ గామేశ్వరీ. 460

♦మ॥ ధనధాన్యమ్ములు చాలినంతవఱకే తల్లీ! నినున్ గోరియుం
టి నటే యిచ్చితి వేను సంసృతి నకుంఠీభూతమహా శ్రీని నె
వ్వనికిన్ లోఁగక నెట్టుచుంటి, నిపుడో? వార్ధక్య, మేలోపమున్,
నను బాధింపకయుండఁ జూడు మదియే నా మొఱ్ఱ కామేశ్వరీ. 461

*మ॥ నలుబై యేండ్లకు మున్ను నేను గలలోనం గామధేన్వాకృతిన్
గలయం గన్గొని "కామధేను" పద మంకం బుంచి దారిద్ర్యమున్
దొలఁగన్ జేయు" మటంచు వేడితి, నటే దూరమ్ముగా నెట్టి ని
చ్చలు నా కిచ్చితి వెచ్చుగా సకల మైశ్వర్యంబు కామేశ్వరీ. 462

♦ టిప్పణి॥ మొట్టమొదటి కామేశ్వరిలో—అతిథుల్ వచ్చిన గారవింపుటకు॥ అనే పద్యంలో చూడఁదగు.

* టిప్పణి॥ కామధేనుస్మరణ నీదుకరుణ నాపయిని జిలుకవమ్మ॥ అనే సీస పద్యాలు గోదేవి అనేపుస్తకంలో చూడఁదగు.

[] మ॥ శివసంధాయిని, నీ వాసంగనివి యే శ్రేయమ్ములున్ శేవు స
ర్వవిధాలం గనిపెట్టుచుంటి "సిరిసంపత్తుల్ గలాఁ, డంచు ని
క్కవి కెందున్ యశ మబ్బఁ జేసితివి, మోక్షం బింత కేముండు? నా
కవనంబే యొకముక్తి, నాకవన మేగం జూడు కామేశ్వరీ. 463

మ॥ అది సాధించెడి దొక్కభక్తియె, త్వదంఘ్ర్యంభోజసంసక్తి నా
కొదవుంగాక, మఱొక్కజన్మముననో? ఒండొక్కజన్మాననో?
త్వదధీనంబగు నాదుకోర్కి యిది సిద్ధింపౌత, "మిద్ధే" యటం
చెద కేమాత్రము లేదు తొందర, రెపుడో? యీవమ్మ? కామేశ్వరీ.

మ॥ అయిదాఱేండులనుండి జీవితము "కారాగార" మన్నట్టు లే
దియొ? మాద్రిం గనుపట్టెడిన్, సభల కెందేనేగ నేమయ్యె? నీ
దయనీయంపుటవస్థ గణ్యమగునే? తల్లీ! దివారాత్రముల్
శయనాగారమునంద యేగు టదియున్ సౌఖ్యంబె? కామేశ్వరీ. 465

మ॥ జరుగున్ శిష్యులపాఠముల్ గవితయుఙ్ సాఁగున్ గవుల్ గౌరవ
స్ఫురణం బొప్పఁగ విన్చుకబ్బములఁ దప్పుల్ దిద్దునా నేరుపున్
సురుఁగన్ లేదిది యేటిరోగమొ? ధృతాసున్నన్ను శయ్యాగృహా
దరవాసిం బొనరించె నీ కిదె యుపేక్ష్యం బమ్మొఁ గామేశ్వరీ. 466

మ॥ "జరదోషం" బిది యందువేమొ' విను నిచ్చల్ వృద్ధులైకూడ నీ
ధర నల్వంకలు "రైలు"పైఁ దిరుగు నాధన్యాత్ముల్ పల్వు రుం
డిరి, నాకంతటిపాటి యోపికయినన్ లేదయ్యె శయ్యాగృహా
దరమే సర్వము నయ్యె నీ కిది యుపేక్ష్యంబమ్మొఁ గామేశ్వరీ. 467

[] టిప్పణి॥ నాకవనము-స్వర్గవనము, నందనోద్యాన మన్నమాట. నాకుఙ్. అవనంబు (రక్షణము) అనియును మొదట నాకవనపదమును విఱఁదీసికోఁదగు; అపక్షంలో, నీవు రక్షించుటే ముక్తి అని తాత్పర్యం, నే నెల్లప్పుడు నిట్లు కవిత్వము చెప్పికొనుచుండుటయే ముక్తి అని ధ్వని-

శా॥ నీనేతృత్వమునన్ జగమ్ము నడుచు న్నీభక్తుఁడ న్నేను నీ
ధ్యానంబుం బొనరించు నాకెదియు దైన్యం బబ్బఁగా రాద యె
ట్లో నాదైన్యము "నీదుదైన్య" మని నీ వూహించి నాజన్మమున్
మానార్హమ్ముగ నేగున ట్లొనరుపం బ్రార్థింతుఁ గామేశ్వరీ. 468

శా॥ అద్వైతం బది యెంత వల్లెయిడినన్ ద్వైతంబె పో! ముక్తికిన్
సద్వైద్యంబగు, భక్తి ద్వైతముననే సర్వత్రి వర్తించు నే
నద్వైతిన్ జని నయ్యు ద్వైతమునకే అర్పింతుఁ జిత్తమ్ము, భ
క్తిద్వారమ్మున మూఢుఁడేనిఁ గను ముక్తిప్రాప్తి కామేశ్వరీ. 469

మ॥ "దినమున్ గండము" గాఁగ నిల్పితివి నాదేహమ్ము నానాఁట జీ
వనశేషమ్ము గుణించి పెంచె దిదివో; "పాపీ చిరాయుష్క" యం
చనులోకోక్తికి లక్ష్య మాఁపునెడ దార్ఢ్యం బిమ్ము లేదేని చ
య్యన నీసన్నిధిఁ జేర్చుకొమ్మితర మే నర్థింపఁ గామేశ్వరీ. 470

శా॥ ఆరోగ్య మ్మిడ నేర్తు వాయు విడ నేర్తైశ్వర్య మీ నేర్తు వం
బా? రాజ్య మ్మిడ నేర్తు, విన్నియును మిథ్యాభూతముల్ వీని నె
వ్వారున్ జ్ఞానులు గోర రేనెఱిఁగి యప్రాజ్ఞుండ నౌచుందు సం
సారం బింతకు మూలు, మయ్యది కదుం జండాలి కామేశ్వరీ. 471

శా॥ ఏనీచమ్మునుగాని పాడుపనిగానీ లంచమేగాని యే
దేనింగాని యొనర్పఁ జేయునది యీహేయంపు సంసారమే
మహానుల్ సైతము దీనఁ జిక్కుకొని యామ్నాయార్థముల్ ద్రోసి య
జ్ఞానానం బడువార, లెంతయది!!! సంసారమ్ము కామేశ్వరీ. 472

మ॥ పడుచున్ లేచుచు దేహయాత్ర నెటులో పాటించు సిద్దేని ని
న్నడఁచ న్నిల్పి భజింపఁగాఁ దగిన నేర్పెత్తి, వేకేశిగాఁ
గడతు న్నే భవసాగరంబు; భగవత్కైంకర్యమే తప్ప వే
ఱుడుపం బిందులకెందునేని గలదేమో? తెల్పు కామేశ్వరీ. 473

మ॥ పరిశీలించితి నేను ద్వత్పదయుగీభక్తుల్ వరం బీయఁగా
నరుదేరం గని మ్రొక్కి యేయితరమే నర్థింప కర్థింత్రు "భ
క్తిరసం బి"మ్మని; జన్మజన్మములకున్ దేవీ! భవద్భక్తియే
తరణోపాయము లేదు వేఱొకఁ డిదే తథ్యమ్ము కామేశ్వరీ. 474

మ॥ "గురు"వంచుం బ్రతిదానికిన్ వలయు, నాకో? నీపదద్వంద్వమే
గురు వన్నింటికి, మంత్రతంత్రములు నేఁ గోరంగ లే దేరిఁ; ద
క్కొరులంగోరుటకన్న నిన్నడుగుటే యుక్తం" బటం చెంచి నీ
చరణద్వంద్వమె పట్టుకొంటి నఘనిష్కాసంబు కామేశ్వరీ. 475

మ॥ కరముల్ గాలినమీఁద నాకులకునై కష్టించు చందమ్మునన్
మొఱకుల్వోలె బుధాగ్రగణ్యులును దుర్మోహమ్మునన్ బ్రుంగి నీ
చరణారాధన వీడి నీచచరణాసక్తిన్ గడు న్మెచ్చి య
ష్టఱవం జొత్తురు భక్తియుక్తు లయి; వింతౌఁగాదె? కామేశ్వరీ,476

మ॥ నరజన్మంబు పరీక్షకై యొసఁగు నన్నాళీకజన్ముండు, దేవ
రహస్యం బిది, ఆర్యు లీవిషయమున్ వాక్రుచ్చి రందందు; ధీ
వరు లీయంశ మెఱింగికూడఁ దరుణీవ్యామోహముం జెంది నీ
చరణారాధన వీడి చచ్చి మరలన్ జన్మింత్రు కామేశ్వరీ. 477

మ॥ చదువుల్ నేర్చితి నశ్రమమ్ముగ, నృపాస్థానమ్ములన్ బూజ్యతా
స్పదమై మించితి నశ్రమమ్ముగనె, సంసారమ్మునన్ బేరుగా
బ్రదుకన్నేర్చితి నశ్రమమ్ముగనె, త్వత్పాదద్వయీభక్తి నా
కొదవుం గావుత మశ్రమమ్ముగనె యిష్టోతల్లి! కామేశ్వరీ. 478

శా॥ దేవీభాగవతమ్ము నాంధ్రమున నీదివ్యానుకంపామృత
ప్రావిర్భావముకల్మి నే నొడివితిన్, బ్రాప్తించె వేదాంతపుం
ద్రోవల్ గొండొక అక్కటాన; నది యేదో? కొంత వార్ధక్యమున్
దావేశించి మనఃప్రశాంతికి నుపాయం బయ్యెఁ గామేశ్వరీ. 479

మ॥ అది తెల్గించుటకేని కారణము నీయవ్యాజకారుణ్యమే
విదితం బిప్పటి కయ్యె, నేరికిని దేవీ? భావికాలంపునం
పదకే కా కటువంటి సన్మతి జనింపం బోదు, నిక్కమ్ము, త్వ
త్పదముల్ వట్టినదానికిన్ ఫలము సంప్రాప్తించెఁ గామేశ్వరీ. 480

మ॥ గురువౌ బ్రహ్మమనీషి వ్యాకృతిని నాకుం జెప్పఁచోఁ గొంత యు
త్తరమీమాంస ప్రసక్తియున్ దొరలి తత్త్వస్పర్శముల్ గొన్ని నా
కెఱుఁగంగాఁబడె, వేఱు దేశికులు లేనేలేరు, వేదాంతినై,
తరియింపంగల జ్ఞాని నౌదునొకొ? యేతన్మాత్రఁ గామేశ్వరీ. 481

శా॥ "భక్తుండై తరియించుటే సులభ" మన్ భావంబు వేదాంతపున్
సూక్తుల్ దెల్పెడి, మంత్రతంత్రజపముల్ యోగమ్ములున్ మాదృశా
వ్యక్తుల్ నేరరు, మానులే తగుదు రప్పట్లన్, ననున్ భక్తిసం
పృక్తున్ జేసి యనుగ్రహింపు మిదియే వేవేలు కామేశ్వరీ. 482

శా. వ్రాయం దగ్గది యెంత యున్నదియొ? సర్వంబున్ మునీంద్రుల్ జగ
ద్గేయుల్ వ్రాసియె యుంచి, రీతనువునన్ గించిత్తునున్ గౌరవం
బాయూర్వ్యల్ గమనింపరైరె, యిది పరం బార్జించుచోఁ బూర్తిగా
సాయఁ బౌట "సహాయ" మంచు నొడివెన్ శాస్త్రంబు కామేశ్వరీ.

మ॥ "దినగండమ్మును దీర్ఘమాయువు" గ నన్దీవించి యిట్లుంచి నం
దున "కేముండెఫల" మ్మటంచు మదియందున్ జూడఁగా నొక్కటే
కనుపట్టెన్, శివనామసంస్మరణమున్ గావించుకో నిట్టిచి
క్కనుసంధించితి వింతకన్న మఱిభాగ్యంబేది? కామేశ్వరీ. 484

మ॥ గతకాల మ్మెటులున్న దానికొఱ కొక్కండున్ విచారింపఁ డా
గతకాలమ్మునకే యతించు, నది యేకార్పణ్యముల్ లేక నన్
గృతకృత్యుం డనిపించున ట్లొనరుపన్ గేల్మోడ్తు నోయమ్మ? సం
స్మృతిమగ్నుండను గాన నిట్లడిగితిన్ జే సాచి కామేశ్వరీ. 485

మ॥ గతమందుం బ్రతిజీవి గర్భనరకాగారమ్మునందుండి యే
క్షితి కేతెంచెడిఁ గాని లేశమును దత్క్లేశమ్ముఁ జింతింపఁ, "డా
గతమౌ రే పొకపీడ" యంచుఁ దెలియున్ గంపించుఁ జింతన్, బరీ
క్షితుచారిత్రమె దీని నొజ్జయగుచున్ శిక్షించుఁ గామేశ్వరీ. 486

మ॥"ప్రతివాఁడున్ మృతిఁ జెందు నేనొకఁడనే బ్రహ్మాయువై యుందు"నన్
మతితో నెల్లరు జీవితమ్మునెడలన్ మాంద్యమ్ము గైకొందురీ వ్యా
ధితుఁడున్ వృద్ధుఁడు నయ్యు జాతకముపై దీర్ఘాయువే నమ్ము, నే
కృతకృత్యుండును "సిద్ధ" మంచుఁ బలుకం డేమమ్మ? కామేశ్వరీ. 487

మ॥ తినుటే కష్టము, తిన్నవస్తువది సంధిగ్ధంబు జీర్ణించు, టే
పనికిం బోఁ గొఱ గాఁడు, మి న్నొరయు లౌభ్యం బెన్న, నీతుల్ కడున్
వినుచున్ గాని వినం డెవండు, నకటా? వృద్ధుండు జీవించు ని
చ్చను వర్తించు నటన్న నెంత యపహాస్యం బంబ? కామేశ్వరీ.488

మ॥ మును తాఁ జేసినయట్టి యప్పులనే ముమ్మాటికిన్ జేయుచుఁ
దనువెల్లన్ వణ్కులై స్వరమ్మునెడ గాద్గద్యంబు వర్తింప గ
వ్వను గన్గొన్నను జూపికన్బలెనె లౌభ్యంబుం బ్రదర్శించు వృ
ద్ధుని కన్నం బసిబాలుఁడే మెఱుఁ గటందు న్నేను గామేశ్వరీ.489

మ॥ మనుజత్వమ్మును బ్రాహ్మణత్వమును సంపన్నంబుగాఁ బైని వి
ద్య నెటో కొండొక నేర్చికూడఁ బరమాత్మన్ గూర్చి యత్నం బొన
ర్పనిచో మూర్ఖుఁడె వానికన్న మిగులన్ బ్రాజ్యుండు; యత్నంబొన
ర్చినచో దుర్లభమేని నీకరుణచే సిద్ధించుఁ గామేశ్వరీ. 490

మ॥ "అమనస్కత్వ" మటంచు గ్రంథములు వ్యాఖ్యానించు నద్దాని నే
సుమనస్కుల్ గొనఁగల్గిరో? తెలియ దీశుల్ గారు సామాన్యు ల
య్యమనస్కత్వముపట్లు; భక్తిమెయి నిన్ ధ్యానించుటే తప్ప నిం
క మఱే యోగము నే నెఱుంగ నెటులో? కాపాడు కామేశ్వరీ.491

మ॥ కలఁడేమో? యొకఁడేని సంసృతిని సౌఖ్యం బందుచున్నట్టి వాఁ
డిలలో, లేఁడనియే యనన్ వలయు లేనేలేనిచో నేల? వి
జ్ఞులుగూడన్ బడి పొర్లఁగావలయు నీశు న్నీపతి న్నిన్ను న
ర్మిలి సేవించి సుఖమ్మెల్లం బడయలేరే? తల్లి కామేశ్వరీ. 492

మ॥ అరయన్నే నొక చిల్లిగవ్వయును గా నాలాటి యీనన్ను ధీ
వరుఁగా మేటిగృహస్థుగా సలిపి పేర్వ్యాపింపఁగాఁజేసి తెం
దఱో? నన్నున్ గన వత్తు రర్థులయి యంచాన్నభంగదోషమ్మునో
ప్వరికింపం జనునమ్మ నీ కిది కడుం బాపమ్ము కామేశ్వరీ. 493

మ॥ కఱ వేతెంచెడి యుద్ధహేతువున లోకంబెల్ల నల్లాడు "హి
ట్లరు" దుర్వారుఁడు రావణున్ బలెనె వాలాయమ్ముఁ గావించుచు
షక్కరతల్ భీతిని గొల్పుచున్న యవి యాచ్ఞాభంగదోషమ్ము దు
ర్భర మెట్లో? "మరియాదనిల్పు"మనినిన్ బ్రార్థింతుఁ గామేశ్వరీ. 494

మ॥ ధన మీకున్నను వచ్చు బ్రాహ్మణునకున్ దాహంపుఁదీర్థమ్ముతోఁ
దిన నన్నం బిడునట్టులైనను ననున్ దీవింపు మోయమ్మ? యీ
జని కీమాత్రము సాయమున్ సలిపి యాచ్ఞాభంగదోషమ్ము సోఁ
కనిఫక్కిన్ గరుణింపు నీ కిదె నమస్కారమ్ము కామేశ్వరీ. 495

శా॥ నాయర్ధాంగి ననుగ్రహించితివి ధన్యం బయ్యెఁ దజ్జీవితం
బాయుర్దాయము నాకుఁ బెట్టిచనె నిల్లాలెన్నియో? చిక్కలే
నై యీఁడం గలవాఁడ నైతిఁ బోడుగా నాయుర్బలం బుండెఁగా
కేయాధారము లేదు నిన్నడుగుటే యే నేర్తుఁ గామేశ్వరీ. 496

మ॥ మును పయ్యాదవులట్లు "యూరపు" జనుల్ ముక్కాఁకలం దేఱి దే
వుని లెక్కింపరు వేద మొప్పికొనరున్ భూమీసురల్ నాఁ గనుం
గొనరున్ వారలలోన వారలకె యంకూరించెఁ బో రష్య దే
మనన్నా, భూభరమాఁ గనియ్యదియు పాయమెన్నకో? కామేశ్వరీ 497

మ॥ అవివేకమ్మున కున్న వ్యాప్తి జగమం దావంతయున్ గూడ లే
దు వివేకమ్మున కేమి హేతువొ కదా? దుష్కార్యముల్ సేయువాఁ
డెవఁడో? వాఁడె యగున్ ధరాధిపతి; లోకైకేశ్వరుం డిట్టిఁడే
యవునో? లేక వివేకియౌనొ? తెలుపం బ్రార్థింతుఁ గామేశ్వరీ 498

మ॥ జనులన్ దోఁచియు నూళ్లు గాల్చియు జగత్సంహారమున్ జేసి రా
జను నుచ్చైర్బిరుదంబు గైకొని గజాద్యారోహణాదుల్ పొన
ర్చిన నేమాఁ గృతమా నఘమ్మది జనుశ్శ్లేషమ్మునందో? పరం
బుననో? పట్టి పలార్చుకుండునె? చలంబుం బట్టి కామేశ్వరీ. 499

శా॥ ఏజోలిన్ గలిగించుకోక మది నిన్నే నిల్పి పేర్మిన్ మహా
రాజుంబోలెను నిర్విచారముగ వార్ధక్యమ్ముఁ బోనెట్టఁగా
నేఁ జాలం బ్రియతింతుఁ బుత్రికులు నా కీ రింత విశ్రాంతియున్
నాజన్మర్క్షమె కారణం బగునొ? అన్యం బౌనొ? కామేశ్వరీ. 500

శా॥ ఆయుమ్మం గనిపెట్టి చేయరు వ్యయం, బార్జింప రేలేశమున్
శ్రీ యార్జించిన దెన్నినాళ్ల కగు? నాశీర్వాద మిమ్మంచు ని
న్నే యాచించెద వట్టి సోమరుల నా కీ విచ్చి ఆశీస్సునే
నీయన్ మానితివేని నెగ్గు కెటు లీవే చెప్పు కామేశ్వరీ. 501

శా॥ ప్రాచీనాచరణమ్ముల న్నడువ రభ్యస్తమ్ము లయ్యె న్నవీ
నాచారమ్ములు; వీనికిం దగిన ద్రవ్యం బేది? ఆర్జింప రే
కాచంబుర్, దుదిరోజులందు రుజయే కాకీవిచారంబు న
న్నేచంబూనె విరక్తి నా కెటులొ? నీ వీవమ్మ? కామేశ్వరీ. 502

మ॥ అరరే? భారతభూమిదుర్దశ? అరణ్యాన్యంతరంధుస్థద
ద్దురజాతిం బడి యుంద మన్న నటకుం దోడ్తో "సినీమాలు" నా
గరికాకారపుసౌరు "టీ" యు "నుపమా" "కాఫీ" బిడీయున్ మొదల్
పరిపంధివ్రజ ఘ్నేగి ఖిల్చు నిది యేపాపంబొ? కామేశ్వరీ. 503

మ॥ "భగవంతుం డొకఁ డున్నవాఁ డనుచునే" ప్రాబల్యులందేలు లేఁ
డగుపట్టండె? నిజాన కున్న యెడఁ, నం చజ్ఞుండు వాదించుచున్
దెగు దుష్కర్మము లాచరించుటకుఁ; దద్ధీరత్వమే నెగ్గిన
ట్లగునేమో కద? నీయుపేక్షయును దోషానేని కామేశ్వరీ. 504

మ॥ భవదీయాలయముల్ చెడం గనియు స్వల్పంబేని గల్పించుకో
వెవరో? యూరపు ఖండమం దెవరినో? హింసించుచున్నారనన్
జెవికి న్నీ కెటులెక్క? నీదునునికిన్ సిద్ధాంతమున్ జేయ స
త్కవు లేయూదరు వింకఁ జూపవలె వక్కాణింపు కామేశ్వరీ. 505

శా॥ నాదా నాల్క "నమశ్శివాయ"యనుమంత్రం "బోం" సమేతమ్ముగా
నూదంటున్ బలె నంటుకొన్నది, ననున్ శుద్ధుం బొనర్పంగ నీ
వో దేవీ? యిది నా కొసంగి తని నే నూహింతుఁ దన్మంత్ర మా
స్వాదింతున్, మదిమూర్తి మూరక యెటో పర్వెత్తుఁ గామేశ్వరీ. 506

శా॥ వ్యాధిగ్రస్తతచేఁ బవిత్రతకు నే నర్హుండఁ గానంబ? నన్
శోధింపం బని లే దెఱుంగుదు మనశ్శుద్ధుండు వీఁడంచు; దు
స్సాధంబైన భవత్పదాశ్రయము నే సాధించితిన్ దాన స
ద్బోధం బందితి దీని నిల్పు మనిశమ్మున్ దల్లి! కామేశ్వరీ. 507

మ॥ శివనామమ్ము జపించు హేతువున నీ "చెళ్పిళ్ళ" వెంకన్న తాఁ
"దేవులంనుండి సుఖించుచుంటి" ననుచున్ దెల్పంగదా? "తద్వచ
స్సువృథా గానియటుల్ భవత్కృపనోగిన్ జూపింపు మోయమ్మ? న
న్నవని న్నిల్పినయంతకాల" మని నిన్నర్థింతుఁ గామేశ్వరీ. 508

మ॥ తెవులున్ గొంటుగ నుండి కూడ సుజనధ్యేయమ్ముగా జీవితం
బెవరున్నవ్వనిరీతిగాఁ గడపినాఁ డీ వెంకఁ డిందాఁక; న
న్నపమానింపఁ దలంచె నీ తెగులు సాయంబీఁ గదమ్మా? మహా
కవినై యెట్లవమానముం గుడుతు వక్కాణింపు కామేశ్వరీ. 509

మ॥ ఒకదీర్ఘంబగు వ్యాధి నన్ గుడుపు నెన్నో చిక్కు, లేమందు దీ
నికి లేదంబరొ? నీదుపాదరజమొండేయుండె, నాయుస్సు బా
ధకమై నన్నల యించుచున్నది భవద్భావంబు గుర్తింపరా
దకటా? దీని కుపాయమున్ సలుప లేవా? తల్లి! కామేశ్వరీ. 510

శా॥ నా కన్యుం దుపచారమున్ సలుపకుండన్ దేహయాత్రావిధుల్
నీకారుణ్యముకల్మి నిందనుక నేనే సల్పికొంటిన్, గృప
న్నాకోర్కెన్ సఫలం బొనర్చి తుదిదనకన్ బోవని మ్మిట్టులే
నీకారుణ్య మొసంగలేవ దొకఁదున్నే? తల్లి! కామేశ్వరీ. 511

మ॥ పలువుర్ శిష్యులుసేవకుల్ గలరు నాపై భక్తిమంతుల్, పదం
బుల నొత్తంగఁ గుతూహలంపడు నెడం బోఁ ద్రోయఁగాలేక యం
కిలి నేఁజెప్పఁగ లేమి నీకెఱుకయే, కించిత్తునుంగూడ న
న్యులకు న్నేఁబని చెప్పకుండ వరమిమ్మోయమ్మ కామేశ్వరీ. 512

మ॥ పరమాసహ్యముగాఁ గనంబడెడి నంబా! చేతులుం గాళులుం
బరమేశుం డిడియుండ నొండొకనిచేఁ బ్రాజ్ఞుం డెవో గొప్పకై
పరిచర్యం గొనుదైన్యముం గనినఁ "దత్ప్రారబ్ధకర్మంబు నా
పరమున్ జేయకు" మంచు సారెకునినుం బ్రార్థింతుఁ గామేశ్వరీ 513

మ॥ అది "యైశ్వర్యపులక్షణ" మ్మనియె దేహారోగ్యసంపన్ను ల
భ్యుదయస్థుల్ తలపోయుచుందు రది నా కొక్కింతయు న్నచ్చ దా
పదకున్ గుర్తది, మద్గురూత్తముఁడు శ్రీబ్రహ్మయ్యవిజ్ఞుండు నా
కిది నేర్పెన్ దనదాప్రవర్తనముచే నేనాఁడొ కామేశ్వరీ. 514

మ॥ బ్రతుకీనాయది నీకు నచ్చునెడలం బ్రస్థానముంగూడఁ బం
డితమాన్యంబగున ట్లొనర్చు మనియే నిన్నేను బ్రార్థింతు జీ
వితశేష మ్మఖిలంబు నిన్నె! హరినో విశ్వేశు నీభర్తనో;
మతిలో నిల్పెడినే ర్పొసంగి నను సంబాళింపు కామేశ్వరీ. 515

మ॥ రుదురాకల్ మఱి భస్మ మీద్వయము నోరుద్రాణి? నీభర్త కా
స్పదముల్; గావున నాకు వీనియెడలన్ భక్తిప్రపత్తుల్ పొడం
గుదిరెన్ బాల్యమునందె; యీద్వితయమే "గొంపోవుఁగైలాస"మం
చెద నూహించెద సాక్ష్య మున్నయది నాకిప్పట్లఁ గామేశ్వరీ. 516

మ॥ జననీస్వర్గతివేళ శామనభటుల్ సాక్షాత్కరింపంగ సూ
చన నా కయ్యెను చేసె నే నిడితి నంచమ్మందు రుద్రాక్షమా
లను, మాయమ్మభయమ్ముదీరె నిదివాలాయమ్ము సాక్ష్యమ్ము నా
కనుభూతంబగునట్లు కన్పడియె నేలా! వేఱు కామేశ్వరీ. 517

*మ॥ అసదర్థమ్ముల నర్థవాదములు వ్యాఖ్యానించుటల్ గూడ ను
న్న సమాచారమె కాని కొన్నిటియెడన్ యాథార్థ్యమేయుండునా
రసి తన్నిర్ణయ మాచరింపఁగల ధీరగ్రామణుల్ మృగ్యులా
రసికుల్ నమ్ములు వారిపాదముల నారాధింతుఁ గామేశ్వరీ. 518

మ॥ శ్రుతివాక్యమ్ములలోఁ బురాణములలోఁ సూక్ష్మాంశముల్ దేహి ను
న్నతికిం దెచ్చెడి వుండవచ్చు, నవి విజ్ఞానుల్ గ్రహింపంగలా
ర్మతిమత్తన్ గడుఁ గల్గియుండియును దుర్మానుల్ గనన్ లేరు సూ
నృతమౌ మార్గము చిక్కటన్నఁ బయిపై నే యున్నె? కామేశ్వరీ.

మ॥ శ్రుతి భిన్నంబు స్మృతుల్ విభిన్నము,లటంచుం బల్కుచో నేకవా
క్యత సిద్ధించుట యెట్లు? తావకకటాక్ష శ్రీనిధానుల్ మహా
మతులున్నారు మహానుభావులు; తదామ్నాతంబు లర్థంబు ల
న్యితికిన్ వారికి లోఁగు సత్యముగుఁ దన్నిర్ణీతి కామేశ్వరీ. 520

మ॥ నదులెల్లన్ జలధిం జొరంబడుచు నానాప్రభేదమ్ములున్
వదలున్; గోచరమౌ నభేద మటులే ప్రజ్ఞాస్థిరత్వ మ్మొకం

---

* టిప్పణి॥ శామనభటుల్ = యమదూతలు. ఆయీపద్యమునందలి విషయం తత్కాలమం దక్కడ నున్న బంధువులు వగైరా లందఱూ చూచి ఆశ్చర్యపడిరని యెఱుంగునది. నాకీనమ్మికకు కారణం దేవీభాగవతమే.

దుదయింపం గనుపట్టుఁ దత్త్వ, మది యెన్నో! జన్మముల్ సేయుభా
గ్యదశంబట్టి లభించుఁ బైపయిని లే దాదృష్టి కామేశ్వరీ. 521
మ॥ కవితల్ గట్టఁగవచ్చు జాలు గరఁగంగాఁ బాడఁగావచ్చు భూ
మి విభుండై కడుఁ బొంగవచ్చు, నెలమి న్మింటన్ జరింపఁగవ
చ్చు "వివేకంబు గడింప నేరఁ"డనుటే చోద్యంబు, శోచ్యంబు మా
నవజన్మ మ్మది లేకయుండినయెడన్ వ్యర్థమ్ము కామేశ్వరీ. 522
మ॥ తెగులుం "బూర్తిగ రూపు మాపు, మని వేధింపన్నినున్ గర్తృపుం
దగులున్ మాపఁగ నేరికేని దరమే? తల్లీ! యెటో కాలము
న్నగుఁబా టందకయుండ నెట్టునటులైనంజూచుచున్నావు, వృ
ద్ధగు నాకింతియ చాలు నింతకధిక మ్మర్థింపఁ గామేశ్వరీ. 523
మ॥ నవరాత్రిమ్ములు వచ్చె నేమనెదవో! నాశక్తి నానాఁటికిన్
జివికెన్ వ్యాధికి ముక్తి లేదెటులు నాచేఁ బూజ నెగ్గింతు నీ
శివతాతిత్వము సాయమైన యెడలన్ సిద్ధించు నేలాటినై
భవమున్ దోమయు నేనుఁ గ్రొయెలమి విభ్రాజిల్లుఁ గామేశ్వరీ. 524
మ॥ గతసంవత్సర మిట్టిశంకయె మదిన్ గన్పట్ట ని న్నేను గో
రితిఁ బూజించెడి శక్తి నిచ్చి వ్రతపూర్తిన్ జేయుటే కాక స
త్కృతికై పిల్చిన చెన్నపట్టణము స న్నేగించి తావైది య
ద్భుత మెట్లేగితి? నెట్లు వచ్చితి? నదేదో? మాయ; కామేశ్వరీ 525
*శా॥ నీ తేజస్త్రసరేణు వగ్ని నటు మండించున్ భవత్తేజ మ
వ్వాతూలు న్నెగడించు మేఘములచే వర్షంబు గల్పించు నో
మాతంగీ? అలకర్తృణంపుఁ గత యీమర్మమ్ము వాక్రుచ్చు యా
థాతథ్యమ్ముగ నేరికిన్ దెలియు? నీతత్త్వమ్ము; కామేశ్వరీ. 526

---

*టిప్పణి॥ కర్తృణంపుఁ గత=నీరసమైన గడ్డిపోఁచకు సంబంధించిన యితి హాసము అయీ యితిహాసం తృణమొక్కండటఁబెట్టి అనే నాయుగరపవ్యపుటిప్పణిలో కొంచెం సూచింపబడింది అక్కడ చూచుకోండి.

మ॥ చెవికిన్ లేవుగదా? చెవుల్, కనులకున్ జెన్నారునే? కన్ను, లి
య్యావి యమ్మై యను "లెట్లు సల్పు" నన? నమ్మైచోట్ల నీ తేజపున్
లవ మమ్మై యను లాచరించెడిని వాలాయమ్ము తా నుండి నా
కవితాకల్పన గాదు వేద మిటు వక్కాణించుఁ గామేశ్వరీ. 527

మ॥ చెవిలో నుందువు కంట నుందు హృదయక్షేత్రమ్ము నం దుందు వ
య్యావి నిన్నుంగన వీ "చిదంబరరహస్యం" బెట్టిదో? ఇంటివాం
గవు నీ, వీశున కేనిఁ బట్టువడ వౌఁగా? యీప్రపంచంబు పెం
తువు నీ కిచ్ఛజనింపఁ దుర్గింతు విదెయేదో; మాయ కామేశ్వరీ528

మ॥ సృష్టింగూర్చి యొనర్చు ప్రశ్నకు జవాబే లేద యేపెద్దలున్
స్పష్టంబౌగతిఁ జెప్పలేరు త్వదభిప్రాయంబు; సాక్షాజ్జగ
త్స్రష్టం బృచ్ఛ యొనర్చినప్పుడు సమాధానంబు శూన్యంబ యాఁ
గష్టింపం బని లేదు హేతు వెదియో? కావచ్చుఁగామేశ్వరీ. 529

శా॥ మాయన్ బుట్టుచు మాయనే పెరుఁగుచున్ మాయన్ దుదిన్ గిట్టుచున్
మాయాకార్య మెఱుంగ లేనిజడు లామ్నాయార్థముల్ నేర్తురే?
కాయంబే పరమాత్మగాఁ దలఁచు నజ్ఞశ్రేణికే రెంతగా
నాయాసంపడిబోధ చేసిన వృధాయాసంబ కామేశ్వరీ. 530

మ॥ అమృతం బాగళ మాహరించినను "దేహం బెప్పుడో యూడు" నం
చమరేంద్రాదుల జీవితావధులు వ్యాఖ్యానించు నట్లౌటచే
నమరత్వమ్మది "నేతిబీఱ" వృథగా నద్దాని కై చాల య
త్నము గావించుటకూడఁ గూడ దనె విజ్ఞశ్రేణి కామేశ్వరీ. 531

శా॥ స్వఃపూఃప్రాప్తికి యజ్ఞయాగము లొనర్పం బోవువారెల్ల "నా
న్యః పంథా" యని వేద ముఁ టెఱుఁగ కే యత్నించువార్గాదు ఛం
దఃపాఠానకు సార్థకత్వ మటు సంధానింతు రద్దానఁ జే
తఃపాథోజము శుద్ధిఁ గాంచు నని తాత్పర్యంబు కామేశ్వరీ. 532

మ॥ †క్రతువుల్ "చిత్తవిశుద్ధిహేతువు" లనన్ "గా" వన్నవాఁడున్ శత
క్రతువుల్ చేసిన యింద్రపదములు నిష్కర్షించి పోషించు నీ
శ్రుతిమార్గమ్మున శ్రోత్రియుల్ చనెద, రేశాంతాత్ములుంగూడ స
ద్గతికింబోదురు నిన్నెద న్నిలిపి: నిక్కం బింత కామేశ్వరీ. 533

మ॥ తిని యింటన్ గలవారి నెల్లరను సంతృప్తాత్ములన్ జేయనో
పిన కాలమ్మున నేరు జీవితసమాప్తిం గాంతురో? వారిజీ
వనమే జీవన, మట్లుగాక యెటులో? వార్ధక్యమందుండి జీ
వనము న్నెట్టుట యన్నఁ గేవలరసాభాసంబు కామేశ్వరీ. 534

మ॥ మతి కెడ్డేనియు "విశ్రమం" బనుచు నేమాత్రంబు సంసార సం
గతులౌ వారల కుండఁబోదరసి నే గాలించితిన్ దాదృశుల్
కృతకృత్యుల్ గన రార, ఉన్న పనులం దిద్దాని నొక్కండు గా
మతిమంతుల్ గని నిన్నెద న్నిలిపి యామ్మాయింత్రు కామేశ్వరీ 535

శా॥ స్నానాదుల్ పొనరించి ఆసనవిధానజ్ఞుండనై నీపద
ధ్యానంబున్ బచరింప లే నెటులొ; శయ్యాశాయినై నీపద
ధ్యానంబుం బొనరింతు నాదునపరాధం బోర్చి నాకున్ మహా
మానల్ సేయుతపాన కిచ్చు ఫల మిమ్మాతల్లి? కామేశ్వరీ. 536

శా॥ నా కేమాత్రము శక్తి యుండినను సన్న్యాసంబు నీపాటికే
కైకొందున్ గురురాహుయోగమున నాకైకొంట సిద్ధింప దె
ట్లో కైకోకయె సన్న్యసించిన మహాయోగీంద్రులాసించు నీ
దౌకైవల్యము గోరుసజ్ఞు సయిపం బ్రార్థింతుఁ గామేశ్వరీ. 537

మ॥ ధనలోభం బెపుడే నెఱుంగ నతినింద్యం బైన యీదుర్గుణం
బున "కౌరా! తుద కబ్బెఁ బో!తురక"మన్పూజ్యోక్తిపా లౌచు నె
మ్మనమున్ ద్రిప్పుట తప్పుగాదె? యెటు సంబాళించెదో? నన్ జగ
జ్జననీ? సంసృతి యెల్లదోషముల కాస్థానంబు కామేశ్వరీ. 538

† టిప్పణి యజ్ఞయాగములు ఇట లోకవ్యవహార మనుసరణీయము,

మ॥ కొడుకుల్ మూఁగురలోన నొక్కఁడు కడుం గుఱ్ఱండు జ్యేష్ఠుండువి
ఱేఁడి గాఁ డుత్తయపూయకుం డెదియు దారిం దెన్ను లేకుండనుం
డెడి సన్యాసిప్రవృత్తి; మధ్యముఁ డెటేనిన్ బ్రాజ్ఞుఁడే గాని చి
క్కఁడునాయాజ్ఞకు నున్నప్రాజ్ఞత యెటోకన్పట్టుఁ గామేశ్వరీ. 539

మ॥ ధనమార్జించిన దుండుఁగాక అది నెందాఁకన్ మముం బ్రోచు నం
దను లార్జింపరు నేను వృద్ధుఁడను సత్రం బట్టు లుండున్ భవ
ద్ఘనకారుణ్యముకల్మి మద్గృహము, వెన్కన్ గాశి ని న్నన్నపూ
ర్ణను బ్రార్థించితి నాదు ప్రార్థన యథార్థంబయ్యెఁగామేశ్వరీ. 540

మ॥ "పదివే ల్వచ్చును నాకుసాలు కనుచున్ భావించువారొక్కఁడ ఱేఁ
బదివేల్ రొక్కమునిల్వయున్న" దని యాపాదించువారొక్కఁడ ఱి
య్యది నీచిత్త మెఱుంగుఁగా! జనని సత్యంబో! అసత్యంబొ? త్వ
త్పదధూళున్ గలిగించు నెంతటి యశోభాగ్యంబు కామేశ్వరీ. 541

మ॥ "ధనలోభం బొకఁ డంకురించినది వార్ధక్యమ్మునం" దంచు ము
న్ననినాఁడన్ మఱియీరహస్య మది నీయాంతర్యమే తక్క నే
మనుజన్ముండు నెఱుఁగఁ డేధనికునిం బ్రార్థింపలే దిట్లు జీ
వన మాశ్వాసనివృత్తి నేగఁగ నినుం బ్రార్థింతుఁ గామేశ్వరీ. 542

*మ॥ "భవితవ్యం బెటు" లన్న శంకయె ననున్ బాధించెడిన్ బ్రాప్తకా
లవిశేషజ్ఞునిభంగి వర్తిలితి వాలాయమ్ము నే; నిప్పుడో
తెవులున్ వార్ధక మేకమయ్యె నెటులో దీవించి నాకున్న గా
రవము న్నిల్పు" మటంచు సారెకు నినున్ బ్రార్థింతుఁగామేశ్వరీ. 543

మ॥ అనుకూలమ్ముగ గాలమేగినది నాకావంతయున్ లోటులే
దెన్ను బైకిం బది లోపు ప్రాయమున నే సిద్ధుంటి నాయంత నిం

---

* టిప్పణి—ప్రాప్తకాలజ్ఞునికథ. భారతమునశాంత్యానుశాసనిక పర్వములలోఁ గలదు.

దనుక న్నేఁ జరియించుచుంటి నిటులే తక్కున్ శరత్తుల్ దోలం
గ నోసర్చ న్నిను వేడికొందు జననీ! కైమోడ్చి కామేశ్వరీ. 544

*మ॥ తనయార్జించినయార్జనన్ దినునరున్ ధన్యుంపుగాఁ బెద్ద లెం
చిన దేఁ "గా దనఁగాని పుత్రికృత సుశ్రీభోగియా తండ్రి నా
తనికన్నన్" ఘనుఁ డందు, నేమనిన? వార్ధక్యమ్మునం దత్యాచిం
తనుఁదక్కం గొనఁ డాతఁ డేయితరచింతిన్ సుంత కామేశ్వరీ. 545

శా॥ ఈగ్రైశ్వర్యము నందె మజ్జనకుఁ, డాయీ భాగ్యమున్ గాంచలేఁ
డాయె న్నాదు పితామహుం; డతనిపేరై నట్టి నేమాత్ర మా
యీగ్రైశ్వర్యము గాంతునే? సుతుల నే "నింగ్లీషు"లో దింప లే
దా "యింగ్లీషు" కుమాత్ర మిష్ట గలదే? అర్ధాప్తి కామేశ్వరీ.546

మ॥ పనికై వారిని పేరిఁ గాల్లఁ బడుచుం బ్రార్ధించు నైచ్యంబు న
న్నును వేధింపద హూణభాష సుతులందున్ లేమి, సంతోషమే
యను కొన్నన్ బ్రకృతప్రపంచగతియో? యావత్తు"నింగ్లీషు"తోఁ
జనుచుండెన్ జనుఁగాక నాకు నిదియే సంతృప్తి కామేశ్వరీ. 547

మ॥ సుతులన్విద్యకునొప్పఁజెప్పఁడఁట; సంస్తుత్యుండుమా తాత, త
న్ని తమల్పృచ్ఛయొనర్ప "మత్సుతుల కాయీవిద్యలేమిచ్చు"మ
చ్చతురత్వమ్మును నేర్వఁగ రాదె! అది నిచ్చల్ పేరుచేకూర్చు నం
చతఁడున్నట్టులు వింటిఁ దండ్రియిటు వ్యాఖ్యానించెఁ గామేశ్వరీ 548

♦మ. సరిదారందఱుఁ బుత్రులందు బహుళైశ్వర్యంబు గల్పించుభూ
వరవిద్యల్ చదివింప నేను నిను మత్స్వాంతమ్మునన్ నమ్మి దే

---

*టిప్పణి శ్లో. ఉత్తమం స్వార్జితం విత్తంమధ్యమం పితురార్జితం.

• టిప్పణి "శ్లో॥ ఆయు ఛిన్నం ప్రయచ్ఛతి" శ్లో॥ యో మే గర్భగతస్యాఽ
పివృత్తిం కల్పితవాన్ ప్రభుః, శేషవృత్తివిధానాయ సుప్తః కింను మృతోఽథవా

వరహాస్యమ్ము లెఱుంగఁ జేయు మనగీర్వాణంబె శిక్షించితిన్
ధర నన్నం బిమనట్టి వాయువులె పద్యల్ గావు కామేశ్వరీ. 549

శా॥ మాతా తెంతయొ యుక్తిసంగతముగా మాధుర్యసౌందర్యమ్ముగాఁ
జేతోమోదకరమ్ముగాఁ బలుకు వాక్సిద్ధుండు; నాకేమి "ఆ
చాతుర్య మ్మొకకొంత వచ్చె" నని విజ్ఞశ్రేణి వాకొన్చు గ
నోతల్లీ! యెదియేని నీదయయె యను చూహింతుఁ గామేశ్వరీ. 550

మ॥ పొగడుంబోతును గాను గాని పొగడుంబోతున్ బలెన్ మీమహత్త్వ
మ్ముగ వర్ణించితి "ముష్టియే"యను మదేమో "ముష్టి కా"దన్నరీ
తిగ నే నెత్తితి, సర్వ మీవెఱుఁగు దో దేవి? నిను న్నమ్మి నే
నగుఁ బాటున్ గనకుండ న న్మనిచె నానందింతుఁ గామేశ్వరీ. 551

శా॥ నూటల్ దెచ్చిన వేలు దెచ్చినను నేనుంగుల్ గుఱ్ఱాల్ పల్లకీ
లారోహించిన నేరివో? యగుటచే నాసర్వమున్ ముష్టిలోఁ
జేరున్ "జిన్నయుఁ బెద్ద" యంచు నలఘుప్లీన్ 'రెండు క్లాసుల' కవి
స్వారాట్టుల్ తుది 'క్లాసు' వా రనుచు నే భావింతుఁ గామేశ్వరీ 552

మ॥ ఒకప ల్లున్నది నాకు, విఘ్నపతినో? ఒక్కండె కన్నుండె నా
కకవీంద్రుండనొ? తెల్పు మమ్మరో? భవత్కారుణ్య మీనాకుఁ ద
క్కక దేవత్వము నిప్పుడే యిడినటుల్ గాఁదోఁచుఁ జిత్రంబు వా
ర్థకదోషాలకుఁగూడ నబ్బె నిటు సార్థక్యంబు కామేశ్వరీ. 553

మ॥ ఎపుడున్ వ్యాధికి నర్ఘ్యపాద్యములుగా నెన్నెన్నొ మందుల్ సమీం
పపుగూటం బదిలమ్ముఁ జేసికొని నిన్ ధ్యానించుచున్ మీయువ
డ్డపుడెల్లన్ భగవచ్చరిత్రములు వ్యాఖ్యానించుచున్ దల్లి! నేఁ
గృపణత్వ మ్మెడగాఁ జరింతు నిది నీదే చల్వ కామేశ్వరీ. 554

మ॥ ధరణిం బూర్తిగ నేలుఁగాక ఘనవిద్యాంసుండె యావజ్జగత్కీ
ర్తిరమన్ దిక్కుల నించుఁగాక నిను భక్తిన్ గొల్చుభాగ్యంబు చే

కులుకున్నట్టి భవమ్ము వ్యర్థ మది చేకూరన్ భవద్దాస్యమే
పరమోపాయము దానికోసమె నినుం బ్రార్థింతుఁ గామేశ్వరీ. 555

మ॥ అది జన్మాంతరపుణ్యలేశము సహాయంబైననే గాని పు
ట్టదు కాని మ్మిపుడే "యొసంగు" మని వేడంబోను నీచిత్త, మె
ప్డు దయోద్రేకము గల్గు నప్పుడె వెసంబూరింపుమీకోర్కి, యె
య్యదియున్ దీనికి సాటి రాదెటీఁగియే ప్రార్థింతుఁ గామేశ్వరీ. 556

మ॥ దయ నీకున్ జనియించు లోపున నినున్ ధ్యానింపఁగాఁ దగ్గ వి
ద్యయు సత్త్వమ్మనుమాత్రమి మ్మివియె యాధారమ్ముగా నీదయో
దయసంపాదనకై యతించెదఁ గృతార్థత్వమ్ము చే కూర దే?
అయసంధాత్రివి నిన్ను నమ్మి చెడువాఁ డంచున్నె? కామేశ్వరీ. 557

మ॥ కొడుకుల్ గూఁతులుమన్న రాండ్రుమనుమల్ గొండంతబల్గమ్ము చే
సెడి శుశ్రూషకు నెన్నిరెట్టులో భవచ్చిత్తంపుమెత్తందన
మ్మిడఁగానేర్చు సుఖంబు; దీని కొక హద్దే లేద యేలోకమం
దడుగుం బెట్టిన వెంబడించి చనుభాగ్యం బిద్ది కామేశ్వరీ. 558

మ॥ చదువున్ సందియ మింతె సాఁగ నెటులో సామర్థ్యమున్నంతలో
గదిలో శయ్యఁబరుండి నిన్ను మదిలో గానంబు గావించుచు
న్నది నాబొంది, భవత్ప్రసాద మిటులున్నం జాలు సాధింతు నీ
పదసాన్నిధ్య, మనుగ్రహింపుము ననున్ భక్తుండఁ గామేశ్వరీ. 559

శా॥ దేవీ! నీనవరాత్రపూజలని యెంతేఁ బేర్మి నన్నున్ దినా
ల్యావాసుల్ వణిజుల్ సభార్థ మట కాహ్వానించినా శ్రేష్ఠుఁడు, నా
చేవన్ బాయుట వారెఱుంగరు, భవత్సేవార్థ మవ్వారల
న్నీవే ప్రేరణ సేసితే మొ! యిదియేవిక్రమ్ము కామేశ్వరీ. 560

మ॥ పరిశీలించితి నేఁటిప్రొద్దుటను మద్వ్యాధిస్వరూపంబు పెం
పటినట్టుల్ పొడకట్టె వచ్చినది యాహ్వానంబు మధ్యాహ్న మీ

సరసత్వమ్ము గణించి యేగుటకు నుత్సాహంబు జన్మించె నీ
చరణారాధనమందుఁ బాల్గొనిన దే జన్మంబు కామేశ్వరీ. 561

మ॥ ధనలోభం బొకఁడంకురించినది వార్ధక్యమ్మునం దంచు నే
మును పేచెప్పితి దానికై యెటకు నేఁబోనేస్తు రుగ్ణుండ నా
జనిసాఫల్యము నీయధీన మనుచున్ జర్చింతు నెల్లప్పు డీ
ఘనకార్యమ్మున స్వార్థతీర్థముల కైక్యం బబ్బెఁ గామేశ్వరీ. 562

*శా॥ రూపం బెక్కుడు గల్గు భార్య నొకశత్రుంగా బుధుల్ సెప్పి రే
నాపద్యమ్మునఁ జేర్తు రమ్యకవనం బాలాటిదే యంచు నా
కీపట్లన్ బరమానుభూతి గల దాయీ సన్ వృథా ద్వేషియై
రేపున్మాపును దిట్టు మేటి యిది నేర్పెన్నాకుఁ గామేశ్వరీ. 563

మ॥ చనియెన్ గీర్తియొ; లేకకీర్తియొ! జగత్సంచారమున్ జేయు; దా
ని నిటుల్ రమ్మని మాఱుపుంత నడుప న్నేర్పుండునే? లోకమె
ప్పినవానిన్ బరమేశ్వరుండయిన దేబెంగాఁ బ్రసంగించి నె
గ్గునె! తల్లీ! కడు సిగ్గుచేటుగద! యీకోపంబు కామేశ్వరీ. 564

శా॥ వెంకం డిప్పుడె పుట్టఁగా వలెనె? మద్విఖ్యాతి కడ్డంకి ఆ
పొంకం బీయనకైతలే, దనుచు సభ్యుల్ పల్కువా, రంచు లో
నింకన్ జాలని యీసు పెట్టుకొని యేయేపుంతలో ద్రొక్కునీ
హంకారమ్మును నీవు మెత్తు వని నే నన్కొను గామేశ్వరీ. 565

మ॥ అవిమర్శమ్ముగ వచ్చి మీఁదఁబడిన న్నాలమ్మున న్నిట్టలే
క వృథా దూఱులు దూఱుపూనికి గనినే దుఃఖింతునా? రార! యే
కవి యిద్దానికి సమ్మతించు నని, లోకం బుండె నీ వుంటె వి
ట్టి విరోధమ్ము చితం బటం చెవఁడు పాటింపండు కామేశ్వరీ. 566

శా॥ నీకున్ బిల్లలు జెల్లలుం గలరు వర్ణింపంగ బల్ మేటి సు
శ్లోకుం డాపతి పుట్టినిల్ సకలమున్ లోకంబుతో పాటుగా

---

* టిప్పణి శ్లో॥ భార్యారూపవతీ శత్రుః పుత్రశ్శత్రు రపండితః॥

నే కన్నట్టిడి, నత్తమామ లెటనేసిక గల్గుచోఁ జెప్పునే
మో? కాంతుం డెపుడేని నీవడుగుచో యోజింపు కామేశ్వరీ. 567

శా॥ నీపెండ్లిన్ జరిగించు మాతృకలతో నీకెట్టి బాంధవ్యమో?
ఆప్తవ్యాంగనలందు నొక్కరితి నీ కా నత్తగా కన్నచో
నాపత్యున్మన మామగా రెవరు? నీవాత్మేశుఁ బ్రశ్నింతు నే
నీ పేరొక్కఁ గలండే మొ? కన్గొనుము సవిద్యానిఁ గామేశ్వరీ. 568

మ॥ జననీ! నీమప్రసాదమే సకలమున్ సాధించి నన్ మన్నె నం
దను లారోగ్యము గొంటకేమి, మఱియు న్నాజీవితం బెప్పుడున్
ధనధాన్యాదులలోటులేక యొలమిన్ ధన్యంబుగా నుంటకే
క్షి నినుం గొల్చుటె హేతు, వన్యఁ మిఁక లేనే లేదు కామేశ్వరీ. 569

మ॥ తమకాన్ దగ్గని దానిఁ గోరుదురు సంతాన మ్మటం జొక్కప
ద్యము మున్ జెప్పితి దానికిన్ ఫలము సంప్రాప్తించె శ్లేషించున
ర్థము నీనెమ్మది కెక్కనంచుఁ దలఁతున్ దల్లీ! మఱింకెప్పుఁ దో
కముదగ్గున్ వినకుండ జీవితము నెగ్గన్ జూడు కామేశ్వరీ. 570

మ॥ పెదకుట్టున్ గడుఁ బిశితుం బొనరించెం బిన్నన్నపూడిదగ్గు, ని
న్నెదలో నిల్పి భజింప నేఁటి కది తా హెచ్చంతయున్ దగ్గి యు
న్నది, యిష్టయ్యది మధ్యమున్ గలఁచెడి న్నాతల్లి! యేమందు నీ
పదభక్తుండను వేంకటేశ్వరుఁడ నన్ బాధంతె కామేశ్వరీ. 571

మ॥ కవి వాఁ డయ్యె నిను న్నుతించి యడుగంగా నేరఁ డీరోగమున్
దవు దవ్వో గతిఁ జేసి ప్రోవు మని; నీదాస్యానకేగాని లోఁ
గవు దూరోగము లే నెఱుంగుదును నిక్కం బింత నాకుట్టుకై
స్తవమున్ జేసెద వాని కామయము నిష్కాసింపు కామేశ్వరీ.572

మ॥ పితృవిత్తం బగుకైత యీశోమదునే ప్రేమించె దీర్ఘాయురు
న్నతికిం బాత్రము చేసి యామయము మొగిన్ దావవ్వగాఁ ద్రోసి నన్

గృతకృత్యం బొనరింపు మన్నిటికి నిన్నే దిక్కు గా నమ్మి జీ
వితము న్నెట్టుచునుంటి నీ కివె నతుల్ వేవేలు కామేశ్వరీ. 573

శా॥ అంబా ని న్నిపు డొందు గోరెదను నే నాజన్మమున్ బ్రహ్మచ
ర్యం బూనం బ్రయతించియున్ దుదకు గార్హస్థ్యమ్మునన్ బ్రుంగి సం
దర్భంబం దీఁతకుఁ బడ్డపోల్కి మిగులన్ దంటాకు లొన్నైతి న
న్నుం బాలింపు మరుగ్ణతాగరిమ సంతుం గూర్చి కామేశ్వరీ. 574

మ॥ కొడుకుల్ గూఁతులు మన్కరాండ్రు మనుమల్ గోడండ్రు నింకేరొ నన్
జడిపింపన్ దొరకొండ్రు రుగ్ణులయి నీసాహాయ్యమున్ జేసి యీ
పెడఁద న్నేఁ దరియించుచుంటి, మఱి నాపెంపెల్ల నీచల్వయే
"అడియన్ దాసుఁడ" నంటి సంతునకు సౌఖ్యంబిమ్ము కామేశ్వరీ.

శా॥ చీకున్ జింతయు లేని జీవితము నాశింతున్, దదర్థమ్ము మ
త్తోకమ్మున్ సుఖవంతమున్ సలిపి యస్తోకాయురారోగ్యసు
శ్రీకమ్మున్ బొనరించి ప్రోవు మని ప్రార్థింతు న్నినున్, వైళమే
యీకుట్టున్ బ్రిదికించి సాఁకుము మహేశీ! తల్లి కామేశ్వరీ. 576

శా॥ నాకున్ సంసృతిభీతి హెచ్చఁ దొడఁగె న్నానావిధాలన్, బహు
శ్రీకుల్ గూడఁ దరింపనేరనిది యీచి, కేను సామాన్యుఁడ
న్నీకారుణ్యముకల్మి వార్ధక మెటో నే నెట్టుచున్నాఁడ నీ
పాకంబున్ జెడకుండఁ బ్రోవుమనుచుం బ్రార్థింతుఁ గామేశ్వరీ577

శా॥ నాకున్ గల్గిన శ్రేయ మేది యయినన్ నాశక్తిచేఁ గాదు నీ
డౌ కారుణ్యముచేతనే; యిదియు నేఁ బ్రాణాలతోనుంటునం
దాఁక న్నిల్పి యనుగ్రహించి మెటులో "ధన్యుఁడు పేఁడన్యశ
శ్రీకి న్నన్ గుఱి సేయు మంచును నినున్ సేవింతుఁ గామేశ్వరీ. 578

మ॥ బెదరుం జెందుకొలంది వేగిఁగయి యెదో పెన్యాత మన్నట్లుగా
బెదరింపంగఁ దొడంగె సంసృతి నను న్, వృద్ధుండ రుగ్ణుండఁ ద్వ

త్పదభక్తుండఁ గదమ్మ; నాయెడల నిర్దాక్షిణ్యముం జూప కా
పద దాఁటించి యనుగ్రహింపు మనుచుం బ్రార్థింతుఁ గామేశ్వరీ 579

శా॥ బండల్ దప్ప మృదుస్వభావు లెవ రీపాపిష్ఠసంసారమం
దుండ న్నేర రటంచుఁ దోఁచెడిని నాకో యమ్మ "ఆ"లన్నయా
దండాగొండెడియె దీని సంతతిని సంధానించు, సంసారికీ
గండంబుల్ భవదీయమైన దయచే గట్టెక్కుఁ గామేశ్వరీ. 580

మ॥ తలఁచే, "గొంతెమకోరికల్" నిను నెడందన్నమ్మటన్ గోరుదున్
విరస మ్మాపని యం చెఱింగి, యిటులో విశ్వేశి? నేఁ గోరుటల్
తరణోపాయము వేఱు లేకయసుమీ తల్లీ; కటాక్షించి దు
స్తరసంసారము దాఁటఁజేయుము భవద్భక్తుండఁ గామేశ్వరీ. 581

శా॥ ఏ రాజన్యుని నేను యాచకుఁడనై యీరీతి దీనమ్ముగాఁ
గోరన్ లేదు తమంతఁ దా మిడుటె నాకున్ జేకుఱె న్నేఁడు సం
సారం బీదృశమైన యాచకత నాసాదించె నా కెట్టులో
పారంబున్ గనఁజేయు మింతియ నినున్ బ్రార్థింతుఁ గామేశ్వరీ. 582

మ॥ భరియింప న్వశమైనపట్టున నినుం బ్రార్థింప నోయమ్మ? దు
ర్భరమై యున్నది వ్యాధి, యిప్పు డెటులో బాధాపనోదమ్ము నీ
కరుణన్ గల్గవలెం గ్రమక్రమముగాఁ గష్టమ్ము హెచ్చె న్ననున్
దఱితో నాదుకొనవ్వలెం గరిక్రియన్ రక్షింపఁ గామేశ్వరీ. 583

శా॥ నిండన్ దాపగుచుండె డెబ్బదియు నీ నేర్పెట్టిదో? యెట్టులో
గండంబుల్ తొలఁగించి ప్రోచితివి నీకారుణ్యసంపత్తి నన్
బండం జేసి రుజావిపాకము భరింపన్ జేసె నాశ్చర్య మా
చుండు న్నేఁటిమదీయజీవిత, మిదే యోగంబా? కామేశ్వరీ. 584

మ॥ ఎన్బై దాఁటు మదీయ మాయు వనుమానే సత్యమై యున్నచోఁ
గను మేదో సదుపాయ మామయము నిష్కాసించునద్దాని; ని

న్నని శంబు న్నుతియించుకొంచు సుఖనై యద్దాని బోసేతు దు
ర్వినియోగం బొనరింప నమ్మ శరణార్థి న్ననుఁ గామేశ్వరీ. 585

మ॥ చిర మాయుష్యము నిల్చు నంద్రదు తనుపుష్టిం బట్టి; అట్లేని ము
ష్కరు లుండన్వలె దీర్ఘకాల మదియున్ గన్పట్ట, ద స్మాదృశుల్
వఱదుల్ వోలెఁ జిరంబు వర్ధిలుట నీవాత్సల్యమో? యేమొ? యీ
శ్వరి! నీమాయ నెఱుంగ మాదృశులకున్ శక్యంబె? కామేశ్వరీ. 586

మ॥ కలలోఁ జూచితి విష్ణుదేవళ, మటన్ గళ్యాణ మద్దాన భ
క్తులు శ్రావ్యమ్ముగఁ బాడుకీర్తనలు, తద్గోష్ఠ్యర్థమై ధర్మక
ర్తలు నన్ బిల్చి బహూకరించి, రిది సర్వంబున్ శుభోదర్కమౌ
కలయై నీదయకల్మి వ్యాధి సుడఁగంగాఁ జొచ్చెఁ గామేశ్వరీ. 587

మ॥ సుతుని న్మన్నిచితి నన్ను మన్నిచితివి నీస్తోత్రమ్ము న న్నేచుదు
ర్గతి దూరస్థముగాఁగ నెట్టె, నిటులే గండమ్ము లెన్నేని దాఁ
టితి నీయాశ్రయణమ్ము కల్మి, రుజ పీడింపంగ నేమయ్యె స
ద్గతికి న్మార్గముఁ జూపె దీనికి నమస్కారమ్ము కామేశ్వరీ. 588

శా॥ అప్పాజ్యోస్యుల కృష్ణశాస్త్రి కృతికై యర్థించె నీమీఁద నేఁ
జెప్పంగా దొరఁకొన్న యీశతకమే శేషించి యున్నట్లు నేఁ
జెప్పన్ సంతసమంది యిమ్మని వెసన్ జే సాచె నారోగ్యమున్
దప్పం జేయవయేనిఁ గల్గెడిఁ గృతార్థత్వమ్ము కామేశ్వరీ. 589

మ॥ పగనైనన్ వగనైనన్ నీనుతిని సల్పం బూనువాఁడేకదా?
జగదీశాని; కృతార్థుఁ, డిఁకొకరుఁడో? సర్వంసహాచక్రముం
దెగి పాలించునుగాక తుట్టతుదకున్ దీనుండె, కాఁబట్టి నిన్
బొగడంగాఁ బురికొల్పెనేని రుజయున్ బూజ్యంబ కామేశ్వరీ. 590

మ॥ దసరాపండుగునాఁటిపూజ లవిగో! దాదాపుగా వచ్చె నా
దుసమర్థత్వము నాఁడునాఁటి కధి ధ్యేగ్దో మాదిరిగా నుండె నే

ప్రసవంబో? దశమో? భవత్పదయుగిన్ వైవన్ గటాక్షించి మా
ననతృప్తిన్ ఘటియింపు మింతవఱకే నాకోర్కి కామేశ్వరీ. 591

మ॥ జననీ? చిక్కులమీఁదఁ జిక్కులుగ నన్ సాధింప నుంకించుచో
మను టేలాగు? భవత్కృపారసమున న్మంత్రించి ప్రేమించి నం
దను లారోగ్యమునందున న్మానరుపన్ బ్రార్థింతు నీకన్న నెం
దును నాకున్ గనరాదుదిక్కు, శరణందు న్నిన్నె కామేశ్వరీ. 592

మ॥ ఇదియే సంసృతినైజ మేమొకొ? యొకప్డైనిన్ మదిన్ భీతి తా
నుదయం బందక యుంట చొప్పడదు నీయూఁతమ్మునం జేసి యా
పదలెల్లన్ దరియించుచుంటిని, భవద్భక్తుండ నా కెందు నుం
డదు లో" టంచు నెఱింగియున్ బడుదు నజ్ఞానానఁ గామేశ్వరీ. 593

మ॥ అవసానమ్ము సమీపమైనటులు నా కష్టంపు దోఁపించి త
ద్వ్యవసాయమ్ము ముగింపు చేసెదవు నాయం దున్న వాత్సల్యమే
యవుఁగా కియ్యది వార్ధకం బగుట నీయవ్యాజకారుణ్యవై
భవ మేరీతి భుజింతు? నావెరవెదో పాల్పోదు కామేశ్వరీ. 594

మ॥ బ్రదుకంగావలె సంచరించుచుఁ గవిత్వం బల్లుచున్ జక్కఁగా
నది కాదేని వృథా ధరాభరముగా నాసాయ మాపాత్రతర
భ్యుదయమ్మున్ బడకింటనే గడపుటే యోగంబు నీతోడ నే
నిది మున్నె మొఱఁ బెట్టికొంటి వినినట్లే లేదు కామేశ్వరీ. 595

మ॥ కనుఁగొంటిన్ గలలోనఁ గాశిపురి గంగాతీరమున్; దానిదా
పుననే యుండిన మేడమీఁద నెదియో పాత్రమ్ము నాచే విసన్
ఘనులెల్లన్ గుమిగూడి చేసినసభన్ గన్గొంటి గంగాజలం
బున నాకం బయనంబొనర్చితి నిదే పున్నెంబొ? కామేశ్వరీ. 596

మ॥ కరుణాఘుత్వముగూడ బాధకముగాఁ గన్పట్టెడి న్నాకు నె
వ్వరు క్లేశంబుభుజిన్న నెమ్మదిని గంపం బుద్భవిల్లున్ బర

స్వరసంబంధము గల్గుపట్ల నీకుఁ జెప్పన్ శక్యమే? మెల్లరున్
జిరసౌఖ్యమ్ముగ నుండునట్టులుగ నాశీస్సిమ్ము కామేశ్వరీ. 597

శా॥ యావజ్జీవము సంసరించు టొకటే వ్యాపారమై యున్నచో
నేవెంటన్ సుఖ మంద నేర్తు నరుఁ డంచీక్షించి యాక్షించి కా
దే? విజ్ఞానులు సన్న్యసింపఁ దగు నంచేర్పాటు గావించి రే
నావెంటన్ జన కల్లవారిసుఖమున్ యాచింతుఁ గామేశ్వరీ. 598

మ॥ ఎలమిన్ వడ్డన సేయువాఁడు తనవాఁడే యైనచోఁ దాను ద
ప్పులఁగూర్చుండియు భక్ష్యభోజ్యములు సంపూర్ణమ్ముగా మెక్కు న
గ్నిలి నీ కున్నపు డేనెవండయిన నేమీ? నాకు సన్న్యాసికిన్
బలె నుచ్చైర్గతి కల్గఁ జేతువనుచున్ భావింతుఁ గామేశ్వరీ. 599

శా॥ "సీ" యన్పించి వచించె ధూర్జటి కవిశ్రేష్ఠుండు "సంసార మేఁ
జేయుంజాల విరక్తుఁ జేయు" మనుచున్ "జిక్కెందు నంచావెయం
దాయార్యుం డెటుఁ గండొ? తుట్టతుద కిట్లన్గొన్నచో లాభ మే
మీ? యంబా? యిది "సిగ్గుసి"గ్గనుచు లో నే నెంతుఁగామేశ్వరీ600

మ॥ కడుఁ జిక్కుల్ వడుచుంటి నా యెడల నీకారుణ్యము న్నించి నా
పడుకస్థిన్ దొలఁగించి ప్రోవుమనుచున్ బ్రార్థింతు నావంత యీ
యెడ నావంత యెడంద నిల్పికొని నన్నేదేర్చు మోయమ్మ? నా
బుడుతన్ మన్పఁగదమ్మ? దగ్గు త్వరలోఁ బోనెట్టి కామేశ్వరీ. 601

మ॥ కొడుకుల్ గూఁతులు మన్మరాండ్రు మనుమల్ గోడండ్రునల్లుండ్రు న
ల్గడలన్ బంధులు గల్గువాఁడు సుఖియై కాలమ్ము వోనెట్ట నీ
యడుగుల్ దక్క శరణ్య మొండు గలదే! అంబా? కటాక్షించి నా
బుడుతన్ దగ్గడఁ జేసి, ప్రోవుము నినుం బూజింతుఁ గామేశ్వరీ602

మ॥ ఎవరే దగ్గినఁ దుమ్మినన్ వెఱతు నే, నేవంవిధంబైన భీ
అవివేకం బగుఁగాక నా కిది యెటో అభ్యస్తమయ్యెన్ దనూ

భవుఁ డాద్యుం డుపదేష్ట దీనికి, నినుం బ్రార్థింతు నీధ్యానమున్
జెవికిన్ సోఁకఁగ నీకు మమ్మ? యెపుడున్ జేమోడ్తుఁ గామేశ్వరీ 603

మ॥ గురుఁడున్ మందుఁడుఁ గూడి యష్టమమునన్, గోచారరీతిన్ బొరిన్
బొరిఁ బీడించుచునుండి, రిట్టిదురితమ్ము ల్నీకటాక్షమ్ముచే
నరికట్టన్వలెఁ బెద్దకుఱ్ఱ కిటులే ప్రార్థించితిన్ బ్రోచి తి
త్తఱి నన్లో దయఁ జూపు మంబరో? భవద్దాసుండఁ గామేశ్వరీ 604

శా॥ యుక్తాహారవిహారముల్ సురిఁగె నాయుష్యంబు లౌ దేవతా
భక్తిజ్ఞానము లేడకో జరిగె నే ప్రాచీనులో దేవతా
భక్తిన్ రోగములన్ గలంచిరని చెప్ప న్నమ్మరెవ్వారు నీ
భక్తిస్ఫూర్తిని సర్వరోగములు పాప న్వచ్చుఁ గామేశ్వరీ. 605

మ॥ తనయుండే యననేఁ? యెవ్వఁ డయినన్ దగ్గన్ మొదల్ వెట్ట పి
తనయుండౌ నరియేని నాకు మదిలోఁ దాపంబు రెట్టించు నీ
గొన మెడ్డో పెదకుఱ్ఱ బాల్యమున నంకూరించె న న్నీరుజా
ధ్వనికిన్ దూరగుఁ జేసి ప్రోవుమని నిన్ బ్రార్థింతుఁ గామేశ్వరీ 606

మ॥ బెజవాడన్ గిరి నున్న నిన్ గొలుచుపై పీఁడుద్భవంబందె నీ
నిజనామమ్మగు దుర్గయన్నను పీనిం బిల్చెదన్ పీనిపై
స్వజనుం డం చభిమానముంచి కృపతో సాఁకన్వలెన్ వేగ నీ
రుజఁ గావింపు మనుగ్రహింపుము రుగార్తుం బుత్రుఁ గామేశ్వరీ 607

మ॥ తెలిసెన్ జాతకమందు నిట్టిరుజ కేదేఁ యోగమున్నట్లు నీ
బలిమిన్ బట్టి జయింపవచ్చునని సంభావించుకొన్నాఁడ నే
కలుషంబేనియు నీజపమ్ముకతనన్ గంగారుగాఁ బోవు ని
క్కలిలో నింతకు మించి సాధనము నేఁ గన్గోను గామేశ్వరీ. 608

శా॥ సంతుం గోరనివాండ్రు సైతమును సంసారప్రధానంబు త
త్కాంతాసఖ్యము సేవగించు టెచటన్ గన్పట్ట దేలాటి వి

భ్రాంతిన్ గల్పన చేసితో? యెఱుఁగగా రాదంబ? నాకుట్టి ధీ
మంతున్ బ్రోచితి ధగ్గుఁ బోనడఁచి నేమంబయ్యెఁ గామేశ్వరీ. 609

శా॥ సంతానమ్మును గాంచు తండ్రు లెటులో సంతాపమున్ బొంద శ్రీ
మంతుల్ గొందఱు సంతు గల్గమి నోరుం బ్రార్థించి కైకొండ్రు త
త్సంతానమ్మును దత్తుగా, నెవనికో తక్కన్ విచారింపఁ ద
త్సంతానమ్ము సుఖప్రదంబగుటఁ గాంచంబోము కామేశ్వరీ. 610

మ॥ తనసంతానమునందు నాత్మగుణసందర్భంబు చూపట్టు టొ
ప్పనుగా కెవ్వని కట్టినో గొనినఁ దత్పుత్రుండు తా నత్తకుం
డినఁ జింతించుటకన్న వెఱ్ఱి యొకఁడున్నే? పీరలంగూర్చి యే
మనవచ్చున్ సుఖులెవ్వరో? తెలుప శక్యంబౌనె? కామేశ్వరీ. 611

శా॥ సంతానమ్మునకే వివాహ మనుచున్ శాస్త్రంబు వాకుచ్చు నే
ప్రాంతంబందును నట్టి విప్పుడు గనన్ రావంబ? పెండ్లిండ్లు, దు
ర్దాంతాభీలవయోంధకారమునకే దాంపత్య మాపై నెటో
సంతున్ గల్గు నినున్ భజింపఁ గలుగుఁగా సౌఖ్యంబు గామేశ్వరీ 612

(సశేషము)

ఇది శ్రీ తిరుపతి వెంకటీయము సౌభాగ్యకామేశ్వరీస్తవము—

సమస్తసన్మంగళానిభవంతు.

శ్రీమత్పరదేవతాయైనమః

శు భ మ స్తు — అ వి ఘ్న మ స్తు

కృతిసందర్భము

ఉ॥ ఈగతి నింటివేల్పు పరమేశ్వరి శ్రీజగదంబఁ గూర్చి సౌ
ఖ్యాగతి యీయిహమునఁ బరమందు గడించుతలంపుతోడ "నీ
వే గతియంబ? ప్రోవు"మని యేవియొ? వెత్తిగఁ బద్యముల్ కవి
త్యాగమవేది వెంకనమహాకవి తాఁ రచియించుచుండఁగన్. 1

క॥ అప్పాజోస్యుల వంశ్యుఁడు, విప్రాగ్రణి సాహితీవివేకి కవనప్రౌం
గొప్ప నెఱింగిన యోగ్యుండప్పుడు ననుఁజూడవచ్చె నత్యాదృతితో.

క॥ తనతోఁ బ్రతాపకృష్ణుం, డనుమామకశిష్యుఁగూడననుఁగుసఖునిగాఁ
గను వెంటంగొనివచ్చెన్ ఘనుఁడగునాకృష్ణశాస్త్రికడియమ్మనకున్. 3

వ॥ గుంటూరుడిస్ట్రిక్టు చీరాలగ్రామమునుండి సప్రయత్నమ్ముగా వచ్చిన యావృద్ధపండితుంగాంచి గౌరవించి యాతండుసభక్తికమ్ముగా నిడిన ఫలపుష్పాదికమ్ములను సాదరమ్ముగఁ గైకొని యుచితాసనమ్మునఁ గూర్చుండ నియమించి యథావైభవమ్ముగ నతిథిసత్కారం బొనరించి స్నానసంధ్యాద్యనుష్ఠానంబులొనర్చి భుజించి విశ్రమించి గతప్రయాణపరిశ్రముఁ డయిన యయ్యతిథికే నిట్లంటి. 4

తే॥గీ॥ చాల దూరమ్మునుండి యిచ్చటికి మీరు
వచ్చితిరి పెద్దపనియుండవలయు మిమ్ము,
నలప్రజోత్పత్తివత్సరమందుఁ గంటి
జ్ఞప్తిలో నుండె మీచేయు గౌరవంబు. 5

వ॥ నేను నూజివీటిసంస్థానమ్మున సపుత్రచ్ఛాత్రమ్ముగా నున్న సమయమ్మున మీరు మాయూరు నానిమిత్తము వచ్చుటయుఁ బిమ్మట

నేనున్నచోటు వెదకి కొనుచు నూజివీటికే తాము వచ్చుటయుఁ బిదప నక్కాలమున్న మీగ్రామమున్న జరుగుచున్న శ్రీకూర్మదాసు గారి సప్తాహమహోత్సవమునకు మీచే నాహూతుండనై నేను సపుత్ర చ్ఛాత్రముగా నూజివీటినుండియే వచ్చుటయు నన్ను మీరు రైలుస్టేషనునుండి మేళతాళములతో గజారోహణాది సమ్మానములతో భవద్గృహమ్మునకుఁ దీసికొని యేగుటయు నయ్యెడ జరిగిన నాయుపన్యాససభలును అది యిది యననేల? అప్పటి సర్వంబును నాకు జ్ఞప్తియందున్న యది—అది యటులుండె. 6

తే॥గీ॥ మున్న వేసవిలో మీరు నన్ను సబహు
మానముగఁ బిల్వనంపినమాట శిష్యు
డీతఁ డేతెంచి చెప్పె నే నెండకాల
మగుటచే రామిఁ దెల్పితి నది యటుండె. 7

క॥ మీదత్త్వపుత్రికుండా, మోదమ్మున నున్నవాఁడె? ముఖ్యమ్ముగ వి
ద్యాదృతి వానికి గలదే?, యేదియిచటికీరువచ్చు హేతువు చెపుఁడీ. 8

క॥ "ఊరక రారు మహాత్ములు" కారణమే దేని యున్నఁగాని యనుచు నే
నారంగ నడుగుట మునల, ధీరాగ్రణి నాదు శిష్యుఁ దెలుపు మనవుడున్.

వ॥ ప్రతాపకృష్ణమూర్తి శాస్త్రియు సవినయమ్ముగ నిట్లని చెప్పం దొడంగె, మహాశయా! యీయలఘుండు చీరాలపురమ్మున నుండు బ్రాహ్మణ సంపన్న గృహస్థులలో నొక్కండు విద్యావినయధురీణుండు, ఆపట్టణమ్మునందలి సంపన్నులగు వైశ్యాగ్రిణులకెల్ల నీయన యందపరిమిత గౌరవము, పేరిక వ్వారల కితఁడు పురోహితుడయ్యు నయ్యది పూర్వకాలమర్యాదలు గలదిగాని "చక్రే ధాతా పురోహితమ్" అను శ్లోకార్థమునకు గుఱి కాఁదగినది కాదు. ఇమ్మహితుని నెడ మాప్రాంతవాసులెల్లరకును బేరిమి మెండు. మఱియు నియ్యల ఘునకు సుబ్రహ్మణ్యాభిధానుండు కద్ధుంగఢుఁ బ్రాజ్ఞుం డుండియుం

దుదకు దైవదుర్విలసితమ్మునకతన లేనివాఁడె యయ్యె నేమి సెప్పుదు నప్పటినుండియు సప్తసంతానములలో "ఖిలము గాకుండునది ధాత్రిఁ గృతియె" యను మనుచరిత్రపద్యము స్మృతికిఁ దగిలెం గాని మనబోట్ల కంతటిభాగ్య మెట్లు చేకూరుననని యెంచి తత్ప్రయత్నమునకుఁ గడంగఁడయ్యె, అదియునుంగాక యీయనకు శేషమయను నొకపుణ్యస్త్రీ కొమార్త గలదు. ఆపెకుఁ బుత్రుఁడు కలిగినచో—

"విద్యతే యది సుతాపుత్రి స్స పాత్రంభవే న్మ్రత్తేః పుత్రిణఏవ॥"

అను న్యాయానుసారమునఁ దరింపవచ్చు ననియు నెంచెంగాని ఆపె కింతవఱ కొక్కపుత్రికతక్కఁ బుత్రభాగ్యము లభింపదయ్యె. ఆపె భర్త మీకుఁ బరమాప్తులు శ్రీ శిష్ట్లా హనుమచ్ఛాస్త్రిగారి స్యాలకులు పాతూరిరోశయ్యగారిని దామెఱిగియే యుందురనుకొందును. అక్కతన నీయార్యునకుఁ బున్నామనరకోత్తరణమ్మునకై దత్తపుత్రస్వీకారం బనివార్యంబయ్యె, నాసమయమ్మునఁ దమ్ము రప్పించి తమవలన నేదేని కృతిగైకొని సమ్మానించి భవదాశీర్వచనము నందవలెనని నన్నుఁ దమసన్నిధి కంపుట తమ రెఱిఁగినదియే కాన విస్తరింపను. ఈయనకు దత్తపుత్రస్వీకారమాత్రమున మనము శాంతాకాంక్షమ్ము గాదయ్యె.

చ॥ పితరుల సద్గతిన్ గుఱించి పెంచికొనందగు నెవ్వరేని నేఁ
టితులువబాలకుల్ వలుపుఠీవుల కేమతరమ్ము లిట్టటుల్
గతిచెడి ఘోరమైన నరకమ్మునఁ గూలుట నిక్కవమ్ము సం
తతికి ఫలమ్ము వోవుతఱి దాపరమయ్యె నికేటిదత్తతల్.

ఈపద్యము తమదియే కాన నిందలికష్టసుఖమ్ములు వివరించుట పునరుక్తప్రాయంబ యగు, నాద్వారమ్మునఁ దమకుఁ దనమనోరథమ్ము నివేదించుకోఁ దలఁచి నాతో నిఖిలమ్ము వాకుచ్చి వెంటఁబెట్టుకొని

యరుగుదెంచె. పిమ్మట సర్వమునకును దేవరయే ప్రమాణము అని మఱియును 10

క॥ కని పెంచి పెద్దఁ జేసిన
తనయులె యిక్కాలమందుఁ దమకు
విహితమగు పని యెడ విముఖత చూపుట
యనుభూతము తడవనేల యీవిషయమిఁకన్. 11

చ॥ బెడఁదకె గాని పెంద్రఁగని పెంచుటయున్ గొని పెంచుకొంటయున్
గొడుకులవల్ల సద్గతులు గొన్న గృహస్థులు చాలఁ దక్కు, వి
య్యెడఁ దమ కేదొ పాత్రమున నించుక చర్చ యొనర్చి "ప్రాజ్ఞులీ
గొడవకు సమ్మతింప" రని కూడ లిఖించుట నే నెఱుంగుదున్. 12

వ॥ నేనకాదిమ్మహితుండును దమపాత్రమ్మునందలి యీవిషయంబు సమగ్రమ్ముగఁ బఠియించినవాఁడే యని వెండియు. 13

క॥ ఈవిబుధు భార్య మిగుల ద
యావతి సుగుణాలవాల యభ్యాగతపూజా
వేశిని పున్నమ శ్రీ
దేవికి సాటి యగుఁ గదుఁ బతివ్రతయనఘా? 14

క॥ పతికిన్ బలె నాయమకున్
గతియెడఁ గౌతుకము కలదు కృతకృత్యత మీ
కతనం గలుగవలయు నని
మతిమంతుం డతఁడు వల్కి మఱి యిట్లనియెన్. 15

వ॥ ఈ కృష్ణశాస్త్రిగారికిఁ దామొనర్చినగ్రంథమ్ములన్నియుఁ గంఠపాఠము, ఈయనపాండిత్యము శుష్కమాత్ర పాండిత్యము గాదు. గురుశుశ్రూషాపూర్వకమ్ముగ నాయాయీ విద్యల నభ్యసించె, జ్యోతిషము స్కంధత్రియమును శ్రీ కుప్పా నాగేశ్వరశాస్త్రులవారియొద్దను, స్మార్తము లోనైనవి శ్రీమల్లాది హనుమదవధానులవారి యొద్దను

బండ్లమూడి రామశాస్త్రిల వారియొద్దను, బండ్లమూడి గురుమూర్తి శాస్త్రిలవారియొద్దను సుగృహీతనామధేయులు శ్రీమల్లాది రామకృష్ణ చయనులవారియొద్దను నభ్యసించె, మొదటిగురువు తండ్రి గుండయ్యగారే చాలవఱకు విద్య నుపదేశించిరి. పిమ్మట నేలపట్ల శేషయ్యజోస్యులు కొంతకాల మొజ్జతికె మొనర్చిరి. 16

*క॥ పలుమంది గురూత్తములం గొలిచి
యనుగ్రహము వడసి కోవిదుఁడై యీ
యలఘుఁడు ధనధాన్యాదులఁ
దులఁదూఁగెడి నితనిఁ బోలుదురె సామాన్యుల్. 17

క॥ ఈతని వంశం బెంతయుఁ బూతము శ్రోత్రియతచేఁ బ్రభూతము వి
ద్యాన్వితుండుగానిపూరుషుఁడీతజ్ఞునివంగడమున నేలేఁడెందున్. 18

---

*ఏతత్కృతిభర్తృకృతకాశయుక్తి సంవత్సరపంచాంగపీఠికనుండి

అథగురునమస్కారః.

శ్లో॥ శ్రీమచ్ఛ్రీరామచంపూమణిముఖ కృతికృద్బండ్లమూడ్యన్వయ శ్రీరామస్వామిశాస్త్రీ ప్రథమగురురభూ న్మామకేకావ్యబోధే।వ్యాఖ్యాతాతత్కృతీనాం తదనుజతనుజస్తర్కవేదాంతదక్షః।పశ్చాదాసీద్గుర్మే గురుపదసహితోమూర్తిశాస్త్రీకృతీంద్రః॥ శ్లో॥ మల్లాద్యన్వయరామకృష్ణవిబుధో మంజూక్తిపుంజాకర। శ్శాస్త్రేఽవ్యాహతకౌశలఃఖలమతప్రధ్వంసమధ్వప్రియః । యజ్వావిద్వదుదారభూపతి సభోపన్యాసధన్యాత్మక । స్తార్తీయీకగురుర్బభూవమమసత్సాహిత్యశేషోదయే॥ శ్లో॥ స్మార్తకర్మప్రబోధేఽభూత్।గురుర్మమగిరాంనిధిః।మల్లాది వంశ్యహనుమద్వధానీబుధపుంగవః॥శ్లో॥ జ్యోతిషశాస్త్రేభాగత్రయమాస్తే తత్రమత్పితైవాదౌ । గురురభవచ్ఛేషాంశే గురురభవన్నేలపట్ల శేషజ్ఞః॥ శ్లో॥ ప్రఖ్యాతశాస్త్రపరితిభాస్వతంత్ర కుప్పాన్వయో మేగురురంతిమోఽభూత్।నాగేశశాస్త్రీనిఖిలేఽవశిష్టే । సిద్ధాంతభాగేశివతాతిమూర్తిః ॥శ్లో॥ దివ్యాశీస్సుస్వరదాననాస్విలసత శ్శిష్యప్రశిష్యేస్సదా । దీవ్యద్దేవమునీడ్యమానవిమలబ్రాహ్మీప్రసన్నాత్మనః । శత్రౌచాపిశుభపరిశంసనసపరాన్ క్షేమంకరశ్రీధరా । నేశాన్నిత్యమహాంభజేదృఢతరం । క్షేమ్యాయుర్దివ్యాన్ గురూన్॥

*సీ॥ తండ్రి గుండయ స్మార్తధర్మమ్మున నేర్మటి
తల్లి నర్సమ అన్న దానరక్త
తాత సీతయ ధర్మతత్త్వజ్ఞుఁ డాయన
భార్య వెంకమ యొజ్జబంతి సతుల
కెల్ల బుస్సంభట్టుఁ డెల్లవిద్యలకు నీ
యలఘువిముత్తాత యతనిపత్ని
అయ్యరుంధతియె మణమ్మ యాయమ పేరు
బుస్సమభొట్టుకుఁ బూన్యుఁడైన 18

తే॥గీ॥ అల్లకృష్ణమభట్టు బ్రహ్మావతార
మయ్యనఘుతండ్రి నరసభట్టాహ్వయుండు
పేరుభట్టితనికిఁ దండ్రి వేదవేత్త
అన్వయంబెల్ల భట్టమయంబ కనుఁడు. 19

తే॥గీ॥ కృష్ణభట్టుని భార్య యుత్కృష్టచరిత
శేషమసుసాధ్వి నరసమనీషి భార్య
పేరు కామేశ్వరీదేవి మీరలాపె
పేరి కనువగు కృతి సిం డుదారహృదయ. 20

దైవజ్ఞవంశావళి.

శ్లో॥ బ్రహ్మశ్రీలలితాంకురే శృతిగృహే శ్రీవత్సగోత్రే మహ, త్యపాప్వజ్యోశ్యమహాన్వయే సమజనిశ్రీబుస్సభట్టస్సుధీః । మణ్యంబాపతిరస్యసీతయబుధ శ్శ్రీవేంకమాంబాప్రియో । జాతస్తస్యసుతః పితామమబభౌగుండయ్యకార్తాంతికః॥ శ్లో॥ సధర్మతంత్రపర్మజ్ఞః కర్మఠః కులదీపకః। దేశికేంద్రపదాంభోజమరందరసబంభరః॥ శ్లో॥ యన్మాతానరసాంబికా, పతిపదవ్యాసక్తచిత్తాంబుజా। యత్పత్నీ గిరిజాపదార్చనరతా పూర్ణాంబికాఖ్యాయుతా।విద్యాసంగ్రహణోత్సుక స్సహనుమాన్యత్సోదరస్సౌమ్యధీ । సోఽహం కృష్ణయనామకో గురువరాశీర్వాదకాంక్షిమతిః॥

క॥ మాతామహుఁడో? సుగుణ
ఖ్యాతుఁడు వెంకన్నభట్టు
కడు యోగ్యుఁడిఁకన్ మాతామహియు మహాల
క్ష్మీతన్వీనామధేయ చెయ్వులు సవిధే. 21

క॥ కృతికతన వీరినెల్లరఁ
బ్రతిష్ఠితులఁ జేయనెంచి భవదీయగృహం
బితఁ డరుదెంచెం దమ రీ
కుతూహలము దీర్పవలయు గురునాధమణీ. 22

తే॥గీ॥ ఎవరినో? గోరఁ గృతినిత్తు రీకపోరు
విజ్ఞుఁ డీయన యొకపాటి వేత్త నచ్చఁ
కెట్టులో మిమ్ము యాచించి కృతిని గొనుట
కే కుతూహల మీయన కెంతొ కలదు. 23

క॥ తనకున్ దానయివచ్చినఁ
గొనసాఁగునొ? లేదొ? తనదుకోర్కె యనుచు న
న్ననుగూడ రమ్మనియె నో
యనఘా? యీయన కృతార్థుఁ డగుఁగా కనుడున్. 24

వ॥ ఏమియున్ దోఁపక శిష్యునితో నే నిట్లంటి. 25

ఆ॥వె॥ కృష్ణశాస్త్రిగారు కీర్తికాములు వారి
వాంఛ యెంతయేని వర్ణనీయ
మిపుడు నేఁ బ్రబంధ మేమి చెప్పఁగనేర్తు?
నిపుడుకాద వయసునెడనె యనుము. 26

క॥ ఒకజన్మమునకు నొకకవి
కొకఁడె ప్రబంధమ్ము చెప్ప నొప్పెడి మతి వే
ఱొకటి రచించిన నయ్యది
సుకవిహితం బగుట యెపుడుఁ జొప్పడ దనఘా? 27

వ. భట్టుమూర్తిజన్మమునకెల్ల నొక్క వసుచరిత్రమునకే పేరు వచ్చినది. ఆంధ్రకవితాపితామహునికి మనుచరిత్రమే చేమకూరకు విజయవిలాసమే ఆ యీ కవులు మఱియుం గొన్ని ప్రబంధములు రచించి యున్నను, అయ్యవికూడ రసవంతమ్ములై యయ్యు వానికి నంతగా లోకమ్మున గణ్యత కనుపట్టదు, నాటకములు రచించుట కన్నఁ బ్రబంధ రచనలోఁ గొంత చిక్కు కలదు. అది యనుభవైక వేద్యము:— “నాటకాంతం కవిత్వమ్” అని యున్నను, అయ్యదికవితాచమత్కృతితో సంబంధించిన యభియుక్తోక్తిగాని ప్రస్తుతమునకు సంబంధించునట్టిది కాదు. ప్రబంధమనునది మన పూర్వుల శాసనములం బట్టి చూచిన నష్టాదశవర్ణనలతో నుండవలసియుండునుగదా? ఒకపరి నగరాదివర్ణనలొనర్చినకవి మరల వానినే వర్ణింపవలసి వచ్చినయెడల నెటులుండునో? విజ్ఞులగు మనకృష్ణశాస్త్రిగారికి నేను వివరింపవలసి యుండదు. వసుమనుచరిత్రలయనంతరమున నెందఱో మహాకవులెన్నియో మహాప్రబంధముల రచించియున్నను అందేయొకటి రెండో తప్పఁ దక్కినవి లోకాదరణపాత్రములు కాకపోవుటకుఁ గారణము వానియందు నూతన విషయము లేకుండుటయే యని పలువురు విమర్శకు లభిప్రాయపడుటలో సత్యము లేకపోలేదు; బాగుగనున్నను నుండకున్నను నాటకమైనచో నెట్లో రచన సాగింప వచ్చును. ప్రబంధమునకో మొదట రచనకే అడ్డు తగిలినట్లగును. శ్రవణానందరచన నాఁటికి మా కిట్టి చిక్కు లేకపోయినది. ఇతరకవుల ప్రబంధములు బోలెఁ దున్నను మేము వాని ననుసరింపకయే దాని రచన కొనసాఁగింప వలయునని యెంచికొని సాధ్యమైనంతవఱకు వారు విస్తరించిన వర్ణనలను మేము క్రోడీకరించియుఁ గొన్నిటి నసలే వదలుకొనియు నెట్లెట్లో క్రొత్తపోకడగాఁ దుదముట్టింపవలయునని ప్రయత్నించితిమి. కొంతవఱకుఁ గృతార్థత్వము కలిగినట్లు దానివ్యాప్తివలన మాకుఁ

గూడ గోచరించెడిని, తదనంతరము మఱికొన్ని ప్రబంధములు లక్షణో పరిణయాదులు మేము రచించక పోలేదు. అయ్యవి వారివారికోరికం బట్టి రచించినవి. ఆగ్రంథములకు దీనివంటి పేరుప్రతిష్ఠలు లేవు. కలుగునని మే మనుకొనను లేదు. ఆ యీవిషయముంగూర్చి తెలుపవలసి వచ్చుచో నెంతేని యుపన్యసింపవలయును. ప్రకృత మనుసరింపుదము. మీా రేదియేని కథచూచుకొని రచింపుమన్న నెట్లో రచించి యీఁగలనేమో! కాని అందుగణయతిప్రాసాదులుదక్క మీావంటి రసజ్ఞుల కానందమ్ము గలిగించు నంశముం డుటసంశయాస్పదము. అదియునుగాక వేఱొక్కటి నాయనుభవమునకు సంబంధించినది వచింతు.

క॥ తనకుం దోఁచినయంశ
 మ్మునఁ గవనము నడచెనేని ముద మది యిడుఁదా
 ధనమున కని యెవరో కో
 రినదానింగూర్చి చెప్ప కృతి హితమగునే. 28

వ॥ "మాఘే మేఘే గతం వయః" అను వాక్యము మీారు విననిది కాదు గదా? యనియేమేమో? నాకుంగలసందియములు వెలిబుచ్చునెడ నాయన యిట్లనియె. 29

క॥ నాకున్న వాంఛితం బది మీాకతనం దీరు ననియె మిక్కిలి పేర్మిన్
 మీాకడ కే నేతెంచితి నాకోరిక దీర్చవలయు నావుడు నేనున్. 30

వ. అయ్యా! అశక్యంబగు మీాకోరికం దీర్చుటకు నేనును బరిపరివిధముల నాలోచించుచుంటిఁ గాని నా కింతవఱకు నుపాయంబు పొడకట్టదయ్యె. నేనప్పుడప్పుడు కామేశ్వరిపై నాయారోగ్యమునకయి యేవో స్తుతిప్రయుక్తంబులగు పద్యమ్ములు వ్రాయుచుందును. నేఁటికి రెండేండ్లనాఁడు మొదలిడిన ఆపద్యంబు లిప్పటికి సుమారు వేయికి దాదాపుగా నున్నయవి. ఇవి యావజ్జీవమును నప్పుడప్పు డిట్లు నడచుచునే యుండుం గావున జీవితకాలమ్మున నీరచన నశేషావస్థలోనే

యుండెడిది. ఇది తమకు నచ్చినయెడల నెట్లో పీఠికవ్రాసి యిత్తునని యందలి పద్యమ్ములు గొన్ని వినిచితిని. అరసజ్ఞుం డవి విని పరమానంద భరితుండయ్యె. నవల నీయాశీఃపద్యములు చేరిచి కృతి యిచ్చునాచారము నిర్వర్తించితిని అవి యుదాహరించెద. 31

శా॥ అప్పాజోస్యులః వంశదీపకు ననర్ఘాచారునిన్ సాహితిన్
మెప్పందం దగువానిఁ బుత్రసహితున్ మేలైన సంపత్తి నే
కప్పున్ లేక సుఖించువాని ననఘున్ జ్ఞానిన్ సదారున్ యశం
బొప్పారన్ భగవంతుఁ డేలుతఁ జిరాయుస్సద్యశోదాయియై. 32

తే॥గీ॥ వృద్ధుఁ డగునప్పజోస్యుల కృష్ణశాస్త్రి
కేవిషయమున లో టించు కేని లేని
ఫక్కి జగదీశ్వరుండు కృపాళుఁడగుచు
మనుచుఁగాక యితోఽధిక ఘనత నొసఁగి. 33

మ॥ తనకై కొన్నసుతుం డుదారగుణుఁడై ధర్మిష్ఠుడై గోత్రవ
ర్ధనుఁడై దీర్ఘతరాయుడై యనఘుఁడై తల్లిన్ గడున్ దండ్రినిన్
వినయానక గనువాఁడునై నెగడ నావిశ్వేశ్వరుం డెప్పుడున్
మనుచుంగావుత విద్వదీడ్యమగు సంపన్నత్వ మింపొందఁగన్. 34

మ॥ పలుకుందొయ్యలి తోడు నీడ యయి యప్పాజోసి గేహమ్మున
న్నిలుచుంగావుత మప్పజోసి కిడుత న్నీ రేజగర్భుండు పు
ష్కల మాయుష్యము, సంపదృద్ధినిరమాకాంతుండుమాయప్ప జో
స్యుల కిచ్చున్, యశమిచ్చు జోసికి మహేశుండర్పితారోగ్యుఁడై. 35

క॥ తాతా! యని పిలిచెడి పౌ
త్రీతులు మనుమలును మనుమరాండ్రును జేతః
ప్రీతి నెగడింప నప్పా
జ్యోతిర్విత్కులుఁడు సిరుల నొందుంగాతన్ 36

ఉ॥ వైదికధర్మవర్తనకు వన్నియ పెట్టినభాగ్యశాలి సం
పాదితవిద్యుఁ డుద్యదనపాయ యశోఽర్జన బద్ధ బుద్ధి నిః
ఖేదుఁ డుదారవర్తనుఁడు గేయగుణాకరుఁ డప్పజోసిదా
యాదుఁడు వర్ధిలుం జిరతరాయువుతో సిరితో యశస్సుతో. 37

క॥ వృశ్చికలగ్నోద్భవుఁడు విపశ్చిత్కులపాదధూళి పావితగేహుం
డాశ్చర్యకృద్వివేకుఁడునిశ్చింతుఁడు కృష్ణశాస్త్రి నెగడుంగాతన్. 38

మ॥ "ఇలువే" ల్పంచును నే సదా గొలుచు కామేశీమహామాత ని
ర్మలు శ్రీవత్ససగోత్రు నంచితగుణున్ మాన్యోత్తమాచారు శ్రీ
వెలనాట్యన్వయశోభి నిశ్చలయశోవిస్తారనాసక్తు న
ర్మిలి రక్షించుత మప్పజోస్యులకులున్ గృష్ణాభిధానున్ఘనున్. 39

క॥ సామాన్యగృహస్థులలో
నేమాత్రమొ? మేఁటి యితఁడు కృతి గొనుటో? సు
శ్రీమంతులపని దానికి
నీమహితుం డిచ్చ సేసె నిదుటొప్పుఁగదా. 40

చ॥ కృతి యిడె నంట కర్థమును యిప్పు డెఱుంగరు చాలమంది; పం
డితులయవస్థ యిట్టు లగునేనియుఁ బామరులైనవారిఁ గూ
ర్చి తడవనేల? అంకితము చేసెడివారికి సోమయాజి ప
ద్ధతి యొకటే శరణ్యముగనై నడిపించినయట్లు తోఁచెడిన్. 41

వ॥ అయ్యది యాదికవి నన్నయ మార్గమున కొక్కింత భిన్నమే యైనను నాదరణీయంబు గాదని ప్రాజ్ఞు లెవ్వరుగాని పలుక సాహసింపరు. ఇటీవలి కవులలో నాయెఱిఁగినంతలోఁ బిల్లలమఱ్ఱి వీరభద్రుఁడుతప్పఁ దక్కినయాంధ్రమహాకవులును నదే మార్గమ్మునఁ దమతమ కృత్యారంభములను జరిపించు నట్లగుపట్టెడి, ఈయను కర్తల్లలో నేకొందఱో తప్పఁ బలువురు సోమయాజులమార్గమున కర్థము

చేసికొనినట్లు గూడఁ గనుపడదు. ఆయన "షష్ఠ్యంతములు రచించెఁ గాన మనమును షష్ఠ్యంతములు రచింపవలయును మఱియు నాయన కృత్యాదిని స్వప్నమును వర్ణించెను గావున మనముగూడఁ గృత్యాదిని స్వప్నమును వర్ణించియే తీరవలయునని స్వప్నవర్ణనము చేసిన కవులును గొందఱు లేకపోలేదు. వెండియు షష్ఠ్యంతములకును "అభ్యుదయపరంపరాభివృద్ధికిని దఱచు సమన్వయ మగుట కలదు. కాని సమన్వయింపనిపట్టునఁ గూడ "గతానుగతికము"గాఁ జరిగించినకవులును లేకపోలేదు—తా నెవరికిఁ గృతి నిచ్చునో? ఆయనకు నభ్యుదయపరంపరాభివృద్ధి యగునట్లు" అనెడి తాత్పర్యముతో షష్ఠీవిభక్తితో నొక మాట వ్రాయుచు నాషష్ఠ్యంతమునకు విశేషణములుగా నుండుపదములు గొన్నిటిని జేర్చుచు గ్రంథకర్తలు తమకుఁ గల సంస్కృతపాండిత్యమును విశేషించి ప్రదర్శించుకొనుటకూడఁ దుదకుఁ గవుల కొక కృత్యాద్యవస్థగనే పరిణమించినది. అచ్చతెలుఁగుకబ్బములవారికీ కుతూహలము నెఱవేఱక పోవలసివచ్చెవారుకూడ మానక ఆయచ్చతెలుఁగుమాటలలోనే కొన్ని కఠినములగు మాటల నేరి కృతకృత్యులగుచు వచ్చిరి. ఆయీ సందర్భములతత్త్వ మెఱుంగని జ్ఞానలవదుర్విదగ్ధులు కొందఱు కృతియిడుటకు నాయీచిహ్నము లుండితీరవలయు నని వాదించుట కలదు. కృతిపతిని స్తుతించుటయే ప్రతిగ్రంథాదియందును గనుపట్టును. అందుచే నిందించు తాత్పర్యముతో రచించిన చంద్రరేఖావిలాపాదులు నరాంకితములు గాకపోవలసివచ్చును. జగ్గకవిగారు నీపద్యము నొకదాని నెత్తుకొని దానిగీతిలో—

తే॥గీ॥ "బోయకొల్లాము"లోఁ గాసు పోకయుండ
వేంకటమనీషిచేత నిరంకుశముగఁ
గ్రతువు చేయించితివి నీకుఁ గృతి యొసంగ
నర్హమగు నట్లు చేతు నీలాద్రిరాజ.

అని నొడివియున్నారు. దీనివలన భూషణాత్మకమే కానక్కఱ లేదనియును దూషణాత్మకముగూడఁ గృతియే యగుననియును స్పష్టపడుచున్నది. పనిలోఁ బనిగా నింకొకటి తెలుపవలసియున్నది. పలువురుకవులు స్వకృతకావ్యమును బుత్రికగా రూపించియున్నారు. అట్టి రూపణము కవిబ్రహ్మసోమయాజికి నభిమతము కావుననే—

క॥ ఏ నిన్ను "మామ యనియెద దానికిఁగాఁ గావ్యకన్య"

అని మనుమసిద్ధి తన్నుఁ గోరినట్లాయన చిత్రించెను. ఈరూపణము పురుషునకుఁ గృతి యిచ్చినపుడే సమన్వయించును. గాని స్త్రీలకుఁగాని స్త్రీదేవతలకుఁగాని గృతి యిచ్చినపుడు సమన్వయించదు. మూకపంచశతి లక్ష్మీసహస్రము లోనగు సుప్రసిద్ధసంస్కృతగ్రంథములు స్త్రీదేవతల నుద్దేశించి రచింపఁబడినవి. ఆ స్త్రీదేవతలుగూడ గ్రంథకర్తల కల్లుండ్రే యగుదురా! యని ప్రశ్నించునంతటి ప్రబుద్ధులిక్కాలమ్మునఁ గలరు కావునఁ బ్రకృత మీకృతిప్రదానవిషయమునఁ గూడ నేవో చొప్పదంటుశంకలు బయలుదేఱకపోవని యీవిషయమిటఁ గొండొక ప్రస్తావింపవలసివచ్చినది. ఏదో తెలుఁగునఁ దనగ్రంథమునఁ జొటిచ్చుటయే తుట్టదకుఁ గృతి యిచ్చుట యని యనేక గ్రంథకర్తల ప్రవృత్తివలనఁ దేలుచున్నయది. ఆశీర్వచనాదికము గ్రంథాదియందే యుండవలయు నను నియమమును నక్కఱ లేదు. ఆశీర్వచనమనఁగా మంగళమేకదా?

"మంగళాదీని మంగళమధ్యాని మంగళాంతాని"

అను మహాభాష్యోక్తి నెఱిఁగినవా రీమూఁడుచోటులం గాని యిందొక్కచోఁ గాని వీలు ననుసరించి యామంగళము ననుసంధింతురు. ప్రస్తుతము దేవతానమస్కారరూప మంగళముతో నారంభింపఁబడిన యీకబ్బము కృతిపతి నాశీర్వదించు మంగళముతో ముగింపఁబడిన దని విజ్ఞులు గుఱితింతురు గాక.

క॥ కృతియిడుట పాతకమ్మని మతిమంతుఁడు పోతరాడ మాత్యుఁడు వలికెన్
వితగాదుగాని యది దుష్కృత మనుటకుఁ దగినహేతువేదీ దీనన్

ఉ॥ అప్పటికాలపున్నృపతి కాయన కేదియొ స్పర్థ కల్గి యా
చొప్పున నాతఁ డాడె నది చోదకమై కవులెల్ల రన్నుడిన్
జెప్పికొనంగ సాఁగిరి ప్రసిద్ధుఁడు పోయినమార్గ మంటి పో
నొప్పదు రెల్ల రీవిషయ మున్నదియే జగమం దనాదిగన్. 44

మ॥ తన పేరెందనుకన్ భువి న్నిలుచు నందాఁకన్ బరమ్మంను మ
న్నన చేకూరుట కొప్పు భారతము, దానంజేసి యీసూరి న
న్ననుగోరెన్ గృతి, "పున్నెముబ్బ"నని, నేనున్ సమ్మతిక్ జూపితిన్
బ్రణుతింపబడుఁగాక యీతఁడు యశోభారప్రభారమ్ముఁడై. 45

ఆ॥వె॥ మంచి పేరు వచ్చి మహి నది చిరకాల
ముండుకొఱకుఁ జేయు నొండుపనుల
కెల్ల నొజ్జబంతి కృతి యని కృష్ణార్యుఁ
డెఱిఁగియడిగె నితని కీయఁదగదె? 46

ఉ॥ కీరితికన్న మానవునికిన్ బరమందిహమందు శ్రేయముం
గూరుచువస్తు వెందుఁ గనుఁగొన్నఁ గనంబడ దట్టిశ్రేయమున్
గోరెడివారికిం గృతియె కొండొక మార్గము, కృష్ణశాస్త్రి యీ
సార మెఱింగి కోరెఁ గృతి, సత్తముఁ డీయన కిచ్చు టొప్పదే. 47

చ॥ అరయ నిహంబుకన్నఁ బర మౌఁగద? శాశ్వత మప్పరంబు చే
కుఱవలె నన్నఁ బున్నెములు గొన్ని యొనర్చి యశంబు చాల సు
స్థిర మొనరింపఁగావలయు దీనికి నెన్నియొ త్రోవ లుండె మున్
గఱువలు నిర్ణయించినవి, కాని కృతిన్ మఱి పోల వేవియున్. 48

వ॥ ఉదాహరణమ్మునకుఁ గాఁ గొన్నిటి నింపు విమర్శించి
చూపెదను. పూర్వము ధర్మాత్ములు గొందఱు కాశీరామేశ్వరాది

తీర్థయాత్రికులకొఱకును దదన్యులకొఱకును సన్నమిడు పొంటె నాయా యీమార్గంబుల ధర్మసత్రమ్ములు నెలకొల్పిరి. ఆయీ సత్రమ్ములెల్ల నిపుడు పూర్తిగా నశించినవిగదా? అవి నశించుటకుఁగారణమ్ములు పెక్కులున్నను, అందు ముఖ్యకారణము బ్రాహ్మణేతరుల యాజమాన్య మనక తప్పదు. ఆయా సత్రాది శాశ్వతధర్మదాతలలోఁ గొందఱుమాత్రము కాదు నూటఁ దొంబదులు బ్రాహ్మణేతరులు లేదా? కొందఱు ద్విజేతరులు నుందు రనుట సత్యదూరము కాదు గాని ఆయాదాత లుద్దేశించినది ముఖ్యముగా బ్రాహ్మణులనే కాని తదితరులను గాదు. తదితరవర్ణస్థులు సత్రాన్నము నభిలషించుటకూడఁ బూర్వకాలమ్మున నేవికలాంగులో తప్ప నున్నట్లును లేదు. ప్రస్తుత మట్టిసత్రములు చాలవఱకుఁ బూర్తిగా లోపించినవి. కొన్ని నామమాత్రావశిష్టములుగా నుండి యెట్లో జరుగుచున్నను దాతలయుద్దేశానుసారము జరుగుట లేదు. పూర్వ మొక దేవాలయపు ధర్మకర్త ఆదేవాదాయద్రవ్యమునుండి కొంతభాగమును వేదశాస్త్రపాఠశాలకని యేర్పఱచె. దాత ద్విజేతరుఁడు, పిదపఁ బాఠశాలానిర్మాతయును ద్విజేతరుఁడే, అట్లయ్యునాకాలమ్మునకుఁ జతుర్థులకు వేదాధ్యయనాదరమున్నట్లులేమిం జేసి బ్రాహ్మణుల నుద్దేశించియే అది నెలకొల్పఁబడినది. ప్రస్తుత మాపాఠశాల చతుర్థజాతివారి యాజమాన్యముక్రిందికి వచ్చినది. చతుర్థులకుఁగూడ వేదము చెప్పవలయునని శాసించిరి. ఛాందసు లందులకు సుఖసుఖాలనొడంబడుదురా? తుద కాపాఠశాలగతి—

“మూలచ్ఛేదీ తవపాండిత్యప్రకర్షః”

అను నభియుక్తోక్తికిఁ బ్రథమోదాహరణముగా మాఱినది. ఇట్లధోగతికి వచ్చినధర్మసంస్థ లెన్నో ప్రత్యక్షమ్ముగా నేఁటికాలపు వైపరీత్యమునకు గుఱి యగుచున్నవి. అది యటు లుండె.

క॥ సంతానహీనుఁడును శ్రీ
మంతుఁడు బ్రాహ్మణుఁ డొకండు మాగ్రామమునం
గొంతతనధనము శుద్ధ
స్వాంతుఁడు సత్రమున కిచ్చె జగమెఱుఁగంగన్. 51

ఆ॥ వె॥ మరణశాసనమున మాన్యతా
"ట్రస్టీల" పేళ్లు చేర్చి చేసెఁ బెద్దయత్న
మదియుఁ దుదకు నేఁడు పదటనే కలిసె నే
మనఁగవచ్చుఁ గాలమహిమ మకట? 52

తే॥ గీ॥ అన్న మిడరు "సదావర్తి" అసలె సున్న
అందుకు విచారపడను నే నెందు కిఁక వి
చార మన్నను నో రెండి జలమటన్నఁ
గూడ నిడుపాటి వీ లొనఁగూడ దచట. 53

ఉ. ఎన్నియొ యున్న విట్టి వొకఁ డెన్మిదిలక్షలధర్మదాత లో
కోన్నతుఁ డుండె శూద్రుఁడుమహాత్ముఁ, డాయనఘాత్మద్రవ్యమే
చిన్నమొ? తప్ప సర్వమును జేరిన దేడకొ? నేఁడొ? రేపొ? ఆ
పున్నెపుఁగార్యముల్ సమసి పోయెడి దుర్దశ వచ్చె నక్కటా? 54

క॥ తనకుం బున్నెమ్మన కని, ధనవంతుఁడు దాతచేయుధర్మముతుదకున్
ఘనులగువారలనరక, మ్మునకని చెడినకట! యెట్టిమోసమొ! యిదియున్.

క॥ శ్రీమంతుడు లోనగు నృద్ధామయశులు కాశియందు ధర్మార్థముగా
నేమించిన సత్రమ్ముల, కేమియు దిక్కుపుడు లేమియే వినఁబడెడిన్.

సీ. అల్ల యనంతశయనమహారాజు, పెట్టించిన సత్ర మిప్డేమియయ్యె!
తంజాపురీధరాతల నేత పేర్మిఁ, బెట్టించినసత్ర మిప్డేమి యయ్యె!
ఆయీ మహారాజు నర్ధాంగి యచటఁ, బెట్టించినసత్ర మిప్డేమియయ్యె
సింధ్యామహారాజు శ్రీవైష్ణవుండు, పెట్టించినసత్ర మిప్డేమియయ్యె.

తే॥ గీ॥ నక్కటా? కాశిఁ జదువు విద్యార్థి కిప్పు
డన్నమే లేదఁటని విననయ్యె నెట్టి
కాలవైపరీత్యంబబ్బెఁ గాశివంటి
క్షేత్రమున కన్యములమాట చెప్పనేల. 57

తే॥ గీ॥ పగటనే కాక రాతిరిభాగమందు
నన్న సదుపాయముండె విద్యార్థి కప్పు
డది సమస్తము చెడె నని యాలకింప
నయ్యె నీకాలమహిమ నేమనఁగ వలయు. 58

వ॥ ఈవిషయము నుద్దేశించి వ్రాయనెంచినచో నెందఱో పుణ్యాత్ములను మఱెందఱో పరమపాపాత్ములనుగూడ నెత్తుకొని వ్రాయవలసివచ్చును దానంజేసి కబ్బ మ్మిబ్బడిగాఁ బెరుఁగు నని యింతతో దీనిని వదలి ప్రస్తుత మ్ముపక్రమింతు. 59

ఉ॥ ఈవిషయంబు సర్వ మొరు లెవ్వరు చెప్పకయున్న తానె స
ద్ధీవరుఁ డప్పుజోసి తన తెల్వికతాన నెఱింగి "యంకితం
బీవిపదంబు రాశిఁ దరియించి మనుష్యు నవశ్యమున్ యశో
భావుకుఁగా నొనర్చు ననుభావముతో ననుఁ గోరె నీకృతిన్. 60

ఆ॥వె॥ అప్పుజోసికోర్కి అభ్యర్థితంబని తోఁచెనాకు సంబతోడు పడియె
నిట్లొనర్చియతనిఁ గృతకృత్యుఁ జేయుమం, చాత్మకామె తెల్పినట్టులయ్యె.

క॥ నాయారోగ్యమ్ము నకని, ఆయంబన్ గుఱిచి యేమొ? అల్లితిఁబద్యాల్
వేయికి దాదా పగునం, చాయీవిషయం బెఱుంగ నాది న్నేనున్.

క॥ అది యట్టులుండ నెవరో? మునె కృతికా సమ్మతియు నీ నన్నడుగం
"గుదురుదు"రని యనుకొంటనే?, సదనమ్మున కేగు దెంచి; సకలమిదెల్లన్.

తే॥గీ॥ ఇంటివేల్పు కామేశ్వరియే ఘటించె
నంతియే కాకయున్న నే నపుడ యేగ

వలసి యున్నను నేగక నిలుచు నెట్లు
నిలుచుటయుఁ గూడ నంబయే నిర్వహించె. 64

మ॥ భగవద్భక్తుఁడు కృష్ణశాస్త్రి కెవరో బాలున్ సమర్పించి సొం
పుగ నింటి న్నిలఁబెట్టి, రేను గవితాపుష్పోపహారమ్ము చేఁ
దగ నప్పండితు నన్వయంబు ననవద్యశ్రీకమున్ జేయఁగాఁ
దగదే? పున్నముఁ బూరుషార్థమును నేతత్కృత్యమం దొప్పటన్.

ఉ॥ ఊఁతము గాఁగ నేచరితమో? గొని యేడ్తెఱఁ గొన్ని పద్యముల్
చాతురిమై రచించిన రసం బట నుండిన నుండుఁగాక పు
ణ్యాతిశయమ్ము నెల్లెడల నందముఁ జందము గల్గు ఫక్కిమైఁ
జేతమునన్ వెలార్చు కృతి చేకుఱు నే? సుకృతంబు లేనిచో. 66

ఆ॥ వె॥ అతని కిచ్చునూహ యాత్మలో నుదయించి
నేను జేయ లేదు దీని, నింటి
వేల్పు తుదకు నిట్లు విధియించె నాతని
యందుఁ గల్గు పేర్మి కంతు గలదె. 67

తే॥ గీ॥ కృతికి "సౌభాగ్యకామేశ్వరి" యనుపేరు
మున్నె నేఁ బెట్టితిని దీని మొదలువెట్టు
పిదప నాకబ్బె నెంతయో ముదము సౌఖ్య
మిది కృతీశ్వరునకును దానిచ్చు శుభము. 68

క॥ ఎందుకుఁ గొఱగాని ననున్, సందర్శింపంగఁ జేసె సభ లెన్నెన్నో
వందలు వేలు బహూకృతు లందంగాఁ జేసె దీనియర్హత అసదే.

క॥ ఇందేమి గలదొ? తన్మహి
మం దెలియఁగఁ జాల నేను మాటికి నిది న
న్నుం దేల్చె మోదవార్ధి
యం దని మాత్రము వచింతు ననుభవగరిమన్. 70

ఉ॥ ఇట్టికృతిన్ గ్రహించుటకు "నీతఁడు చేసినపున్నె మెట్టిదో?
నెట్టనఁ జెప్పు" మన్న నది నే వచియింపఁగఁ జాల, శాస్త్రి చే
పట్టినబాలకుండు గుణవత్తముఁడై కులముద్ధరించున
ప్పట్టున దీని కున్నగుణవత్త ఒయల్పుడు నంచుఁ దోఁచెడిన్. 71

చ॥ ధనికులయం దొకానొకఁడు తత్త్వవిదుండును నుండు నంకితం
బున కని వాఁడు యత్నమును బూని యొనర్పఁడు గాని ప్రోత్సహిం
చినయెడ నెట్టకేల కది స్వీకృతి సేయఁగ సమ్మతించు నీ
యనఘునిబోలెఁ గోరుసుకృతాత్ములు మృగ్యులు నాఁగఁ జెల్లదే.

తే॥ గీ॥ అడిగినం గృతి నిచ్చిన యట్టివారు
నడుగకున్నను గృతి నిచ్చినట్టివారు
కలరు మాకృతి నాయకగణమునందు
నిట్టివిద్వాంసుఁ డందొకఁడేని లేడు. 73

క॥ సుతను వరున కిడుపట్టునఁ
"బితా శ్రుత" మ్మనుచుఁ బల్కు పెద్దల యాస
మ్మతి కీకృతిప్రదానము
కుతుకం బిడులక్ష్య మగుచుఁ గొమరారుఁగదా? 74

చ॥ గురుఁ డలబ్రహ్మపండితుఁడు కోరఁడుగాక కృతజ్ఞతాపరి
స్ఫురణకునై యొసంగితిమి పూర్వము భాగవతంబు; కృష్ణధీ
వరుఁ డితఁ డంతవాఁ డనఁ బ్రపంచక మొప్పదు గాని పాండితీ
పరిణతధీవిశారదుఁడు భవ్యగుణాకరుఁ డంట కొప్పదే. 75

తే॥ గీ॥ అడుగుటయె కష్ట మడిగినయపుడు "లేదు
పొ"మ్మనుట అంతకన్నఁ గష్ట మ్మటంచు
నష్టకష్టమ్ము లెఱిఁగిన శిష్టు లందు
రట్టికష్టమ్ము తప్పించె నంబ నాకు. 76

మ॥ తనపైఁ బద్యములన్ రచింపఁగ నిమిత్తమ్మొండు గల్పించి యీ
ఘనుఁ బ్రేరేపి "కృతిన్ గ్రహింపు"మని; "సత్కార్యమ్మిటుల్ సేయు"మం
చును నన్నుం బురికొల్పి సర్వము నిటుల్ శోభాయమానంబుగా
ననుసంధించిన యింటివేల్పుకృప నా కాశ్చర్యమున్ గొల్పెడిన్.

ఉ॥ కూఁతులఁ గంటి నిర్వుర నొకొండును నల్లుఁడు పండితుండు నా
చేతము వచ్చినట్టిఁడు ప్రసిద్ధుఁడు రాఁగల నోము నోఁచఁగా
నైతి" నటంచు చింతిలెడి యస్మదదృష్టము పండి దేశికుం
డీతఁడు నిర్వురల్లురయి యిచ్చ వరించిరి కావ్యకన్యలన్. 78

క॥ కృతి గావలె నని కోరెడి
స్థితిమంతులుగలరు వారు చెప్పి యెదో మా
కుతుకమ్ము దీర్పు మందురు
చతురుఁడితఁడు గాని యీ సర్వ సంసిద్ధంబున్

ఉ॥ అంతియకాని "కొత్త దొక టల్లి యొసంగుఁ" డటన్న నీయఁగా
నెంతునొ? వార్ధకం బగుట "నీయఁగ లే" నని యే వచింతునో?
సంతస మయ్యె నీయలఘుజాగ్రదుదారమనీష, కీర్తిఁ ద
త్యంతము వృద్ధు నే నటులె యైతి నెవం డిది నమ్మఁ జాలెడిన్ 80.

ఉ॥ జాతకచక్రవర్తి గ్రహచారము లెన్నది వత్సరమ్ము లం
చే తగ నాయువున్ దెలుపు నిర్వుర; కయ్యది నమ్మి యూరకే
యూఁతకుఁ బడ్డ నేమగునొ? "యెప్పటి దప్పుడె యాటశ్రీ"యనం
చాతఁడు నేనునుం దలఁచి యైతిమి ధన్యుల మంచి కావ్యకృపన్. 81

వ॥ ఇట్లమందంబగు నానందమ్మునం బొదలుచు నీకృతి నిచ్చుట
కృతీశ్వరుని గేహమ్మునందు జరుగుట సుకవిసమయసిద్ధం బైనను నందు
స నాశక్తి యనుకూలింపమిఁ జేసియుఁ దిక్కనాదులు కావ్యంబును

గన్యకగా రూపించి యుంటచేఁ దత్ప్రా[redacted]గు నీయుత్సవంబు కన్యకపుట్టినింటఁ జరుగుటయే శిష్టాచారప్రాప్తం బగుటంజేసియు నయ్యప్పజోసిని మద్గృహమ్మునకే రప్పించి ఆచారంబు నిర్వర్తించితి.

తే॥ గీ॥ ఆయురారోగ్య భాగ్యభోగ్యాదికంబు
లప్పజోసికులీనున కబ్బుఁగాక
ఇహపర శ్రేయముల కెల్ల నెల్లయగుచు
నంబికాస్తవ మియ్యది యలరుఁగాక. 83

'సర్వే జనా స్సుఖినో భవంతు'

వెం॥ శా॥ శతావధాని.